www.peoplesnews.in

# హైదరాబాద్ పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 163 సోమవారం, మార్చి 09, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad








- దేశంలో ఇంకా వివక్ష కొనసాగుతోంది అతివల నైపుణ్యాలను గుర్తించండి
- త్వరలో కాలేజీ అమ్మాయిలకు ఈవీ స్కూటీలు
- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలపై త్వరలో శుభవార్త
- మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటున్న బీఆర్ఎస్, బీజేపీ
- దానికి రాజకీయ రంగు పులిమి సానుభూతి పొందుతున్న ప్రతిపక్షాలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

# మహిళలకు గుర్తింపు కరువు

**హైదరాబాద్, మార్చి 08:** మనదేశంలోని మహిళలకు, వారి శ్రమకు గుర్తింపు కరువైందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై ఇంకా వివక్ష కొనసాగటం శోచనీయమని అన్నారు. అమెరికాలోనూ వివక్ష ఉందనీ, అయితే అక్కడ కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. మన దేశంలో కూడా అదే రకమైన గుర్తింపును మహిళలు కోరుకుంటున్నారని చెప్పారు. మహిళా జర్నలిస్టులు చెడును నియంత్రించడంలో తగిన పాత్ర పోషిస్తారనీ, సమాజం వారిని విశ్వసిస్తుందని తెలిపారు. ప్రపంచ చరిత్రను ఒకసారి పరిశీలిస్తే... మహిళలు ఆర్థికంగా ఎదిగి న దేశాలే అభివృద్ధి సాధించాయని చెప్పారు. కానీ ఇండియాలో అందుకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం తరపున ఒక వ్యవస్థగా మహిళలకు సమున్నత స్థానం కల్పిస్తున్నామని సంతృప్తిని వ్యక్తం చేశారు. మహిళల్లోని నైపుణ్యాలను గుర్తించి, ప్రోత్సహించాలంటూ సంస్థలకు, కంపెనీలకు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లోని

మిగతా2లో...



## ఫైనల్‌లో టీమిండియా
# ఆఖండ విజయం

**హైదరాబాద్, మార్చి 08:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా టీమిండియా హిస్టరీని డిఫిట్ చేసి చరిత్రను తిరగరాసింది. డిపెండింగ్ చాంపియన్ హోదాలో వరుసగా రెండో సారి టీ20 వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది. తుది పోరులో 96 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టీ20 మెగా టోర్నిలో మొత్తం మూడు సార్లు ట్రోఫిని కైవసం చేసుకొని చరిత్ర సృష్టించింది. ఈ విక్టరీతో ఎంఎస్ ధోని, రోహిత్ శర్మలతో పాటు సూర్యకుమార్ కూడా చరిత్ర పుట్టల్లోకి ఎక్కాడు. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లకుగాను 5 వికెట్లు కోల్పోయి 255 పరుగులు చేసింది. కివీస్ బౌలర్లు నీషమ్ 3, రచిన్ రవీంద్ర ఒక వికెట్ తీశారు. ఆ తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్ నిర్దేశించిన లక్ష్యాన్ని 159 పరుగులకు ఆలౌట్ అయింది. కివీస్ బౌలర్లు సిపెర్ట్(52) అర్ధ సెంచరీతో చెలరేగాడు. అలెన్(9), రచిన్ రవీంద్ర(1), ఫిలిప్స్(5), చాంప్‌మన్(3) దారుణంగా విఫలమైయ్యారు.

మిగతా2లో...

## నేటి నుంచి రెండో విడత పార్లమెంట్ బడ్జెట్
# సమావేశాలు

- స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం చర్చ
- విప్ జారీ చేసిన అధికార, ప్రతిపక్షాలు



**న్యూఢిల్లీ, మార్చి 08:** నేటి నుంచి (సోమవారం) నుంచి ప్రారంభం కానున్న పార్లమెం ట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు హాట్ హాట్ గా కొనసాగనున్నాయి. ఏప్రిల్ 2 వరకు నిర్వహించనున్న ఈ సమావేశాలు పండుగలు, సెల వుల కారణంగా కేవలం 17 రోజులు మాత్రమే నిర్వహించే అవకాశం ఉంది. ఎజెండాలోని మొదటి అంశంగా లోకసభ స్పీకర్‌పై ప్రతిపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానం సహా కీలక అంశాలపై చర్చలు జరగనున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఎంపీలందరూ సభా కార్యక్రమాలకు

మిగతా2లో...

# గల్ఫ్‌లో టెన్షన్..టెన్షన్

- వార్ ఉద్రిక్తతలతో స్వదేశానికి 52 వేల మంది



**ముంబయి, మార్చి 08:** అమెరికా, ఇజ్రాయిల్ దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా స్థావరాలపై దాడుల పేరిట యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్

మిగతా2లో...



# సామాన్యుడిపై ప్రత్యక్ష దాడి

- గ్యాస్ ధరల పెంపుపై ఐద్వా ఆందోళన
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్త నిరసనలకు పిలుపు

**న్యూఢిల్లీ,మార్చి 08:** గ్యాస్ సిలిండర్ల ధరల పెంపును ఉపసంహరించుకోవాలని ఐద్వా అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీకే టీచర్, కనినికా ఘోష్ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా

మిగతా2లో...

## 30 నెలల్లో పాలమూరు-రంగారెడ్డి
# పూర్తి చేస్తాం

- రాష్ట్ర వ్యాప్తంగా భూ సేకరణకు రూ.5 వేల కోట్లు కేటాయిస్తాం
- బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్‌లను నిర్లక్ష్యం చేసింది
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి




**హైదరాబాద్, మార్చి 08:** పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను 30నెలల వ్యవధిలో పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ జలసౌధలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్ట్‌లపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన రెండేండ్లలోనే ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్ట్‌లను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టిందని వివరించారు. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్‌లకు అవసరమైన భూసేకరణ, పునరావాస పనులకు గాను (జూన్ 2 నాటికి) రూ.5వేల కోట్లు విడుదల చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కృష్ణా, గోదావరి రెండు బేసిన్లలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో అత్యధిక వరి పండిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను 90 శాతం పూర్తి చేశామంటూ గత పాలకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రూ.55 వేల కోట్ల ప్రాజెక్ట్‌లో రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తే అది 90 శాతం పూర్తయినట్టు ఎలా అవుతుందని ప్రశ్నించారు. వారి హయాంలో నే పాలమూరు అంచనాలను రూ.84 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. రూ.27 వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి నీరివ్వలేదని ఆరోపించారు. పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో ఆఫ్‌టేక్ పాయింట్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల లిఫ్ట్ ఖర్చులు పెరిగి రాష్ట్రానికి నష్టం జరిగిందన్నారు. ఇదే తరహాలో కాళేశ్వరం లిఫ్ట్ ఎత్తిపోతల

మిగతా2లో...

# అసెంబ్లీ 10 రోజులే

- ఐదు రోజులు పబ్లిక్, మరొకటి ఐచ్ఛిక సెలవులు
- ప్రభావితం కానున్న సమావేశాలు



2లో

# సింగరేణిలో టెండర్ల దందా బట్టబయలు

- నెగెటివ్ బిడ్‌తో బయటపడ్డ కాంగ్రెస్ అసలు రంగు
- సింగరేణి లాభాలకు గండి... కార్మికుల బోనస్‌కు కోత పెట్టే కుట్ర : మాజీమంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, మార్చి 08:** సింగరేణిలో టెండర్ల దందా బట్టబయలైందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతో కాంగ్రెస్ సిండికేట్ బద్ధలైందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. -12 శాతం నెగెటివ్ బిడ్‌తో కాంగ్రెస్ అసలు రంగు బయటపడిందని పేర్కొన్నారు. కమీషన్ల కోసమే

మిగతా2లో...

## ఏఐను సమర్థవంతంగా
# వినియోగించాలి

- పోలీసు శాఖకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపు



**హైదరాబాద్, మార్చి 08:** కాలానుగుణంగా నేర పరిశోధనలో అత్యాధునిక కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను సమర్థంగా వినియోగించుకోవాలని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్ర పోలీసులకు సూచించారు. ఆదివారం తెలంగాణ పోలీస్ అకాడమీలో తెలంగాణ పోలీస్ రిట్రీట్-2026ను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. తాను తొలిసారి శాసనసభ్యుడిగా ఎన్నికైన సమయంలో రాష్ట్రంలో తీవ్రవాదం విస్తృతంగా

మిగతా2లో...

# మహిళలకు గుర్తింపు కరువు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా భవన్‌లో సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...మహిళలకు తమ పార్టీ మొదటి నుంచి ఎనలేని గౌరవాన్ని, గుర్తింపును ఇచ్చిందన్నారు. రాష్ట్రపతి, ప్రధాని, లోక్‌సభ స్పీకర్ పదవుల్లో మహిళలను కూర్చోబెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అనేక రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా మహిళలకు అవకాశం కల్పించామని, ఏఐసీసీ అధ్యక్షురాలిగా కూడా మహిళలు పని చేశారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వంలో మహిళలకు తగిన గుర్తింపును ఇస్తున్నట్టు చెప్పారు. మంత్రుల నుంచి మొదలుకుని వివిధ శాఖల్లో ప్రత్యేక అధికారులుగా మహిళలనే నియమించామని వివరించారు. ఏసీబీ, విజిలెన్స్ లాంటి ముఖ్య విభాగాలతోపాటు ఎప్పుడూ పురుషులే ఉండే ఎస్ఐబీలో ఒక మహిళా అధికారికి అవకాశమిస్తే 700 మంది నక్సలైట్లు లొంగిపోయేలా ఆమె ప్రతిభ చూపించారని ప్రశంసించారు. అవకాశమిస్తే మహిళలు తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకుంటారనే దానికి ఇది ప్రత్యక్ష నిదర్శనమని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని అక్కచెల్లెండ్లకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించటంతోపాటు వెయ్యి బస్సులకు వారిని యాజమానులను చేసి కార్పొరేట్ కంపెనీ లతో మహిళలు పోటీ పడేలా ప్రోత్సహిం చామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నా రు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లకు వారిని యజమానులను చేసినట్టు చెప్పారు. మహిళా సంఘాల ఉత్పత్తులను మార్కెట్ చేసుకు నేందుకు వీలుగా హైటెక్ సిటీలో వెయ్యి కోట్ల విలువైన మూడున్నర ఎకరాల స్థలంలో 150 స్టాల్స్‌తో మహిళా శక్తి బజార్‌ను ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయటానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని.. తమ కృషికి అందరూ సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఓఆర్ఆర్ లోపల ప్రాంతాన్ని కాలుష్యరహితంగా, జీవనయోగ్య నగరంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. 2026 డిసెంబర్ నాటికి 2,800 ఆర్టీసీ డీజిల్ బస్సులను పూర్తిగా ఈవీలుగా మార్చబోతున్నట్టు తెలిపారు. రెండు లక్షల ఆటోలను ఈవీ కిందికి తెచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. కళాశాలలకు వెళ్లే ఆడపిల్లలకు ఈవీ స్కూటీలను త్వరలోనే అందజేయబోతున్నామని వెల్లడించారు.హైదరాబాద్‌లో ప్రస్తుతమున్న ఎస్టీపీలు సరిపోవడం లేదని సీఎం తెలిపారు. చెత్త ఎత్తివేయడం, మూసీ ప్రక్షాళన, దోమల నియంత్రణ తదితర సమస్యలకు ఎలాంటి కార్యాచరణ అవసరమో చెప్పాలని మేధావులు, జర్నలిస్టులను కోరారు. సబర్మతీ, గంగానదిని ప్రక్షాళన చేసినప్పుడు మూసీ నదిని ఎందుకు ప్రక్షాళన చేయకూడదని ప్రశ్నించారు. నగరంలోని ఏడెకరాల్లో ఉన్న ఒక అపార్ట్‌మెంట్‌లో 50 శాతానికి పైగా బఫర్ జోన్‌లో ఉందని గుర్తు చేశారు. అయితే అక్కడి కొనుగోలుదారులు బాధితులుగా మారకుండా వారికి ప్రత్యామ్నయ స్థలంతోపాటు భవన నిర్మాణ ఖర్చులు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకొచ్చిందని గుర్తుచేశారు. ఈ వాస్తవాన్ని విస్మరించిన ప్రతిపక్షాలు సానుభూతి కోసం రాజకీ యాలు చేస్తు న్నాయని విమర్శించారు. ఎన్జీటీ రూల్స్‌ను తాను కూడా మార్చలేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంతో చర్చించకుండా, వారు గతంలో చేయని పనిని.. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేయొద్దనే దురుద్దేశంతో

# సామాన్యుడిపై ప్రత్యక్ష దాడి

(మొదటి పేజీ తరువాయి)

దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పీకే శ్రీమతి టీచర్, కనినికా ఘోష్ మాట్లాడుతూ దేశంలోని ప్రతీ మహిళకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సాధికారతను సమర్థించే రోజని, అయితే దేశంలోని వంటగదుల్లో వాస్తవికత వేరే కథను చెబుతోందని అన్నారు. ఉపశమనం కలిగించే బదులు, గ్యాస్ ధరలను 60 శాతం పెంచి దేశంలోని మహిళలకు అణిచివేత, ఆర్థిక భారం రూపంలో 'బహుమతి' ఇచ్చారని విమర్శించారు. ఉజ్వల వంటి సంక్షేమ పథకాల విజయాన్ని కేంద్రం ప్రచారం చేస్తున్నప్పటికీ, ధరల పెంపు ఆ పేద లబ్దిదారులనూ వదిలిపెట్టదని అన్నారు. సబ్సిడీ లేని ఎల్పీజీ ఒకే ఏడాదిలో రూ. 110 పెరిగిందని, ఈ వారం వాణిజ్య సిలిండర్ ధర రూ.114.50 పెరిగిందని తెలిపారు. ఈ 'ఇంధన ఆధారిత ద్రవ్యోల్బణం' రెండు వైపులా పదును గల కత్తి లాంటిదని విమర్శించారు. ఇది ఇంట్లో వండిన ఆహార పదార్థాల ధరను పెంచుతూ, ఇప్పటికే తగ్గిపోతున్న వాస్తవ ఆదాయాలతో కుంగిపోతున్న మధ్యతరగతి, శ్రామిక ప్రజలకు అవసరమైన వస్తువుల ధరలను పెంచుతుందన్నారు. ఈ అస్థిరతకు మూలం.. పెరుగుతున్న పశ్చిమాసియా వివాదంలో ఉందని, బ్రెంట్ ముడిచమురు ఒకేవారంలో దాదాపు 27శాతం పెరగడం, ఎల్ఎన్జీ సరఫరా అంతరాయం ఎదుర్కొంటున్నందున, ఇండియా ఇంధన భద్రత ముట్టడిలో ఉందన్నారు. అయితే, ఈ సంక్షోభం పాశ్చాత్య ఆధిపత్యానికి 'లొంగిపోవడాన్ని' ప్రతిబింబిస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తూ ప్రపంచ ఆధిపత్య ప్రయోజనాలకు సేవ చేస్తోందని ధ్వజమెత్తారు.

# 30 నెలల్లో పాలమూరు-రంగారెడ్డి పూర్తిచేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పథకాన్ని తుమ్మిడి హట్టి నుంచి మేడిగడ్డకు మార్చడంతో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌పై రూ.7,161 కోట్లు ఖర్చు చేసినట్టు మంత్రి తెలిపారు. ఇందులో ప్రాజెక్ట్ పనులకు రూ.6,718 కోట్లు, భూసేకరణకు రూ.284.71 కోట్లు, పునరావాసానికి రూ.63.65 కోట్లు, ఇతర ఖర్చులకు రూ.94 కోట్లు వినియోగించినట్టు వెల్లడించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా ప్రాజెక్ట్‌లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 2014 జూన్ 2న ఎలా ఉన్నాయో 2024 జూన్ 2న కూడా అలాగే ఉన్నాయని చెప్పారు. ఎంత ఖర్చయినా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్‌లను వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించామని చెప్పారు. కల్వకుర్తికి రూ.909 కోట్లు, నెట్టెంపాడుకురూ.252 కోట్లు, భీమాకు రూ.200 కోట్లు, కోయిలసాగర్‌కు రూ.185 కోట్లు కేటాయింపులు జరిగాయని వివరించారు.

**జూరాల ప్రాజెక్ట్ డీ సిల్టింగ్**

జూరాల ప్రాజెక్ట్‌లో వెంటనే డీసిల్టింగ్ పనులు ప్రారంభించాలని నీటిపారుదల అధికారులకు మంత్రి సూచించారు. ప్రాజెక్ట్ రూపకల్పన సమయంలో దాని స్థూల నిల్వ సామర్థ్యం 11.94 టీఎంసీలుగా ఉండగా, మట్టిపొరలు పేరుకుపోవడం వల్ల ప్రస్తుతం 9 టీఎంసీలకు తగ్గిందని తెలిపారు. 1995లో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్‌లో గత మూడు దశాబ్దాలుగా సహజంగా పేరుకుపోయిన మట్టి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రాజెక్ట్ నుంచి తవ్వి తీసే ఇసుకను గోదావరి పరివాహక ప్రాంతంలోని పనులకు ఉపయోగించే అవకాశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సూచించారు. సమీక్షలో నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యాదాస్ నాథ్, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, సహాయ కార్యదర్శి కే.శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏఐను సమర్ధవంతంగా వినియోగించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉండేదని, పోలీసు అధికారు ల అలుపెరుగని కృషి, త్యాగాలతో నేడు తీవ్రవాదం అంతమైందని పేర్కొన్నారు.భవిష్యత్తు సవాళ్లను ఎదురొనేలా పోలీసింగ్ వ్యవస్థను సిద్ధం చేయడమే ఈ రిట్రీట్ ప్రధాన ఉద్దేశమని స్పష్టంచేశారు. డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. రిట్రీట్‌లో జరిగే చర్చలు వాస్తవికతకు దగ్గరగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి, మాజీ డీజీపీ హెచ్‌జే దొర, అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ పాల్గొన్నారు.

# శాసనమండలిని ప్రారంభించిన సీఎం

- హాజరైన మండలి ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్, స్పీకర్, మంత్రులు



**హైదరాబాద్, మార్చి 08:** అసెంబ్లీ ప్రాంగణంలో అత్యాధునిక హంగులతో ఆధునీకరించిన శాసనమండలిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివా రం ప్రారంభించారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారుఅనంతరం మండలిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 1905లో నిర్మితమైన ఈ హాల్‌ను రాజస్థాన్, పర్షియన్ శైలి కళలతో నిర్మించగా, ప్రస్తుతం కొత్త హంగులతో ముస్తాబు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, శాసనమండలి ఒకే ప్రాంగణంలో పనిచేసేవి. ఆ తర్వాత ఈ రెండు సభలు వేర్వేరు భవనాల్లో నిర్వహిస్తూ వచ్చారు. ఈ క్రమంలో శాసన కార్యకలాపాలు ఒకే ప్రాంతంలో ఉండాలనే లక్ష్యంతో తిరిగి దీనిని ఆధునీకరించారు.





# ట్రంప్ మూల్యం చెల్లించుకోక తప్పదు: ఖమేనీ హత్యపై ఇరాన్

**టెహ్రాన్ ,మార్చి 08:** ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీపై దాడి, హత్యకు అమెరికా అధ్య క్షుడు ట్రంప్ మూల్యం చెల్లించుకోక తప్పదని జాతీయ భద్రతా మండలి కార్యదర్శి అలీ లారిజాని హెచ్చ రించారు. ఖమేనీకి అత్యంత సన్నిహితుల్లో ఒకరైన ఆయన.. తమ నాయకుడి హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.'మేం ట్రంప్‌ను వదిలిపెట్టం. ఖమేనీ హత్యకు ఆయన తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే. దాడుల్లో మా నాయకుడితో సహా అనేక మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇది సాధారణ విషయం కాదు. దీనికి తగిన రీతిలో మేం ప్రతీకారం తీర్చుకుంటాం' అని హెచ్చరించారు. ఈ సందర్భంగా యుద్ధం నేపథ్యంలో అనేక మంది అమెరికన్ సైనికులను తాము బంధించామని అలీ మరో పోస్టులో పేర్కొన్నారు. వారిని జైళ్లలో ఉంచినట్టు తెలిపారు. ఇరాన్ దాడుల్లో ఆరుగురు యూఎస్ సైనికులే ప్రాణాలు కోల్పోయారంటూ ట్రంప్ తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేస్తున్నారని, వాస్తవానికి చాలా మందే చనిపోయారన్నారు. కొన్ని రోజుల తర్వాత ప్రమాదాలు, కల్పిత సంఘటనలతో మృతుల సంఖ్యను పెంచేస్తారని ఆరోపించారు.ప్రస్తుత పరిస్థితులపై లారిజాని స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. అమెరికా, ఇజ్రాయిల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు కొన సాగుతూనే ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోని యూఎస్ బలగాలు బందీగా తీసుకెళ్లిన విషయాన్ని ప్రస్తావించారు. వెనిజులా లో మాదిరిగా ఇరాన్‌లోనూ త్వరగా యుద్ధం ముగించేయాలనుకున్నారని.. కానీ, అది విఫలమైందని అన్నారు. అయితే, యూఎస్ సైనికులను బంధించామంటూ లారిజాని చేసిన ఆరోపణలను అమెరికా ఖండించింది. ఇవి ఆ దేశ ప్రభుత్వ అబద్ధాలు, మోసాలకు మరో నిదర్శనం అని సెంటాకామ్ ప్రతినిధి మీడియాతో అన్నారు.

# ఫైనల్‌లో టీమిండియా ఆఖండ విజయం

(మొదటి పేజీ తరువాయి)

మిచెల్ 17 నిరాశపరిచాడు. కెప్టెన్ శాంటర్న్(42) చివర వరకు క్రీజులో ఉండి ఒంటరి పోరాటం చేసినా ఫలితం దక్కలేదు. భారత్ బౌలర్లు బుమ్రా 4, అక్షర్ పటేల్ 3 వికెట్లు, వరుణ్, పాండ్యా, అభిషేక్ తలా ఒక వికెట్ తీశారు.ఫైనల్‌లో విజేత జట్టు టీమిండియాకు రూ.27.48 కోట్లు గెలుచుకుంది. రన్నరప్ టీం న్యూజిలాండ్ రూ.14.65 కోట్లు అందుకుంది. ఇక సెమీస్‌లో ఓడిన జట్లలకు రూ.7.23 కోట్లు. అలాగే 5-12 స్థానాల్లో నిలిచిన ఒక్కో టీంలకు రూ.3.48 కోట్లు. 13-20 స్థానాల్లో నిలిచిన ఒక్కో జట్టు రూ.2.28 కోట్లు అందుకోనున్నాయి. 2024లో మొత్తం ట్రోర్నీ ప్రైజ్ మనీ రూ.100 కోట్లు ఉండగా ఈసారి 2026లో రూ.120.37 కోట్లు.

# నేటి నుంచి రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశిస్తూ బీజేపీ మూడు లైన్ల విప్ జారీ చేసింది. అలాగే ప్రతిపక్ష కాంగ్రెస్ సైతం 11వ తేదీ వరకు సభకు హాజరు కావాలని ఎంపీలకు ఇప్పటికే విప్ జారీ చేసింది. ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా విప్ జారీ చేశాయి. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం, పశ్చిమాసియా దేశాల్లో దాడులు, ఇతర అంశాలపై అధికార పక్షాన్ని నిలదీసేందుకు కాంగ్రెస్‌తో పాటు మిగిలిన ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. అయితే... వెస్ట్ బెంగాల్‌లో అంతర్జాతీయ సంతల్ కాన్‌క్లేవ్ విషయంలో రాష్ట్రపతి ముర్ముకు జరిగిన అవమానం, ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతల అర్ధనగ ప్రదర్శన, ఇతర అంశాలపై విపక్షాలు టార్గెట్‌గా ఎన్డీఏ కూటమి వ్యూహాలు అమలు చేయనుంది.

# గల్ఫ్‌లో టెన్షన్..టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

దేశాలపై నా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు ప్రయోగిస్తోంది. దీంతో గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న, యుద్ధ పరిణామాల నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన భారత పౌరుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ఈ నెల మొదటి వారంలో గల్ఫ్ దేశాల నుంచి 52 వేల మందికిపైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నట్టు విదేశాంగ శాఖ ప్రకటించింది. పశ్చిమాసియాలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు తెలిపింది. "గల్ఫ్ రీయన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి విమానాల రాకపోకలను పాక్షికంగా పునరుద్ధరించడంతో మార్చి 1 నుంచి 7 మధ్యలో 52 వేల మందికిపైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. వీరిలో సుమారు 32 వేల మంది భారత విమానాల్లో ప్రయాణించారు. రానున్న రోజుల్లో మరిన్ని విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. విమాన కార్యకలాపాలు ఇంకా అందుబాటులోకి రాని దేశాల్లో ఉన్న భారత పౌరులు.. స్థానిక రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్‌ను సంప్రదించాలి" అని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. విదేశాల్లోని భారత పౌరుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, సాయం అవసరమైన వారందరికీ అండగా నిలిచేందుకు స్థానిక ప్రభుత్వాలతో కలసి పనిచేస్తున్నట్టు స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో ఉన్న భారత పౌరులు.. స్థానిక అధికారుల మార్గదర్శకాలను, అక్కడి భారత దౌత్య కార్యాలయాలు జారీచేసే సలహాలను పాటించాలని విదేశాంగ శాఖ సూచించింది. ఇప్పటికే అవసరమైన అడ్వైజరీలను స్థానిక భారత ఎంబసీ, కాన్సులేట్ జారీచేశాయని తెలిపింది. అత్యవసర సమయాల్లో హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదించాలని తెలిపింది. అదే విధంగా విదేశాంగ శాఖ కార్యాలయంలో ఓ ప్రత్యేక కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్టు వెల్లడించింది. సంప్రదించాల్సిన నంబర్లు 1800118797 (టోల్ ఫ్రీ), 0091 11 2301 2113, 0091 11 2301 4104, 0091 11 2301 7905.

# అసెంబ్లీ 10 రోజులే...

**హైదరాబాద్, మార్చి 08:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు తొమ్మిది లేదా పది రోజులు మాత్రమే నడిచే అవకాశాలు ఉన్నాయి. ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ, మండలి సమావేశాలు 30 వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గత ఫిబ్రవరి 23న జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు అసెంబ్లీ అధికార వర్గాలు సన్నాహాలు చేపట్టాయి. శాసనసభ, శాసన మండలి కార్యదర్శులు సైతం నోటిఫికేషన్ జారీచేశారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. మొదటి రోజు ఉదయం 11:45 గంటలకు అసెంబ్లీ, మండలినుద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. ఆ మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీలో ఈనెల 20న ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మండలిలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టనున్నారు.సమావేశాలను ప్రభావితం చేయనున్న సెలవులుఅసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈనెల 30 వరకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికి సాంకేతికంగా తొమ్మిది లేదా పది రోజులే నడిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనెల 16 నుంచి సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పండుగలు, ఇతరాల పేరుతో ఐదు రోజులు ప్రభుత్వ సెలవు దినాలు, మరొక రోజు ఐచ్ఛిక సెలవులు వస్తున్నాయి. ఈనెల 19న ఉగాది, 21న రంజాన్, 22న ఆదివారం, 27 శ్రీరామనవమి, 29 ఆదివారం కానున్నాయి. 17న షబ్-ఏ-ఖదర్ పేరుతో సర్కారు ఐచ్ఛిక సెలవును ఇప్పటికే ప్రకటించింది. సెలవులు, ఐచ్ఛిక సెలవు రోజుల్లో నడిపితేనే మొత్తం 15 రోజులు సమావేశాలు జరుగుతాయి. అయితే పండుగల రోజుల్లో సభలు జరగడం సాధ్యం కాకపోవచ్చు. ఒకవేళ ప్రభుత్వం భావిస్తే ఆదివారాల్లో సమావేశాలు కొనసాగించే అవకాశం ఉంది. బడ్జెట్‌ను ఎలాగూ 20న సమర్పిస్తారు కాబట్టి 21న రంజాన్‌తో పండుగ సెలవును బడ్జెట్ అధ్యయనం కోసం వాడుకోవచ్చు. మరుసటి రోజు 22 ఆదివారం కానుంది. ఆరోజు సెలవుగా పరిగణిస్తారా? లేక సభలను కొనసాగిస్తారా ? అనేది అసెంబ్లీ బీఏసీలో నిర్ణయించనున్నారు. ఒకవేళ సభను నిర్వహించాలని భావిస్తే 10 రోజులు నడిచే అవకాశం ఉంది. లేకపోతే ఆరోజును సెలవుగా పరిగణిస్తే సమావేశాలు తొమ్మిది రోజులే జరగనున్నాయి. ఈ మేరకు సెలవులు అసెంబ్లీ సమావేశాలను ప్రభావితం చేయనున్నాయి.

**జిష్ణు దేవ్ వర్మనా..శివప్రతాప్ శుక్లానా !**

ప్రస్తుత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్రకు బదిలీ చేసింది. ఆయన స్థానంలో గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా నియమితులయారు. జిష్టుదేవ్ వర్మ ఈలోపు రిలీవ్ అయితే శివప్రతాప్ శుక్లాకు ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడే అవకాశాలు ఉంటాయి.

# సింగరేణిలో టెండర్ల దందా బట్టబయలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీరాంపూర్ టెండర్ ఫైనాన్షియల్ బిడ్‌ను ఏడుసార్లు వాయిదా వేసినట్టు బీఆర్ఎస్ ముందే చెప్పిందని గుర్తు చేశారు. గతంలో సిండికేట్ కుమ్మక్కుతో ం10 శాతం అదనంగా ప్రజాధనం దోపిడీకి గురైందనీ, ఇప్పుడు -12 శాతానికి టెండర్ వచ్చిందని తెలిపారు. ఓబీ పనుల్లో జాప్యంతో బొగ్గు ఉత్పత్తి పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో కరెంటు కొనుగోలు చేస్తూ ప్రజల నెత్తిన చార్జీల భారం మోపుతున్నదని విమర్శించారు. సింగరేణి లాభాలకు గండి కొడుతూ కార్మికులు బోనస్‌కు కోత పెట్టే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆస్తి అయిన సింగరేణిని రాజకీయ కమీషన్లకు అడ్డాగా మార్చితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కొత్త నిబంధనలు తెచ్చాక సింగరేణిలో నమోదైన తొలి నెగెటివ్ బిడ్ ఇదేనని తెలిపారు. ముఖ్యమంత్రి బామ్మర్ది సృజన్‌రెడ్డి సిండికేట్‌ను బద్దలు కొడితే అసలైన పోటీ ఎలా ఉంటుందో, ధరలు ఎలా దిగి వస్తాయో ఈ ఒక్క టెండర్ నిరూపించిందని వివరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకుల వాటాల కోసం, ముఖ్యమంత్రి బంధువుల కమీషన్ల కోసం కాకుండా ప్రజల ప్రయోజనాల కోసం, తెలంగాణ సంపదను కాపాడే విధంగా పనిచేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి టెండర్లలో పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు.

## మహిళల బలం, ధైర్యం కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఎంతో అవసరం

**-మహిళలు స్వాభావికంగా అసాధారణమైన వారు..స్త్రీ మూర్తులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**
**-మోడల్ స్కూల్ వార్డెన్ అంభీరు రజిత**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మార్చి 08(పీపుల్స్ న్యూస్):** మహిళలు స్వాభావికంగా అసాధారణమైన వారిని, మహిళల బలం, ధైర్యం కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఎంతో అవసరమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం కొర్కిశాల గ్రామంలోని మోడల్ స్కూల్ లో వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్న అంభీరు రజిత అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ మూర్తులందరికీ ఆమె ఈ సందర్భంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సాధికారత, సమానత్వం, సమన్యాయంపై దృష్టి సారిస్తూ..క్రియాశీలకమైన సందేశంతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మహిళలు స్వాభావికంగా అసాధారణమైన వారని, మహిళల బలం, ధైర్యం కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఎంతో మేలు చేస్తుందని కొనియాడారు.

## కీయ కారును డీకొన్న ద్విచక్ర వాహనం

**. పాస్టర్ కు స్వల్ప గాయాలు**





**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 08(పీపుల్స్ న్యూస్ ):** రామప్ప రామలింగేశ్వర స్వామి దర్శనం ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఆలయ తూర్పు ముఖ ద్వారం నుంచి ప్రధాన రహదారి క్రాస్ చేస్తున్న క్రమంలో వెంకటాపూర్ నుంచి చెల్పూరుకు వస్తున్న ద్విచక్ర వాహనదారుడు కారును ఢీకొట్టడంతో స్వల్ప గాయాలైనట్లు వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ నుంచి రామప్ప కు వచ్చి దర్శనం ముగించుకొని తిరుగు ప్రయాణం అవుతుండగా వెంకటాపూర్ నుంచి చెల్పూర్ కు వస్తున్న ద్విచక్ర వాహనదారుడు బల్గూరి సంపత్ రావు పాస్టర్ ఒక్కసారిగా ఢీకొనడంతో స్వల్ప గాయాలైనట్లు ఆయన తెలిపారు గాయాలైన క్షతగాత్రుని ములుగు ఏరియా హాస్పిటల్కు తరలించినట్లు ఆయన వివరించారు.బల్గూరి సరస్వతి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియచేసారు

## వైభవంగా దోమడుగు నల్ల పోచమ్మ బోనాల మహోత్సవం





**పటాన్ చెరు, మార్చి 8 (పీపుల్స్ న్యూస్) :** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని దోమడుగు గ్రామంలో గల శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో ఆదివారం బోనాల మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రాజశేఖర్, పటాన్చెరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## 14 సంవత్సరాలలోపు ఆడపిల్లలు హెచ్పీవి వాక్సినేషన్ సద్వినియోగం చేసుకోవాలి

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**









**పటాన్ చెరు, మార్చి 8 (పీపుల్స్ న్యూస్) :** 9 సంవత్సరాల నుండి 14 సంవత్సరాలలోపు వయస్సు గల ఆడపిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో హెచ్పీవి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్నిఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ నాగలక్ష్మి, ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కంకర శీనయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

**సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా డిమాండ్.**



**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 08( పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో పెంచిన వంట గ్యాస్ ధర 60 రూపాయలు. వాణిజ్య సిలిండర్ ధర 115 రూపాయలు పూర్తిగా తగ్గించాలని స్థానిక రహదారి పైన నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... పెంచిన వంట గ్యాస్ వాణిజ్య సిలిండర్ ధరను పూర్తిగా తగ్గించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం డిమాండ్ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారు సామ్రాజ్యవాద దేశాలు అయినా అమెరికా ఇజ్రాయిల్ తదితర దేశాల అనుకూల వైఖరి మూలంగా మన దేశంలో గ్యాస్ ధరలు పెంచడం జరుగుతుందన్నారు. భారత విదేశాంగ విధానం సామ్రాజ్యవాద దేశాలకు తాకట్టు పెట్టడం జరిగిందన్నారు. భారతదేశాన్ని ట్రంపు పరిపాలిస్తున్నట్లుగా కనపడుతుందన్నారు. అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం మాదానికి ప్రపంచం పేద దేశాలు వెనుకబడిన దేశాలు బలవుతున్నాయి అన్నారు. కావున యుద్ధ ఉన్మాదాన్ని అరికట్టి భారతదేశీ చమురును రష్యా పశ్చిమాసియా నుండి దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. పెంచిన గ్యాస్ ధరలు తగ్గేవరకు జిల్లా ప్రజానీకాన్ని సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ పార్టీ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు.పార్టీ సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య. మండల కమిటీ సభ్యులు బంకిడి కృష్ణయ్య నాయకులు రత్నం దామోదర్ శివకుమార్ రవి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ సమావేశంలో టెస్కాన్ అధ్యక్షుడు రామచంద్రయ్యకు ఘన సన్మానం



**బాలానగర్ మార్చి 08 (పీపుల్స్ న్యూస్) :**మహారాష్ట్రలోని నాసిక్ నగరంలో జరిగిన భారీ ఆల్ ఇండియా స్థాయి సీనియర్ సిటిజన్స్ సమావేశంలో టెస్కాన్ అధ్యక్షుడు రామచంద్రయ్య ప్రత్యేకంగా సన్మానించారు. మార్చి 8న నిర్వహించిన ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు, సామాజిక సంస్థల నాయకులు పాల్గొన్నారు. నాసిక్ మున్సిపల్ కార్పొరేషన్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్యను ఘనంగా సత్కరించి శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ సన్మానం అందజేయడం విశేషంగా నిలిచింది. రామచంద్రయ్య టెస్కాన్ సంస్థ ద్వారా దేశవ్యాప్తంగా సీనియర్ సిటిజన్స్ హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి సేవలందిస్తున్నారని సభలో పలువురు నాయకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సంక్షేమం కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వృద్ధులకు ఆరోగ్య భద్రత, సామాజిక భద్రత, పెన్షన్ సదుపాయాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు, సామాజిక సంస్థల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రయ్యకు లభించిన సన్మానం పట్ల టెస్కాన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళల సాధికారతకు సమాజం అండగా నిలవాలి

**-- బాలానగర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**
**-- మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



**బాలానగర్ మార్చి 08 (పీపుల్స్ న్యూస్) :**ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలానగర్ డివిజన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహిళలను సన్మానించి, వారి సేవలను గుర్తుచేసుకుంటూ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల నాయకత్వం, సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకునే ప్రత్యేకమైన రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మని తెలిపారు. ఈ మేరకు కుటుంబం నుంచి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన తెలిపారు. విద్య, వైద్యం, రాజకీయాలు, వ్యాపారం, సామాజిక సేవ వంటి అనేక రంగాల్లో మహిళలు ముందంజలో నిలుస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారని అన్నారు. మహిళల సాధికారత దేశ అభివృద్ధికి బలమైన పునాది అని ఆయన అన్నారు. మహిళలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, భద్రత అంశాలపై సమాజం మొత్తం స్పందించి వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మహిళలపై వివక్ష, హింస పూర్తిగా నిర్మూలించబడినప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కేవలం శుభాకాంక్షలు తెలిపే రోజు మాత్రమే కాకుండా మహిళల హక్కులు, గౌరవం, భద్రత కోసం సమాజం మరింత కట్టుబడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి సమాజ నిర్మాణంలో మరింత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను ప్రశంసిస్తూ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. మహిళల సాధికారత, సమానత్వం కోసం అందరూ కలిసి పనిచేయాలని పాల్గొన్న నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## బాలానగర్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**--కూకట్ పల్లి సిపిఐ మండల కార్యదర్శి జి. కృష్ణ**




**బాలానగర్ మార్చి 08 (పీపుల్స్ న్యూస్) :**మహిళలకు సమాన హక్కులు, భద్రత కల్పించాలి: సిపిఐ నేతలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీశ్రీ నగర్ సిపిఐ కార్యాలయంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి మండలం శ్రీశ్రీ నగర్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీ నగర్ శాఖ కార్యదర్శి కే. మనోచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి సిపిఐ మండల కార్యదర్శి జి. కృష్ణ హాజరై మహిళలకు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జి. కృష్ణ మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించడం మాత్రమే కాకుండా వారి భద్రతను కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని కోరారు. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న వేధింపులు, దాడులు, అఘాయిత్యాలు ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మహిళలు భయపడకుండా స్వేచ్ఛగా విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు సురక్షిత వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలపై జరిగే వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవాలని, చట్టాలను కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే సమాన పనికి సమాన వేతనం కల్పించడం, ప్రతి రంగంలో మహిళలకు సముచిత స్థానం ఇవ్వడం సమాజం మరియు ప్రభుత్వ బాధ్యత అని ఆయన తెలిపారు. మహిళలపై వివక్షను తొలగించి, వారికి గౌరవం కల్పించే సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళా సాధికారత సాధించాలంటే కుటుంబం, సమాజం, ప్రభుత్వం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో సన్మానించారు. మహిళా సాధికారతకు కృషి చేస్తున్న మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జి. ఉమారాణి, సరోజ, విమల బాయి, ఛాయాదేవి, జులేఖలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కే. మనోచారి, గంగన్న, పెంటయ్య, శ్రీను తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహిళల హక్కులు, భద్రత, సమానత్వం కోసం పోరాటం కొనసాగించాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

## నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం






**కిష్టారెడ్డిపేట మల్లన్న దేవాలయం విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్..**
**ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు**
**పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.**



**పటాన్ చెరు, మార్చి 8 (పీపుల్స్ న్యూస్) :** ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.బీరంగూడ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన,ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిలో మహిళను శక్తి స్వరూపిణిగా పరిగణిస్తారు

**మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి.**








**కూకట్ పల్లి, మార్చి 8 (పీపుల్స్ న్యూస్) :** మన భారతీయ సంస్కృతిలో మహిళను శక్తి స్వరూపిణిగా పరిగణిస్తారని మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేపీహెచ్బీ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మగా ప్రేమను, చెల్లిగా తోడును, భార్యగా బాధ్యతను పంచుతూ ప్రతి రూపంలోను ప్రపంచాన్నినడిపిస్తున్నది మహిళా అని అన్నారు. మహిళల శక్తి, ధైర్యం, సాధన సమాజానికి ప్రేరణ, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నది మహిళా అని అన్నారు

# హష్ అయిల్ ను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు







**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మార్చి 8 (పీపుల్స్ న్యూస్) :** నిషేదిత హష్ అయిల్ ను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ (ఖైరతాబాద్ జోన్) బృందం , ముషీరాబాద్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి నింధితులను అరెస్టు చేశారు. వివరాల ప్రకారం..... యాప్రాల్, బాలాజీ నగర్ కు చెందిన డోవారి జ్యోతి రత్న ప్రదీప్ (34): ఇతను హాష్ ఆయిల్ అక్రమ సేకరణ మరియు విక్రయాలకు పాల్పడుతున్నాడు. గోల్కొండ క్రాస్ రోడ్స్, ముషీరాబాద్ కు చెందిన కోట విజయ్ కుమార్ (46): డ్రగ్స్ వినియోగదారుడు గుంటూరుకు చెందిన ఇతని సహచరుడు షేక్ మహబూబ్ బాషా కలిసి, విశాఖపట్నానికి చెందిన తంబెలి ఛత్రపతి ఏ తిరుపతి వద్ద లీటరు హాష్ ఆయిల్ను రూ. 50,000/- కు కొనుగోలు చేసేవారు. అనంతరం దానిని సుమారు 5 గ్రాముల చొప్పున చిన్న డబ్బాల్లో ప్యాక్ చేసి, అవసరమున్న వినియోగదారులకు ఒక్కో ప్యాకెట్ రూ. 2,000 నుండి రూ. 2,500 వరకు విక్రయించి అక్రమ లాభాలు గడిస్తున్నాడు. ఈ క్రమంలోనే విజయ్ కుమార్ అనే వ్యక్తి రూ. 2,000 చెల్లించి ఒక డబ్బా హాష్ ఆయిల్ కొనుగోలు చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అనంతరం 367 గ్రాముల హాష్ అయిల్ ను స్వాధీనం చేసుకున్నారు.

# ఏపీలో భానుడి భగభగలు.. మార్చిలోనే ఇలా అయితే.. ఏప్రిల్, మేలో ఎలా?

**అమరావతి, మార్చి 8:** తెలుగు రాష్ట్రాలలో మార్చి నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. మార్చి నెల మొదటి వారంలోనే భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం నుంచే ఎండ తాకిడి మొదలైపోతోంది. మధ్యాహ్నానికి సూర్య ప్రతాపం మరింత పెరుగుతోంది. అధిక ఉష్ణోగ్రతలకు తోడు ఉక్కబోతతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం పది గంటలు దాటితే ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం రోజు రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నంద్యాలలో అత్యధికంగా 41.59 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పార్వతీపురం మన్యంలో 41 డిగ్రీలు, తిరుపతిలో 40 డిగ్రీ, కర్నూలులో 39.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. మార్చి నెలలోనే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటితే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఏంటనే ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు పలు సూచనలు చేసింది. ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని, అలాగే వేడిగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మార్చి నుంచే ఎండలు పెరుగుతాయని.. వడగాలుల ప్రభావం కూడా అధికంగా ఉంటుందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మార్చిలో శ్రీకాకుళం, మార్కాపురం, నంద్యాల, కర్నూలు, ప్రకాశం, అనంతపురం, అన్నమయ్య ,శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. గుంటూరు, కృష్ణా, పల్నాడు, బాపట్ల, మార్కాపురం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

మార్చి, మే నెల మధ్యలో ఎన్టీఆర్ జిల్లా, కృష్ణా, గుంటూరు, శ్రీకాకుళం, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు తప్ప.. మిగతా చోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. పల్నాడు, బాపట్ల, గుంటూరు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు జిల్లాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేశారు.


# వాట్సాప్ గ్రూప్‌లో బాలుడి మృతదేహం ఫొటో

**అనకాపల్లి, మార్చి 08:** జిల్లాలోని ఎలమంచిలి మండలం ఏటికొప్పాకలో వరాహ నది కొండ ప్రాంతంలో బాలుడి మృతదేహాన్ని పోలీసులు ఆదివారం కనుగొన్నారు. ఈ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాలుడి మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మృతదేహాన్ని నీటితో శుభ్రం చేసినట్లు పోలీసులు గుర్తించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో పోలీసులు తనిఖీలు చేపట్టారు. మరణించిన బాలుడికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి అతడి బంధువులకు సమాచారం

## దొరవాణి కుంటలో

# అక్రమ రోడ్డు నిర్మాణం...

● బడా నేత అండతో పని జరిగిందా? ● అధికారుల మౌనం వెనుక.. డబ్బులు పనిచేశాయా..?












**జిన్నారం: మార్చి 8 (పీపుల్స్ న్యూస్)** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మంగంపేట గ్రామ పరిధిలోని దొరవాణి కుంటలో అక్రమంగా రోడ్డు నిర్మాణం జరిగింది. చెరువు పరిధిలోకి వచ్చే భూమిలో రోడ్డు వేయడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, ఇటీవల ఓ వ్యక్తి దొరవాణి కుంట అవతల ఉండే ఆయన పొలానికి వెళ్లడానికి దొరవాణి కుంట లోని మట్టిని తవ్వి అదే కుంటలో రోడ్డు ను వేసుకున్నాడు. అసలు ఓ ప్రవేటు వ్యక్తి అధికారుల అనుమతి లేకుండానే ఎలా రోడ్డు చేస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు. కుంట భూమిలో రోడ్డు వేయడం వల్ల నీటి ప్రవాహానికి అంతరాయం కలిగి, భవిష్యత్తులో కుంట ఉనికే ప్రమాదంలో పడే అవకాశం ఉందని వారు అంటున్నారు.

ఈ అక్రమ రోడ్ నిర్మాణానికి ఓ బడా రాజకీయ నేత అండ ఉందని గ్రామంలో ప్రచారం జరుగుతోంది. ఆ నేత ప్రభావంతోనే ఎలాంటి భయం లేకుండా రాత్రింబవళ్లు పనులు చేసి రోడ్ వేశారని స్థానికులు చెబుతున్నారు. అధికారులకు పలుమార్లు సమాచారం ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములు, కుంట లను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గ్రామస్తులు గుర్తుచేస్తున్నారు. వెంటనే ఈ విషయంపై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి విచారణ జరిపి, అక్రమంగా నిర్మించిన రహదారిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారం పై అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

**అధికారులపై అనుమానాలు.**

మంగం పేట ప్రాంతంలోని దొరవాణి కుంటలో అక్రమంగా నిర్మిస్తున్న రోడ్డుపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిర్మాణం జరుగుతున్న విషయం స్థానికులకు చాలాకాలంగా తెలిసినా, సంబంధిత అధికారులు మాత్రం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వివాదానికి దారితీసింది. అధికారులు లంచాలు తీసుకుని ఈ అక్రమ నిర్మాణాన్ని పట్టించుకోలేదా...? లేక తమ విధులను సక్రమంగా నిర్వర్తించడంలో విఫలమయ్యారా ?అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. చెరువు వంటి ప్రజల ఆస్తిని రక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు ఈ విషయాన్ని తెలిసికూడా ఎందుకు మౌనం వహించారో ప్రజలకు అర్థం కావడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుంటలో రోడ్డు నిర్మాణం వల్ల నీటి ప్రవాహం దెబ్బతినే ప్రమాదం ఉందని, భవిష్యత్తులో వరద సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పర్యావరణ పరిరక్షకులు హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే చెరువును ఆక్రమణల నుంచి కాపాడి ప్రజల ఆస్తిని రక్షించాలని కోరుతున్నారు

# అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయినప్పుడే ప్రగతి మరింత ముందుకు వెళ్తుంది

## పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.

**పటాన్ చెరు, మార్చి 8 (పీపుల్స్ న్యూస్) :** అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయినప్పుడే ప్రగతి మరింత ముందుకు వెళుతుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని శంకర్ గ్రీన్ హోమ్స్ లో ఆదివారం ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో సమావేశమై వారి ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గతంలో కాలనీవాసులకు ఇచ్చిన హామీ మేరకు సీసీ రోడ్డు వేయించడం జరిగిందని గుర్తు చేశారు. విద్యుత్ సమస్యను సైతం పరిష్కరించేందుకు అధికారులతో చర్చిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అనంతరం నవ్య రోడ్డు లో నిర్మిస్తున్న ముదిరాజ్ భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరితగతిన భవనం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవనం సమీపంలోనే నిర్మిస్తున్న ఆంజనేయస్వామి, అష్టలక్ష్మి దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్దేశించిన గడువులోగా దేవాలయ పనులు పూర్తి చేసేలా కృషి









చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, అమీన్పూర్ మాజీ జెడ్పీటిసి సుధాకర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడి సంజయ్, ఇంజనీరింగ్ విభాగం డి ఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కృష్ణ, దాసు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# శాలువాలను గ్లోబల్ ఫ్యాషన్‌గా మార్చిన మృదుల
# దేశవిదేశాల్లో ఫుల్ డిమాండ్- 1000 మందికి ఉపాధి

**దిల్లీ :** వ్యాపారమైనా, ఉద్యోగమైనా పరిస్థితులు, ట్రెండ్‌కు తగ్గట్లు మారాల్సిందే. అప్పుడే ఆయా రంగాల్లో రాణించగలం. అచ్చం అదే విషయాన్ని రుజువు చేశారు పంజాబ్‌లోని లూధియానాకు చెందిన మృదుల జైన్. శాలువాలు, స్కార్ఫ్‌లు, ఫ్యాషన్ దుస్తుల వ్యాపారంలో రాణిస్తున్నారు. అలాగే ఈ బిజినెస్ ద్వారా మరో 1000 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మృదుల జైన్ కంపెనీలో తయారైన దుస్తులకు దేశవిదేశాల్లో ఫుల్ డిమాండ్ ఉంది. 40 ఏళ్ల క్రితం వ్యాపారం ప్రారంభంలూధియానాలో మృదుల జైన్ జన్మించారు. గ్రాడ్యుయేషన్ పూర్తిన చేసిన తర్వాత ఆమెకు వివాహమైంది. అయితే జీవితంలో ఏదైనా సాధించాలని కోరిక మృదులలో తగ్గలేదు. పెళ్లి తర్వాత పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆ తర్వాత వ్యాపార రంగంలోకి దిగేందుకు ఉన్న అవకాశాలను అన్వేషించారు. తన భర్త సహాయంతో 1986లో 'షింగోరా' బ్రాండ్ పేరిట దుస్తుల కంపెనీని ప్రారంభించారు. అయితే అప్పట్లో శాలువాలను ఫ్యాషన్ దుస్తులకు భావించేవారు కాదు. శీతాకాలంలో వాటిని ఎక్కువగా వాడేవారు. కానీ ఈ వ్యాపారంలో ట్రెండ్, పరిస్థితులకు తగ్గట్టు మారి మృదుల జైన్ అదరగొడుతున్నారు. తన వ్యాపార సామ్రాజ్య విస్తరణ గురించి మృదుల జైన్ ఈటీవీ భారత్‌కు వివరించారు. "నేను షింగోరాను 1986లో ప్రారంభించాను. అప్పట్లో శాలువాలను శీతాకాలంలోనే వాడేవారు. ఆ సమయంలోనే ఎనిమిది చేనేత యంత్రాలతో వ్యాపారం ప్రారంభించాం. శాలువాలు మహిళల అందాన్ని మరింత పెంచాలని నేను భావించాను. నేను వ్యాపార ప్రారంభంలో ఆర్డర్ల కోసం దిల్లీ వెళ్లేదాన్ని. నా మొదటి పెద్ద ఆర్డర్ రూ. 10 లక్షల విలువైనది. అది బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి మాకు పనికొచ్చింది. అలాగే మాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. " అని మృదుల జైన్ పేర్కొన్నారు. కెరీర్ ప్రారంభంలో శాలువాలే ఉత్పత్తివ్యాపారం ప్రారంభించిన తొలినాళ్లలో సంప్రదాయ శాలువాల ఉత్పత్తిపై దృష్టి పెట్టారు మృదుల జైన్. ఆ తర్వాత కాలక్రమంలో దుప్పట్లు, స్కార్ఫ్‌లు, సూట్ సెట్‌లు, కశ్మీరీ శాలువాలను కూడా తయారు చేశారు. శీతాకాలంలో మాత్రమే వాడే శాలువాలను ఫ్యాషన్ ప్రొడక్ట్‌గా మార్చేశారు. వ్యాపార సామ్రాజ్యంలో రాణించినందుకు మహిళా ఉద్యోగ రత్న అవార్డు (1993), ఒమెన్ ఎంట్రప్యూనర్ ఆఫ్ ది ఇయర్ (1994), గ్లోబల్ అచీవర్స్ ఫోరం అందించిన ప్రైడ్ ఆఫ్ లూధియానా అవార్డు (2017) సహా పలు అవార్డులను మృదుల సొంతం చేసుకున్నారు.దేశవ్యాప్తంగా 100 షోరూమ్స్ప్రస్తుతం షింగోరా కంపెనీ నికర విలువ రూ. 100 కోట్లు దాటింది. ఈ బ్రాండ్ దేశవ్యా ప్తంగా 100కి పైగా షోరూమ్‌లను నిర్వహిస్తోంది. ఈ కంపెనీలో తయారయ్యే ఉత్పత్తులలో దాదాపు 90 శాతం ఎగుమతి అవుతాయి. అమెరికా, యూకే, కెనడా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలి యా వంటి దేశాలకు ఎగుమతి అవుతాయి. అలాగే ఈ కంపెనీ వల్ల 1000మంది ఉపాధి పొందు తున్నారు. కంపెనీలో పనిచేసే కార్మికులకు మంచి సౌకర్యాలు కల్పిస్తామని మృదుల జైన్ తెలిపారు. మహిళా ఉద్యోగులు వారు ఇంటి నుంచి కార్యాల యానికి, అలాగే ఆఫీసు నుంచి ఇంటికి సురక్షి తంగా చేరుకునేందుకు రవాణా సౌకర్యం కల్పిం చామని స్పష్టం చేశారు. వ్యాపారం ప్రారంభించిన తొలినాళ్లలో సవాళ్లను ఎదుర్కొన్నామని పేర్కొన్నారు."పాలసీలు, బ్యాంకింగ్ విధానాల వల్ల వ్యాపార ప్రారంభంలో ఇబ్బందులు పడ్డాం. ప్రారంభ రోజుల్లో నేనే ఉత్పత్తులను రూపొందించాను. క్రమంగా నిపుణులను నియమించుకున్నాం. ఇప్పుడు నా కోడలు సైతం వ్యాపారంలో పాలుపంచుకుంటోంది. ప్రతి మహిళకు తన జీవితం గురించి నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ ఉండాలి. కుటుంబ బాధ్యతల కారణంగా మహిళలు తాము ఏదైనా సాధించాలనే కోరికను అణుచుకుంటారు. అయితే మహిళలకు సమాజం మద్దతు ఇవ్వాలి. ఎందుకంటే ఒక మహిళ అభివృద్ధి చెందితే, ఆమె తన మొత్తం కుటుంబాన్ని ముందుకు అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తుంది" అని మృదుల జైన్ స్పష్టం



## ఇరాన్‌కు ప్రత్యేక దళాలను పంపే యోచనలో యూఎస్.. అంతర్జాతీయ మీడియాలో కథనాలు



**ఇరాన్:** ఇరాన్‌లో ప్రత్యేక దళాలను దించే యోచనలో అమెరికా, ఇజ్రాయెల్‌లు ఉన్నట్టు అంత ర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అక్కడి శుద్ధి చేసిన యురేనియమ్ నిల్వలను తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు ప్రత్యేక దళాలను వినియోగించడంపై ఇరు దేశాలు చర్చిస్తున్నట్టు సమాచారం. అయితే, యుద్ధం తదుపరి దశల్లో ఇలాంటి ఆపరేషన్ చేపట్టే అవకాశం ఉందని సమాచారం.మీడియా కథనాల ప్రకారం, ప్రత్యేక దళాల సాయంతో ఇరాన్‌లోని దాదాపు 650 కేజీల శుద్ధి చేసిన యూరేనియం నిల్వలను బయటకు తరలించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. లేదా ప్రత్యేక దళాలతో పాలు కొందరు నిపుణులను పంపించి యూరేనియంను పలు ప్రక్రియల ద్వారా అణ్వాయుధ తయారీకి పనికిరాకుండా చేసే అంశాన్ని కూడా అమెరికా, ఇజ్రాయెల్‌లు పరిశీలిస్తున్నాయట. ఇందుకోసం అమెరికా సైన్యానికి చెందిన ప్రత్యేక దళం డెల్టా ఫోర్స్‌ను రంగంలోకి దింపే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇక మధ్య ప్రాచ్యంలో పరిస్థితులు అంతకంతకూ ఉద్రిక్తంగా మారుతున్నాయి. పశ్చిమాసియాలోని పలు ప్రాంతాల్లోగల అమెరికా సైనిక స్థావరాలను ఇరాన్ టార్గెట్ చేస్తోంది. ఇజ్రాయెల్‌పైనా మిసైల్స్, డ్రోన్స్‌తో దాడులు చేస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికా యుద్ధ శాఖ మంత్రి పీటర్ హెగ్సెత్ ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. అమెరికన్లను హత్య చేసే వారిని వేటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించారు. భూమ్మీద ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టబోమని తేల్చి చెప్పారు. ఈ విషయంలో తమకు ఎలాంటి సంకోచాలు ఉండవని కూడా అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను యూఎస్ సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా షేర్ చేసింది.ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా శనివారం ఇలాంటి హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ నాయకత్వాన్ని విజయవంతంగా తుడిచిపెట్టేశామని అన్నారు. ప్రపంచం నుంచి ఒక ప్రమాదకరమైన క్యాన్సర్‌ను తొలగించామని వ్యాఖ్యానించారు. మిలిటరీ చర్యల పురోగతిపై కూడా ట్రంప్ సంతృప్తి వ్యక్తం చేశారు. యుద్ధంలో గెలుస్తున్నామని అన్నారు. మరికొంత కాలం ఈ పోరు సాగుతుందని చెప్పారు.

## బహ్రెయిన్‌పై ఇరాన్ దాడి.. 21 మంది అమెరికా సైనికులు మృతి



**టెహ్రాన్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఇరాన్‌పై విరుచుకుపడుతుంటే, ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్ తాజాగా బహ్రెయిన్ రాజధాని మేనామలోని జుఫైర్ జిల్లాలోని అమెరికా నావికాదళానికి చెందిన 5వ ఫ్లీట్ ప్రధానకార్యాలయంపై క్షిపణులు, డ్రోన్‌లతో విరుచుకుపడింది. ఈ దాడిలో 21 మంది అమెరికా సైనికులు మృతి చెందినట్టు 'టెహ్రాన్ టైమ్స్' తెలిపింది. దాడి అనంతరం పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడినట్టు తెలిపింది. ఉపగ్రహ ఛాయాచిత్రాలు ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నాయి.'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో యుఎస్-ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులకు ప్రతిగా ఇరాన్ ఈ ప్రతిదాడులు సాగిస్తోంది. మార్చి 6న హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకపై అమెరికా సబ్‌మెరైన్ దాడి చేయడంతో 87 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి.

## 'ముగ్గురు మహిళలు బాస్‌లుగా ఉన్న కుటుంబంలో పెరిగా' విద్యార్థులతో రాహుల్ గాంధీ



**కేరళ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేరళ విద్యార్థులతో ముచ్చటించిన ఓ వీడియోను ఆదివారం తన యూట్యూబ్ ఛానల్?లో పోస్టు చేశారు. అందులో రాహుల్ గాంధీ విద్యార్థులతో మాట్లాడుతూ, 'ముగ్గురు మహిళలు బాస్?లుగా ఉన్న కుటుంబంలో తాను పెరిగానని' అన్నారు. సాధారణంగా పురుషుల కంటే మహిళే తెలివైన వారని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్ని రోజుల క్రితం కేరళ కేరళలో లంచ్ ఇంటరాక్షన్ సమయంలో కొంత మంది విద్యార్థినులను కలిశానని, వారితో చాలా ఆసక్తికర సంభాషణ జరిగిందని పేర్కొన్నారు.'ప్రతి విద్యార్థిని కలలు, ఉత్సుకత, ఆత్మ విశ్వాసం నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహిళలు తమ సామర్థ్యాన్ని గుర్తించి, ఓపెన్ మైండ్?తో ముందుకు సాగినప్పుడు, వారు అసాధారణ మార్పులను తీసుకురాగలరని ఇటువంటి సంభాషణలు మనకు గుర్తు చేస్తాయి' అని రాహుల్ అన్నారు. "ప్రతి మహిళ ఒక విశిష్టమైనది. వారికున్న సున్నితత్వం, అవగాహన, మేధస్సు (ఎమోషనల్ ఇంటెలిజెన్స్?) సమాజానికి తగిన సమతుల్యతను, దిశానిర్దేశాన్ని అందిస్తాయి. మహిళలు తమదైన మార్గాల్లో చాలా ఓర్పుతో, దీర్ఘకాలిక దృక్పథంతో అధికారాన్ని కలిగి ఉంటారు. కాబట్టి వాళ్లు సమాజం విధించే పరిమితులకు లోబడకుండా, తమ గుర్తింపు, వ్యక్తిత్వం, ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగేందుకు అవసరమైన ప్రతి హక్కును కలిగి ఉంటారు" అని ఆయన ఎక్స్?లో మరో పోస్టు పెట్టారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "మీ బలం, ధైర్యం, కలలు సమాజాన్ని సానుకూల భవిష్యత్తు వైపునకు నడిపించాలి" అని ఆకాంక్షించారు.ఎంతో స్ఫూర్తినిచ్చింది! కేరళలోని యువ విద్యార్థులతో ముచ్చటించడం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని రాహుల్ పేర్కొన్నారు. "వారి ఆత్మవిశ్వాసం, తమ కలలపై ఉన్న నమ్మకం, మహిళలే మార్పునకు అంతిమ శక్తి అని నిరూపిస్తున్నాయి" అని అన్నారు. ఆ వీడియోలో రాహుల్ గాంధీ విద్యార్థినులతో సరదాగా ముచ్చటిస్తూ కనిపించారు."నేను మహిళలే బాస్‌లుగా ఉన్న కుటుంబంలో పెరిగాను. మా కుటుంబానికి మా నాన్నమ్మ ఇందిరా గాంధీ బాస్?. ఈ టేబుల్ వద్ద ఉన్నట్లే, మా కుటుంబంలో కూడా ఎప్పుడూ మహిళలే ఎక్కువగా ఉండేవారు. చాలా వరకు పురుషుల కంటే మహిళలే బాగా తెలివైనవారు. పురుషులకు తొందరపాటు ఉంటుంది. పనికిరాని విషయాల్లో గుడ్డిగా వ్యవహరిస్తుంటారు. కానీ మహిళలు దీర్ఘకాలిక దృక్పథంతో ఆలోచిస్తారు. వారు నేరుగా అధికారాన్ని ప్రదర్శించకుండా, పరోక్ష పద్ధతుల్లో అధికారాన్ని ఉపయోగిస్తారు. అది చాలా ప్రభావవంతంగా ఉంటుంది."- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతమీరు ఎదగడానికే జన్మించారు!మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా లింగ సమానత్వంపై తనదైన రీతిలో స్పందించారు. 'బీఆర్? అంబేద్కర్ చెప్పినట్లు మహిళలు బాధపడడానికి కాదు, ఎదగడానికి జన్మించారు' అని ఎక్స్? వేదికగా పేర్కొన్నారు."మహిళలు కేవలం అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాదు. వారు అభివృద్ధి చోదక శక్తులు. తమ విజ్ఞత, కరుణ, పట్టుదలతో సమాజాలను మరింత బలోపేతం చేస్తారు. బలమైన దేశాలను నిర్మిస్తారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా మహిళల ధైర్యం, నాయకత్వం, సహకారాన్ని మేము కొనియాడుతున్నాం. సమానత్వం అనేది కేవలం ఆకాం క్షగా కాకుండా, ప్రతి మహిళకు జీవన వాస్తవంగా మారినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది."- మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడుప్రియాంక గాంధీ విషెస్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కూడా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. "ఈ మహిళా దినోత్సవం సందర్భంగా, ప్రతి మహిళ తన శక్తిని, హక్కులను, భవిష్యత్తును తీర్చిదిద్దుకోలిగే తన సామర్థ్యాన్ని గుర్తించాలి. మీ ఉనికి, మీ స్వరం, మీ కలలు ముఖ్యం" అని ఎక్స్?లో తన సందేశాన్ని ఇచ్చారు.

## బ్లూ బుక్' నిబంధనలు పాటించలేదు- వివరణ ఇవ్వండి'- బంగాల్ సర్కార్‌కు కేంద్రం లేఖ

**బంగాల్ :** బంగాల్‌లో రాష్ట్రపతి పర్యటన సందర్భంగా జరిగిన ప్రోటోకాల్ లోపాలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పర్యటనలో లోపాలను కేంద్రం సీరియస్‌గా తీసుకుంది. ఏర్పాట్లపై వివాదం నెలకొనడంతో కేంద్ర ప్రభుత్వం బంగాల్ ప్రభుత్వాన్ని వివరణ కోరింది. ఈ మేరకు ఆదివారం సాయంత్రం 5 గంటలలోగా సమాధానం ఇవ్వాలని కేంద్ర హోం శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపింది.బంగాల్ ముఖ్య కార్యదర్శికి కేంద్ర హోంశాఖ కార్యదర్శి రాసిన లేఖలో రాష్ట్రపతి ముర్ము పర్య టన సమయంలో భద్రత, ప్రోటోకాల్, వేదిక ఏర్పాట్లు, మార్గ ఏర్పాట్లలో జరిగిన ఉల్లంఘనలపై పూర్తి వివరణ కోరారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, వారి కుటుంబ సభ్యుల భద్రతకు సంబంధించిన నియమాలు వివరించే గోప్య పత్రం అయిన బ్లూ బుక్ నిబంధనలు పాటించలేదని కేంద్రం అభిప్రాయపడింది.రాష్ట్రపతి అసంతృప్తిసిలిగుడి సమీపంలోని బాగ్‌డోగ్రా విమానాశ్రయం వద్ద శనివారం జరిగిన గిరిజన సమాజ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము పాల్గొన్నారు. అయితే ఆ కార్యక్రమానికి తక్కువ సంఖ్యలో ప్రజలు హాజరుకావడం, ఏర్పాట్లు సరిగా లేకపోవడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా కార్యక్రమం వేదికను ముందుగా నిర్ణయించిన బిధన్నగర్ నుంచి గోషాయిపుర్ ప్రాంతానికి మార్చడం సరైన నిర్ణయం కాదని ప్రశ్నించారు. "కార్యక్రమం బిధన్నగర్‌లో జరిగి ఉంటే మరింత మంది పాల్గొనేవారు. అక్కడ విస్తారమైన స్థలం ఉంది. కానీ ఎందుకు అక్కడ అనుమతి ఇవ్వలేదో నాకు తెలియదు. ఇక్కడికి ప్రజలు రావడం కష్టంగా ఉంది" అని ఆమె వ్యాఖ్యానించారు. అలాగే




తన పర్యటన సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, రాష్ట్ర మంత్రులు ఎవరూ హాజరు కాకపోవడాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. "మమతా బెనర్జీ నా చిన్న చెల్లెల్లాంటివారు. నేను కూడా బంగాల్ కూతురినే. ఆమె ఎందుకు రాలేదో తెలియదు. కానీ అది పెద్ద విషయం కాదు. మీ అందరూ సంతోషంగా ఉండాలి" అని రాష్ట్రపతి అన్నారు.ప్రోటోకాల్ ఉల్లంఘనలపై ప్రశ్నలు కేంద్రానికి అందిన సమాచారం ప్రకారం రాష్ట్రపతి బంగాల్?కు చేరుకున్న సమయంలో ముఖ్యమంత్రి, ముఖ్య కార్యదర్శి, డీజీపీ వంటి ఉన్నతాధికారులు విమానాశ్రయంలో లేరు. ఇది బ్లూ బుక్ ప్రోటోకాల్‌కు విరుద్ధమని కేంద్రం పేర్కొంది. విమానాశ్రయంలో రాష్ట్ర పతిని స్వాగతించడానికి కేవలం సిలిగుడి మేయర్ గౌతమ్ దేవ్ మాత్రమే హాజరయ్యారని అధికారులు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రపతి కోసం ఏర్పాటు చేసిన వాష్‌రూమ్‌లో నీరు లేకపోవడం కూడా ప్రోటోకాల్ లోపంగా పేర్కొంటూ వివరణ కోరారు. రాష్ట్రపతి ప్రయాణించిన మార్గంలో చెత్త కనిపించిందని కూడా కేంద్రం గమనించింది. ఈ ఘటనకు సంబంధించి డార్జిలింగ్ జిల్లా కలెక్టర్, సిలిగురి పోలీస్ కమిషనర్, అదనపు జిల్లా కలెక్టర్?పై ఏ చర్యలు తీసుకున్నారో వివరించాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.రాజకీయ ప్రతిస్పందనలుఈ ఘటన రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ స్పందిస్తూ కేంద్రాన్ని విమర్శించారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఆయన చేసిన పోస్టులో బంగాల్‌పై మొత్తం వ్యవస్థ ఒత్తిడి తెస్తోందని వ్యాఖ్యానించారు. "రాష్ట్ర ప్రజలు ఒకవైపు, బీజేపీ, ఈసీఐ, ఈడీ, ఐటీ, సీబీఐ, ఎన్ఐఏ, గవర్నర్, కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి, ఇతర సంస్థలు మరో వైపు నిలిచాయి. ఇలాంటి పరిస్థితుల్లో కూడా బంగాల్? మరింత బలంగా నిలబడుతుంది" అని ఆయన పేర్కొన్నారు.మాయావతి స్పందనఈ ఘటనపై బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి కూడా స్పందించారు. రాష్ట్రపతి పదవికి గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు. రాజ్యాంగంలోని ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రపతి పదవిని గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "రాష్ట్ర పతి పదవికి సంబంధించిన ప్రోటోకాల్‌ను ప్రతి ఒక్కరూ పాటించాలి. ఈ పదవిని రాజకీయంగా ఉపయోగించడం సరికాదు" అని ఆమె సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. రాష్ట్రపతి ముర్ము మహిళ మాత్రమే కాకుండా గిరిజన సమాజానికి చెందినవారు కావడం కూడా గమనించాల్సిన విషయం అని చెప్పారు.

## అతడెవరో కూడా తెలియదు, ఆ హెచ్చరికలను లెక్కచేయను



**అమెరికా :** ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి అలీ లారిజానీ తాజాగా ఇచ్చిన వార్నింగ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. అలీ ఎవరో కూడా తనకు తెలియదని అన్నారు. ఆ హెచ్చరికలను పట్టించుకోనని స్పష్టం చేశారు. ఒక టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ కామెంట్స్ చేశారు. సుప్రీం లీడర్ ఖమేనీ మృతికి కారణమైన ట్రంప్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని అలీ లారిజానీ హెచ్చరించిన విషయం తెలిసిందే. 'అతను మాట్లాడేదేంటో నాకు అర్థం కావట్లేదు. అసలు అతను ఎవరు? అతని వార్నింగ్స్‌ను నేను లెక్క చేయను' అని అన్నారు. బేషరతుగా ఇరాన్ లొంగిపోయే వరకూ దాడులు కొనసాగుతాయని మరోసారి స్పష్టం చేశారు.ఇరాన్ జాతీయ భద్రతా మండలి నేత అలీ లారిజానీ గతంలో ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్స్‌లో కూడా పనిచేశారు. ఇటీవల ఆయన ట్రంప్‌నకు ఎక్స్ వేదికగా హెచ్చరికలు చేశారు. 'ట్రంప్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన చేసిన పనికి మూల్యం చెల్లించుకోక తప్పదు. మా లీడర్ మృతికి ఆయనే కారణం. మా ప్రజల్లో సుమారు 1000 మంది అమెరికా దాడుల్లో నేలకొరిగారు. ఇది సామాన్యమైన విషయం కాదు' అని అన్నారు.అమెరికా, ఇజ్రాయెల్‌లు కలిసి ఇరాన్‌ను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నాయని అలీ లారిజానీ ఆరోపించారు. మౌలికస్థాయిలో ఇరాన్ పతనం కోసం ప్రయత్నిస్తున్నాయని అన్నారు. వెనెజువెలా వలెనే ఇరాన్ విషయం త్వరగా ముగిసిపోతుందని అమెరికా అనుకున్నప్పటికీ అలా జరగలేదని చెప్పారు. పశ్చిమాసియా, ఇరాన్ నేపథ్యం గురించి అమెరికన్లు అర్థం చేసుకోలేకపోయారని అన్నారు. ఇక ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య పరస్పర దాడులు కొనసాగుతున్నాయి. ఇరాన్‌కు మరిన్ని సర్‌ప్రైజ్‌లు ఇవ్వబోతున్నామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహూ తాజాగా హెచ్చరించారు.

## ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకున్న అసెంబ్లీ.



**ఇజ్రాయెల్:** అమెరికా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలి ఖమేనీ మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆయన మరణించినప్పటి నుంచి కొత్త నేతను ఎన్నుకునేందుకు అక్కడి ప్రభుత్వంలోని అగ్ర నేతలు ప్రయత్నిస్తున్నారు. అయితే, తాజాగా ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నిక కోసం ఇరాన్‌లోని అతిపెద్ద పాలక వ్యవస్థ అయిన అసెంబ్లీ సమావేశమైంది. మత గురువులు ఈ అసెంబ్లీలో నిపుణులుగా ఉంటారు.మొత్తం 88 మందికి సభ్యత్వం ఉంటుంది. వీరంతా కలిసి ఆదివారం ఇరాన్ సుప్రీం లీడర్‌ను ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. కానీ, దీనిపై అధికారిక ప్రకటన రావడానికి ఇంకా సమయం పట్టవచ్చు. కారణం.. కొన్ని నిబంధనలే. అన్ని నిబంధనలు, మార్గదర్శకాల్ని అనుసరించి మాత్రమే కొత్త సుప్రీం లీడర్ పేరును ప్రకటించాల్సి ఉంటుంది. ఇందుకోసం 88 మంది సభ్యులు వ్యక్తిగతంగా అసెంబ్లీకి రావాలి.భద్రతా కారణాల రీత్యా అందరూ ఒకేచోటుకు రావడం వీలుకాదని, దీనివల్ల శత్రువులకు అవకాశం ఇచ్చినట్లవుతుందని కొందరి వాదన. ఈ విషయంలో వారిలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందుకోసం కొత్త నేతను ఎన్నుకున్నప్పటికీ పేరును మాత్రం అధికారికంగా ప్రకటించడం లేదు.

## స్కూల్ హాస్టల్‌లో దారుణం నిద్రిస్తున్న విద్యార్థులపై రాడ్డు, కత్తితో దాడి.

**కర్ణాటక :** కర్ణాటక లో దారుణం చోటుచేసుకుంది. ప్రైవేట్ స్కూలు హాస్టల్‌లో 9వ తరగతి విద్యార్థి ఘాతుకానికి ఒడిగట్టాడు. నిద్రిస్తున్న విద్యార్థులపై రాడ్డు, కత్తితో దాడి చేశాడు. అడ్డు వచ్చిన వార్డెన్‌పై కూడా దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోగా.. ఏడుగురు విద్యార్థులు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. బళ్లారిలోని ఓ ప్రైవేట్ స్కూలు హాస్టల్‌లో నిద్రిస్తున్న విద్యార్థులపై 9వ తరగతి విద్యార్థి రాడ్డు, కత్తితో దాడి చేశాడు.అడ్డు వచ్చిన హాస్టల్ వార్డెన్‌పై కూడా దాడి చేశాడు. దాడి తర్వాత అక్కడినుంచి తప్పించుకుని పారిపోయాడు. ఈ దాడిలో ఓ బాలుడు చనిపోగా.. 7 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని బళ్లారిలోని విమ్స్ ఆస్పత్రికి



తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు ఒక్కడే ఇంత మందిపై ఎలా దాడి చేశాడు? ఎవరైనా అతడికి సాయం చేశారా? అన్న కోణాల్లో విచారణ చేస్తున్నారు.నిందితుడికి మానసిక రోగాలు ఏవైనా ఉన్నాయా? లేక డ్రగ్స్ మత్తులో తోటి విద్యార్థులపై ఇలా దాడి చేశాడా? అన్న కోణాలలో కూడా విచారణ సాగిస్తున్నారు. దాడికి దారి తీసిన కారణాల కోసం అన్వేషిస్తున్నారు. దాడిలో మృతి చెందిన బాలుడిని కర్నూలుకు చెందిన విద్యార్థిగా గుర్తించారు. బాలుడి తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారి నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయాడని ఆరోపిస్తున్నారు. నిందితుడికి కత్తి ఎక్కడినుంచి వచ్చిందని ప్రశ్నిస్తున్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట


హైదరాబాద్, మార్చి 08: నేర్పు.. ఓర్పు.. విజయం.. మహిళల సొంతమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలగా పని చేస్తూ మహిళలు విజయాలు సాధిస్తున్నారన్నారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని కుమరం భీం ఆదివాసి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సీతక్క ప్రారంభించారు. అందులో భాగంగా తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా స్వయం సహాయక సంఘం సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలను ఈ సందర్భంగా వారు ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సర్ఫ్ కుటుంబ సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామన్నారు. మనకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతోపాటు వైద్య ఆరోగ్యశాఖకు ఆమె ధన్యవాదాలు చెప్పారు. మహిళకంటూ ఒకరోజు ఉండాలని ఐక్యరాజ్యసమితి 1975లో గుర్తించిందని గుర్తు చేశారు. ఇంతకు ముందు ఒక సోషలిస్టు జర్మనీ నాయకురాలు క్లారా జెట్కిన్ మహిళల సమస్యల మీద పోరాటాలు చేశారని వివరించారు. కర్మాగారాల్లో మహిళలకు వేతనాలు స్వల్పంగా ఉండేవన్నారు. కనీసం ఓటు హక్కు కూడా మహిళలకు సైతం లేదని చెప్పారు. కానీ మహిళలు పోరాటాలు చేసి తమ హక్కును సాధించుకున్నారని వివరించారు. అవకాశం ఇస్తే అంతరిక్షంలోకి వెళ్తారని మహిళలు నిరూపించార



న్నారు. కుటుంబాలు, పంట పొలాల నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రాణిస్తున్నారని పేర్కొన్నారు. పంట పొలాల్లో 80 శాతం పని మహిళలే చేస్తారని గుర్తు చేశారు.ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో పని చేస్తున్నామన్నారు. వినూత్న వ్యాపారాలతో ఆర్థికంగా ఎదుగుతున్న మహిళా సంఘాలను ఈ రోజు సన్మానించుకున్నామని చెప్పారు. వారు తెలంగాణ మహిళా సమాజానికి ఆదర్శప్రాయులని తెలిపారు. మహిళలు అందరి గురించి ఆలోచిస్తారు.. కానీ తమ గురించి ఆలోచించే సమయం వారికి దొరకదన్నారు. అందుకే మహిళలకు ఆరోగ్యంగా పని చేసే శక్తి ఉండేందుకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకు ఆడ పిల్లలు ఉన్నారని గుర్తు చేశారు. అందుకే వారికి ఆడవారి ఇబ్బందులు తెలుసునన్నారు. కాబట్టి మనకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తున్నామని పేర్కొన్నారు.మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. లోన్ బీమాతోపాటు ప్రమాద బీమాతో వారికి భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా లోన్‌లు ఇప్పించి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. హైటెక్ సిటీలో రూ. వందల కోట్ల విలువైన మార్కెట్‌ను మహిళా సంఘాలకు అప్పగించామని గుర్తు చేశారు. సర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ నాయకత్వంలో మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదుగుతున్నాయని వివరించారు.ఇప్ప పువ్వు లడ్డూలు మొదలుకొని రైస్ మిల్లుల నిర్వహణ వరకు, ఆర్టీసీ అద్దె బస్సులు, సోలార్ ప్లాంట్లకు మహిళలు ఓనర్లు అవుతున్నారని మంత్రి సీతక్క సంతోషం వ్యక్తం చేశారు. బస్ స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో శిశువులకు పాలిచ్చే గదుల ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందుకు సంబంధించిన గదుల నమూనాను మంత్రులు సీతక్క, దామోదర ప్రారంభించారు. గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం ముందస్తుగానే కౌమార బాలికలకు హెచ్‌పీవీ టీకా కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండారు శోభారాణితోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బమ్రుక్ ఉద్దౌలా చెరువును ప్రారంభించనున్న సీఎం రేవంత్

హైదరాబాద్, మార్చి 08: బతుకమ్మ కుంటను పునరుద్ధరించి అందరి ప్రశంసలు పొందిన తెలంగాణ ప్రభుత్వం మరో చెరువుకు జీవం పోసింది. ఓల్డ్ సిటీలోని బమ్రుక్ ఉద్దౌలా చెరువును( మార్చి 08) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. రాత్రి 7:30 గంటలకు ఈ చెరువును సీఎం ప్రారంభించనున్నారు.ఈ చెరువు ఓల్డ్ సిటీకి తలమానికంగా ఉంది. అలానే 450 ఏళ్ల చరిత్రను కలిగి ఉంది. ఈ చెరువును రూ.9 కోట్లతో పూర్తి



చేశారు. 30 ఎకరాల విస్తీర్ణంలో బమ్రుక్ ఉద్దౌలా చెరువును తెలంగాణ అభివృద్ధి చేసింది. చెరువు చుట్టూ ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లు సహా కీలక నిర్మాణాలు చెపట్టింది. ఈ చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, లైటింగ్, పిల్లల ప్లే ఏరియాలు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు. అలానే ఈ ప్రాంతంలో భద్రత కోసం ఏర్పాటు చేస్తున్న సీసీటీవీ కెమెరాల ద్వారా హైడ్రా() ప్రధాన కార్యాలయం నుంచి నిరంతరం మానిటరింగ్ జరుగనుంది.1770లో నిజాం ప్రధాని నవాబ్ రుక్న్ ఉద్దౌలా ఈ చెరువును నిర్మించారు. అప్పట్లో ఈ చెరువు 100 ఎకరాలకు పైగా విస్తరించి ఉండేది. ఈ చెరువులోని నీటిని ఒకప్పుడు సుగంధ ద్రవ్యాల తయారీకి ఉపయోగించేవారని స్థానికులు చెబుతున్నారు. గడిచిన 50 ఏళ్లలో ఆక్రమణలతో ఈ చెరువు రూపు రేఖలు కోల్పోయింది. ఈ చెరువు కబ్జాకు గురై.. భారీగా నిర్మాణాలు.. కొత్తగా కాలనీలు వెలిశాయి. రెండేళ్ల క్రితం హైడ్రా ఈ చెరువు ప్రాంతంలో ఆక్రమణలు తొలగించి సుందరీకరణ పనులు ప్రారంభించింది.

# సీఎం పర్యటననకు నిరసన సెగ తప్పదు : బీఆర్ఎస్ నాయకుడి హెచ్చరిక




హైదరాబాద్ : చెరువుల ఆక్రమణ పేరుతో కూకట్‌పల్లి లో పేదల ఇండ్లను కూల్చి వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బాధితులకు నష్టపరిహరం చెల్లించకపోతే ముఖ్యమంత్రి నల్లచెరువు ప్రారంభాన్ని అడ్డుకుంటామని బీఆర్ఎస్ నాయకుడు పాటిమీది జగన్ హెచ్చరించారు.ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వందలాదిమంది కూకట్‌పల్లి గ్రామస్తుల భూములను నోటీసులు ఇవ్వకుండా స్వాధీనం చేసుకొని నష్టపరిహారం ఇస్తామని నమ్మబలికి హైడ్రా రంగనాథ్ మోసం చేశారని ఆరోపించారు. వెంటనే కంపెన్సేషన్ టీడీఆర్ సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారుప్రభుత్వ అనాలోచిత చర్య వల్ల కూకట్‌పల్లికి చెందిన 52 సంవత్సరాల బుచ్చమ్మ అనే మహిళ ఆత్మహత్య చేసుకుందని బుచ్చమ్మ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 80శాతం నల్లచెరువు అభివృద్ధి జరిగిందని వెల్లడించారు. వాకింగ్ ట్రాక్, గ్రీన్ బెల్ట్, ఓపెన్ ఎయిర్ జిమ్, పార్క్ నిర్మాణం , ఆటస్థలం నిర్మాణాలు జరిగాయని అన్నారు. కొన్ని మెరుగులు దిద్ది పూర్తి అభివృద్ధి అంతా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ఊదరగొడుతున్నారని పేర్కొన్నారు.దుర్గం చెరువు, మల్కం చెరువు, ఐడీఎల్ లేక్ ఫ్రంట్ లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు బీఆర్ఎస్ హయాంలో చేసినప్పుడు ఒక్క ఇల్లు కూల్చలేదని, ఎవరి భూములు లాక్కోలేదని ఆయన వెల్లడించారు.

# తెలంగాణలో విద్యుత్ ఛార్జీల పెంపు.. కీలక వివరాలు వెల్లడించిన ఈఆర్‌సీ

హైదరాబాద్ :విద్యుత్ ఛార్జీల పెంపు పై జరుగుతున్న ప్రచారంపై తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్సీ) క్లారిటీ ఇచ్చింది. ఈ ఛార్జీల పెంపు ఊహాగాలను కొట్టిపారేసిన ఈఆర్సీ.. ఈసారి ఎలా ంటి విద్యుత్ ఛార్జీల పెంపును తాము ప్రతిపాదించలేదని తేల్చి చెప్పింది. 2026-27 ఆర్థిక ఏడాదికి సంబంధించి ఎలాంటి విద్యుత్ ఛార్జీల పెంపు గానీ.. టైమ్ ఆఫ్ ద డే ఛార్జీల పెంపు గానీ ఉండదని అధికారికంగా ఈఆర్సీ ప్రకటన విడుదల చేసి ంది. ఈ క్రమంలోనే వచ్చే ఏడాదికి సుమారు రూ.50,242 కోట్ల ఆదాయం అవసరం అవుతుందని ఈఆర్సీ అంచనా వేసింది. ప్రస్తుత విద్యుత్ ఛార్జీల ద్వారా రూ.40,659 కోట్లు మాత్రమే ఆదాయం వస్తుందని వివరించింది.ఈ నేపథ్యంలోనే దాదాపు రూ.9,583 కోట్ల రెవెన్యూ లోటు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని అంచనాలు వేసింది. అయితే ఈ రెవెన్యూ లోటును భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా మద్దతు కల్పించాలని తాము భావిస్తున్నట్లు తెలంగాణ ఈఆర్సీ తెలిపింది. విద్యుత్ ఉత్ప త్తి సంస్థలకు ప్రభుత్వం చెల్లించాల్సిన వ్యయాలు భారీగా పెరిగి పోయినప్పటికీ.. ఆ భారాన్ని వినియోగదారులపై పడకుండా ఈ లోటును ప్రభుత్వం భరించనుందని స్పష్టం అవుతోంది.

ఇక తెలంగాణలో విద్యుత్ డిమాండ్ , వినియోగదారుల సంఖ్య భారీగా పెరుగుతోంది. మరీ ముఖ్యంగా ఎస్‌పీడీసీఎల్ పరిధిలో



గతేడాదితో పోలిస్తే సుమారు 12 లక్షల మంది కొత్త వినియోగదారులు చేరినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం మొత్తం కనెక్టెడ్ లోడ్ 35,175 వీఏ (మెగావోల్ట్ ఆంపియర్స్‌కు) చేరుకుందని.. అదే సమయంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 20,975 మెగావాట్లకు చేరుకునే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు.. విద్యుత్ వినియోగం పరంగా చూస్తే తెలంగాణలో 31 శాతంతో పారిశ్రామిక రంగం అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత 23 శాతంతో గృహ రంగం రెండో స్థానంలో.. వ్యవసాయ రంగం 21 శాతం రోజురోజుకూ పెరిగిపోతున్నప్పటికీ.. నిరంతరంగా ఎలాంటి అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు సరఫరా చేసేందుకు తాము రెడీగా ఉన్నట్లు విద్యుత్ అధికారులు భరోసా ఇచ్చారు. మరోవైపు.. డిస్కంల పనితీరులో కూడా గణనీయమైన పురోగతి కనిపిస్తోందని తెలుస్తోంది. విద్యుత్ పంపిణీ, సరఫరా నష్టాలను 9.60 శాతం నుంచి 8.04 శాతానికి తగ్గించడంలో ఘన విజయం సాధించారు. అదే సమయంలో విద్యుత్ కొనుగోలు వ్యయం కూడా ఒకప్పుడు యూనిట్‌కు రూ.6.35 ఉండగా.. ఇప్పుడు దాన్ని రూ.5.54కు తగ్గించడం గమనార్హం. మరోవైపు.. తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ గృహజ్యోతి పథకం .. రాష్ట్ర విద్యుత్ వినియోగదారులకు ఒక గొప్ప వరంగా మారింది. ఎస్‌పీడీసీఎల్ పరిధిలో 30 శాతం గృహ విద్యుత్ వినియోగదారులు ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి విద్యుత్ శాఖ 5.44 కోట్ల జీరో బిల్లులను జారీ చేసింది. వీటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూ.1930.66 కోట్ల సబ్సిడీని విడుదల చేసినట్లు తెలిపింది. ఇక ఈ గృహజ్యోతి పథకం కారణంగా రాష్ట్రంలో విద్యుత్ చౌర్యం కూడా భారీగా తగ్గినట్లు అధికారులు తెలిపారు.

# తెలంగాణలో బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు.. రాంచందర్ రావు కీలక వ్యాఖ్యలు


హైదరాబాద్ :బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి పరిస్థితుల్లో పొత్తు పెట్టుకునే ప్రసక్తి లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ త రామచందర్ రావు తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గద్దె దింపాలంటే.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు కలిసి పోటీ చేస్తాయని వస్తున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండిం చారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పొతులపై వస్తున్న ప్రచా రాన్ని రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మరని స్పష్టం చేశారు. అదే సమ యంలో ప్రస్తుతం మిడిల్ ఈస్ట్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థిత ులపై స్పందించిన టీబీజేపీ చీఫ్.. భారత్‌లో చమురు కొరత రాదని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పలువురు బీఆర్ఎస్ నేతలను కమలం కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన రాంచందర్ రావు .. ఆస‌క్తికర వ్యాఖ్యలు చేరారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రజలు బీఆ రఎస్, కాంగ్రెస్ పార్టీలకు అధికారాన్ని కట్టబెట్టారని పేర్కొన్నారు. కానీ ఈసారి బీజేపీకి అవకాశం ఇచ్చేందుకు రెడీగా ఉన్నారని తెలిపారు. గతంలో తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ పార్టీ అయినా. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అయినా.. తెలంగాణ రాష్ట్రాన్ని, హైదరాబాద్ నగరాన్ని ఎంఐఎం పార్టీకి ధారాదత్తం చేస్తున్నాయని



తీవ్ర విమర్శలు గుప్పించారు.ఇక ప్రస తం ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కలిసి సంయుక్తంగా చేస్తున్న యుద్ధం విషయంలో కాంగ్రెస్ పార్టీ అసత్యాలు చెబుతూ.. దేశంలో ఒక భయంకరమైన వాతావరణాన్ని సృష్టిస్తోందని రాంచందర్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని విమర్శించారు. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో తలెత్తిన యుద్ధం కారణంగా.. మన దేశంలో ఎలాంటి చమురు సమస్యలు తలెత్తవని.. భారత్‌కు సరిపడినన్ని చమురు నిల్వలు ఉన్నాయని తేల్చి చెప్పారు.2014 కంటే ముందు భారత్ కేవలం 16 దేశాల నుంచి మాత్రమే ముడి చమురును కొనుగోలు చేసేదని చెప్పిన రాంచందర్ రావు.. కానీ 2014లో బీజేపీ ప్రభుత్వం, నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయనే ముందే గ్రహించి.. 47 దేశాల నుంచి చమురు కొనుగోళ్లు చేస్తోందని పేర్కొన్నారు. ఈ దేశాల్లో రష్యా కూడా ఉందని తెలిపారు. అందుకే ఇప్పుడు ఇరాన్‌లో యుద్ధం ఉన్నప్పటికీ మన దేశంలో చమురు కొరత వచ్చే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు2005లో అప్పటి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ సర్కార్ ఇరాన్‌కు వ్యతిరేకంగా ఐఏఈఏలో ఓటు వేసిన విషయాన్ని గుర్తు చేసిన రాంచందర్ రావు.. ఆ కారణంగానే ఇరాన్ మన దేశానికి క్రూడాయిల్ నిలిపి వేసినట్లు తెలిపారు. ఇది అందరికీ తెలిసిన విషయమని.. ఆన్ రికార్డ్ అని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు వీళ్లే మళ్లీ ఇరాన్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నారని తీవ్రంగా విమర్శలు గుప్పించారు.

# తెలంగాణ రైతులకు తీపి కబురు.. ఇక నేరుగా అకౌంట్లలోకి డబ్బులు

హైదరాబాద్ : తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం, రైతులకు ఆర్థిక వెసులుబాటు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు తీపి కబురు చెబుతూ వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి సంబంధించిన సబ్సిడీ నిధులను నేరుగా లబ్ధిదారులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకే జమ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. శనివారం సచివాలయంలో వానాకాలం సీజన్ సన్నద్ధతపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు.ఇక నుంచి వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీ నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి బదిలీ చేస్తామని స్పష్టం చేశారు. యాంత్రీకరణ పథకంలో ఎంపిక చేసిన యంత్ర పరికరాలకు ఇప్పటి వరకు రైతులు వాటా చెల్లించిన అనంతరం ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ నిధులను కంపెనీలకు విడుదల చేస్తోందని చెప్పారు. ఏప్రిల్ నుంచి రాయితీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. రైతు వేదికలలో సౌరవిద్యుత్ ప్యానెళ్ల ఏర్పాటుకు నిర్ణయించామని స్పష్టం చేశారు. రానున్న వ్యవసాయ సీజన్‌లో రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఈ మేరకు పంట సాగు కోసం 11.50 లక్షల టన్నుల యూరియా కేటాయించాలని కేంద్రాన్ని కోరామన్నారు. సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని ఈ సందర్భంగా అధికారులను తుమ్మల ఆదేశించారు.రాగి పంట వ్యర్థాలతో ప్యాకింగ్ ఉత్పత్తులురాగి పంట నుంచి వచ్చే వ్యర్థాలతో ప్యాకింగ్ ప్రొడక్ట్స్ తయారు చేసే టెక్నాలజీని హైదరాబాద్ లోని భారతీయ రసాయన సాంకేతికత పరిశోధన సైంటిస్టులు అభివృద్ధి చేశారు. పంట పండించాక మిగిలిపోయే రాగి కంకులు, పొట్టు, కాండం, ఆకులను సాధారణంగా రైతులు పారవేస్తుంటారు. ఈ వ్యర్థాల్లోని ప్రతి భాగాన్ని విడదీసి వాటి నుంచి ఆల్ఫా సెల్యులోజ్, నానో క్రిస్టలైన్ సెల్యులోజ్ మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్‌లను పరిశోధకులు వెలికితీశారు. ఇందులో నానో సెల్యులోజ్ 55 శాతం స్ఫటికత కలిగి ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇది మెరుగైన బలాన్ని, నాణ్యతను సూచిస్తుందని చెబుతున్నారు. నానో సెల్యులోజ్‌ను ప్యాకేజింగ్ పరిశ్రమలో ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చునని తెలిపారు. మెడిసిన్ తయారీలో, వాహన రంగంలో బయో మెటీరియల్స్‌గానూ ఉపయోగించవచ్చునని చెప్పారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతపై మంత్రి కీలక ప్రకటన

హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తు న్న సంగతి తెలిసిందే. ఈ పథకం కింద పేదల ఇంటి నిర్మా ణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. ఇప్పటికే కొం దరు లబ్ధిదారులు గృహప్రవేశాలు చేయగా.. మరికొన్ని ఇళ్లు నిర్మా ణ దశలో ఉన్నాయి. ఈ నెలాఖరులోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు చేస్తామని తాజాగా.. రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలో గృహ ప్రవేశాలకు అనుకూలమైన తేదీని ప్రకటిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 3.60 లక్షల ఇళ్లను మం జూరు చేశామని తెలిపారు. ఈ ఇళ్లన్నింటికీ గ్రౌండింగ్ కూడా పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. శనివారం సెక్రటేరియట్‌లో 'ప్రజా పాలన-ప్రగతి నివేదిక'లో భాగంగా 99 రోజుల్లో చేపట్టాల్సిన కార్యచరణపై జిల్లా హౌసింగ్ పీడీలతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కార్య క్రమాన్ని అత్యంత



ప్రాధాన్యంతో చేపట్టాలని ఆదేశాలు జారీ చేశా రు. తెలంగాణ వ్యాప్తంగా మంజూరు చేసిన ఇళ్లలో ఇప్పటి వరకు 20 శాతం కూడా గ్రౌండింగ్ పనులు పూర్తికాలేదని అన్నారు. ఇలాంటి ఇళ్లకు లబ్ధిదారుల సమ్మతి తీసుకుని స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీల సహకారంతో మార్చి 31లోపు యుద్ధ ప్రాతిపదికన గ్రౌండింగ్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణానికి దగ్గరగా ఉన్న ఇళ్లను జూన్ చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్‌లో రెండో దశ ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అప్పటిలోగా మొదటి దశ ఇందిరమ్మ ఇళ్లు కొలిక్కి రావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇళ్ల నిర్మాణంలో పెరిగిన సామగ్రి ధరల ప్రభావం పడకుండా ధరల నియంత్రణ కమిటీలు చురుగ్గా పని చేయాలన్నారు.అవసరమైతే జిల్లా కలెక్టర్లతో కలిసి సమీక్షించి ధరల పెరుగుదలలో సమస్య ఉంటే పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఒకటి లేదా రెండు సార్లు చెల్లింపులు చేసిన తర్వాత వివిధ వారికి కూడా పూర్తిగా బిల్లులు చెల్లించాలన్నారు. ప్రస్తుతం నిర్మా లబ్ధిదారుల ఎంపికను సైతం మార్చి 31లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్థలం లేని పేద కుటుంబాలకు అధికారులను ఆదేశించారు. ఇక హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న 5 వేల రిజిస్ట్రేషన్లను పూర్తిచేస్తామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. హౌసింగ్ బోర్డు రూపొం దించిన హౌసింగ్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి.. 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# క్యాతనపల్లి చైర్మన్ ఎన్నిక జరగకుండా మంత్రి వివేక్ కుట్రలు చేస్తున్నారు

క్యాతనపల్లి :మున్సిపాలిటీలో బీఆర్ఎస్ -- సీపీఐ కూటమికి మెజార్టీ స్థానాలున్నా ఎన్నికలు జరకుండా కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ మండిపడ్డారు. గత నెల 16, 17వ తేదీల్లో చైర్మన్ ఎన్నికల వాయిదా వేసేలా మంత్రి వివేక్ కుట్రలు పన్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు మాపై రాళ్ల దాడులు చేసినా ఉల్టా మాపైనే అక్రమ కేసులు పెట్టారని అన్నారు. మమ్మల్ని జైలుకు పంపించి కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షాసానందం పొందిందని పేర్కొన్నారు.బెయిల్ వచ్చినా ప్రభుత్వ పెద్దల అండగా పోలీసులు వేధింపులకు గురిచేస్తున్నారని బాల్క సుమన్ ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పును గౌరవిస్తూ రామకృష్ణాపురం పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యామని తెలిపారు. మంత్రి వివేక్ చెన్నూరు నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు మూడు వారాల్లోపు క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని అన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నారాయణఖే డివిజన్ రిపోర్టర్, పెద్ద శంకరంపేట్** పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఆదివారం 2010 - 11 సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ప్రధానాచార్యులు బి వీరప్ప.విభాగ్ సెక్షని ప్రముఖ వెంకటరామిరెడ్డి.ప్రధానాచార్యులు లక్ష్మీనారాయణ పూర్వాచార్యులు పూలమాలలు సార్లు వాళ్ళతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు దాదిగారి గంగాధర్ క్రాంతి లాల్. ఉపాధ్యక్షులు జంగం రాఘవులు ఆచార్య బృందం జైహింద్ రెడ్డి శ్రీనివాస్ పూర్వ ఆచార్యులు పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల రక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి-సర్పంచ్ పిల్లి బాబు

**కోహెడ(సిద్దిపేట జిల్లా)మర్చి 08:**సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని గుండారెడ్డిపల్లిలో ఆదివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ అధికారులకు, మహిళ వార్డు సభ్యులకు,మరియు రిటైర్డ్ ఎచ్ఎం లకు,మహిళ గ్రామ పంచాయతీ సిబ్బంది లకు గ్రామ సర్పంచ్ పిల్లిబాబు ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సర్పంచ్ పిల్లి బాబు తెలిపారు.మహిళలకు వేధింపులు.. పట్టణాలు,కాలేజీలు,పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని..సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.'మనల్ని మనం



సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలి' అని సర్పంచ్ సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుతారి కనుకరాజ్,కార్యదర్శి రాజశేఖర్,ఉపసర్పంచ్ శామకూర సురేందర్ రెడ్డి,వార్డు సభ్యులు కర్తాల నరేందర్ రెడ్డి,కుంభం ఆకాష్,బొమ్మెడ పుష్పలత ,దండవేణి రమ్య, విఓ సుతారి మహేశ్వరి,సిఏ లు బుట్టి లింగం,మంగ రజిత,అంగన్వాడీ టీచర్స్ వంగ ఉమాదేవి,ఓరుగంటి నిర్మల,ఆశవర్కర్ గుడిపాక రేణుక,బిఆరెస్ యూత్ అధ్యక్షులు కొనవేని కిషన్,ఎన్ఆర్ఇజిఎస్ మేట్ గుడిపాక శంకర్,నరాల కోటీశ్వర్,దండవేణి అఖిల్,కుంభం ఇస్తారి,కర్తాల మహేందర్ రెడ్డి,జాలిగం సింగరయ్య,వైద్యుల దుర్గయ్య,మరియు అనంతారం బాలవ్వ మరియు గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్,పెద్ద శంకరంపేట**జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కందుకూర్ రవీందర్. మండల యూత్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గడ్డ మల్లేశం. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రమేష్ లు అది వారం తెలిపారు.. మెదక్ జిల్లా కేంద్రంతో పాటు తూప్రాన్ లోని తాత పావనపల్లిలో గాంధీ విగ్రహణం ధ్వంసం చేశారన్నారు. ప్రభుత్వం విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.. లేనిపక్షంలో ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

# పి డి ఎస్ బియ్యం పట్టివేత డంప్ ?



**రాయికల్ :**
రాయికల్ పట్టణంలోని సి విల్ సప్లయ్ అధికారులు పట్టుకున్నట్లు చెపుతున్నా,వ్యాన్ నింద దాదాపు 150 క్వింటలకు పైగా పిడి ఎస్ బియ్యం న్ని రాయికల్ పట్టణంలోని ఓ రేషన్ డీలర్ సంరక్షణ లో డంప్ చేసినట్లు తెలిసింది

# తడి చెత్త పొడి చెత్త సేకరణ పై అవగాహన-సర్పంచ్ పిల్లి బాబు

**కోహెడ(సిద్దిపేట జిల్లా)మర్చి 08:**సిద్దిపేట జిల్లా కోహెడ మండలం గుండారెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పిల్లి బాబు ఆధ్వర్యంలో గుండారెడ్డిపల్లి గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ పిల్లి బాబు మాట్లాడుతూ..తడి, పొడి చెత్తను వేరువేరుగా నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, కంపోస్ట్ తయారీ మరియు ప్లాస్టిక్ రీసైక్లింగ్ సులభమవుతుంది.పాడైపోయిన ఆహారపదార్థాలు, వంట చేసేటప్పుడు కట్ చేసిన మిగులు వ్యర్థాలు,కుళ్ళి పోయిన కూరగాయలు,పండ్లు లాంటి తడిచెత్త ఒక బుట్టలో,చిత్తు కాగితాలు,పాలప్యాకెట్స్,బాటిల్స్, షాంపూ బాటిల్స్,ఊడ్చిన దుమ్ము లాంటి పొడిచెత్త ఒక బుట్టలో వేరవేరుగా వేస్తూ రోజు వచ్చే గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లో వేయాలని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుతారి కనుకరాజ్,కార్యదర్శి రాజశేఖర్,ఉపసర్పంచ్ శామకూర



సురేందర్ రెడ్డి,వార్డు సభ్యులు కర్తాల నరేందర్ రెడ్డి,కుంభం ఆకాష్,బొమ్మెడ పుష్పలత ,దండవేణి రమ్య, విఓ సుతారి మహేశ్వరి,సిఏ లు బుట్టి లింగం,మంగ రజిత,అంగన్వాడీ టీచర్స్ వంగ ఉమాదేవి,ఓరుగంటి నిర్మల,ఆశవర్కర్ గుడిపాక రేణుక,బిఆరెస్ యూత్ అధ్యక్షులు కొనవేని కిషన్,ఎన్ఆర్ఇజిఎస్ మేట్ గుడిపాక శంకర్,నరాల కోటీశ్వర్,దండవేణి అఖిల్,కుంభం ఇస్తారి,కర్తాల మహేందర్ రెడ్డి,జాలిగం సింగరయ్య,వైద్యుల




దుర్గయ్య,మరియు అనంతారం బాలవ్వ మరియు గ్రామస్తులు ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహిళా దినోత్సవం సందర్బంగా మహిళలను సన్మానించిన గ్రామ సర్పంచ్




**శంకరపట్నం :**ప్రతీ సంవత్సరం మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుపుకుంటారు. మహిళా సాధికారితను తెలియజేసే విధంగా . ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ పూదరి రాజు మొలంగూర్ గ్రామ మహిళా వార్డ్ సబ్యులకు మరియు సి ఎ,అంగన్‌వాడీ,ఆశా వార్కర్స్ కు శాలువాలాతో సన్మానం చేశారు.పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మహిళల్ని ఉద్దేశించి ఈ లోకంలో స్త్రీ లేకపోతే జననం లేదు.స్త్రీ లేకపోతే గమనం లేదు.స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు.స్త్రీలేకపోతే అసలు సృష్టే లేదు.మరి.. మనల్ని కంటిపాపలా కాపాడే 'స్త్రీమూర్తి'ని స్మరించుకోవడం మన అందరి బాధ్యత.తల్లిగా లాలిస్తూ.. చెల్లిగా తోడుంటూ.. భార్యగా బాగోగులు చూస్తూ.. దాసిలా పనిచేస్తూ.. కుటుంబ భారాన్ని మోస్తూ... సర్వం త్యాగం చేస్తుంది మహిళ.అంతటి గొప్ప మహిళకు మనసారా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు ఉప సర్పంచ్,వార్డు సబ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జల్ జీవన్ మిషన్‌పై గ్రామ సభ

## శుద్ధ జలమే ప్రభుత్వం ధ్యేయం





**శంకరపట్నం: మార్చి /08:**శంకరపట్నం మండలం లోని నల్లవెంకయ్యపల్లి గ్రామంలో జల్ జీవన్ మిషన్ కార్యక్రమం గ్రామ సభ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ మెడుదల నాగలక్ష్మి ఐలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామస్తులకు మిషన్ భగీరథ పథకం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించిన వాటర్ ట్యాంక్‌తో పాటు వాటికి సంబంధించిన ఇతర ఆస్తులను అధికారికంగా గ్రామ సర్పంచ్‌కు అప్పగించారు. గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్,ఎస్ఈ కే. రాములు,ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, ఎంపీవో ప్రభాకర్,ఈఈ ఇంట్రా,ఈఈ గ్రిడ్, డీఈఈలు,పలు మండలాలకు చెందిన ఏఈలు,ఉప సర్పంచ్ పొద్దుటూరి కొండాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఇది ఆర్టీవో ఆఫీస్ దందా? లేక షోరూం వారి దందా?

**దిక్కున్న చోట చెప్పుకో.. నర్మదా హోండా షోరూం దౌర్జన్యం!**

**రిజిస్ట్రేషన్ పేరుతో షాద్‌నగర్ RTO బ్రోకర్ల దందా? ఒక్కో బండికి రూ. 700 వసూలు!**

**రూ 700 ఎవరి వాటా ఎంత అన్నది అర్థం కావట్లేదు ఒక్కో షోరూమ్ కు ఒక్కో ఏజెంట్ ఆ ?**

**షాద్ నగర్ :**కొత్త బండి కొన్న సంతోషం ఆ యువకుడికి కొద్దిరోజు కూడా లేకుండా పోయింది . ప్రభుత్వ నిబంధనల ప్రకారం షోరూంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంతా సులభంగా పూర్తి కావాల్సి ఉండగా... ' షాద్ నగర్ నర్మదా హోండా' యాజమాన్యం మాత్రం నిబంధనలను గాలికొదిలేసి రౌడీయిజానికి దిగింది. "రూ. 700 లంచం ఇస్తేనే రిజిస్ట్రేషన్.. లేదంటే దిక్కున్న చోట చెప్పుకో" అంటూ కస్టమర్‌ను బెదిరించడం ఇప్పుడు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.అసలేం జరిగిందంటే..రవితేజ అనే యువకుడు కొద్ది రోజుల క్రితం షాద్ నగర్ నర్మదా హోండా షోరూంలో యాక్టివా 125 వాహనాన్ని కొనుగోలు చేశాడు. కొత్త నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియను షోరూం వారే పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం రవితేజ షోరూంకి వెళ్లగా, అక్కడి సిబ్బంది వ్యవహరించిన తీరు అతడిని విస్మయానికి గురిచేసింది.మేము మీకు పేపర్లు ఇవ్వడం కుదరదు. షాద్‌నగర్ ఆర్టీవో (ఆూ) కార్యాలయం నుండి ప్రతి షోరూంకు ఒక ఏజెంట్‌ను (బ్రోకర్‌ను) అధికారికంగా కేటాయించారు. మీ పేపర్లు వారికే ఇస్తాం. పైగా రిజిస్ట్రేషన్ కావాలంటే కచ్చితంగా రూ. 700 లంచం ఇచ్చుకోవాల్సిందే.. లేదంటే సదరు ఆర్టీవో ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ జరగదు" అంటూ నిర్మొహమాటంగా చెప్పేశారు.
ఇది ఆర్టీవో ఆఫీస్ దందా? లేక షోరూం వారి దందా?





ఇక్కడే అసలు అనుమానాలు మొదలవుతున్నాయి. ఆర్టీవో కార్యాలయం అధికారికంగా ప్రైవేట్ ఏజెంట్లను ఒక్కో షోరూంకి ఒక్కొక్కరిని ఎలా నియమిస్తుంది? ఇది ఎక్కడి విడ్డూరం? లంచం ఇవ్వకపోతే బండి రిజిస్ట్రేషన్ కాదని షోరూం వాళ్లే పబ్లిక్‌గా చెబుతున్నారంటే.. ఈ ముఠా ఎంత బరితెగించిందో అర్థం చేసుకోవచ్చు. దీనిని ప్రశ్నించిన రవితేజపై నర్మదా హోండా యాజమాన్యం చిందులు తొక్కింది. "నీ డాక్యుమెంట్లు నీకు ఇవ్వడం కుదరదు, కొరియర్ చేస్తాం.. ఇక్కడి నుంచి వెళ్ళు, దిక్కున్న చోట చెప్పుకో" అంటూ దురుసుగా ప్రవర్తించారు.
నా వ్యక్తిగత పత్రాలకు భద్రత ఏది? - బాధితుడి ఆవేదన
"అవి నా వ్యక్తిగత డాక్యుమెంట్లు.. నా అనుమతి లేకుండా, ఆర్టీవో ఆఫీస్ నుండి వచ్చారని చెబుతున్న ఏవో ప్రైవేట్ వ్యక్తులకు (ఏజెంట్లకు) వాటిని ఎలా అప్పగిస్తారు? దానికి షోరూం వాళ్ళు ఎలా గ్యారెంటీ తీసుకుంటారు? నా డాక్యుమెంట్లను నా చేతికి ఇవ్వమంటే ఇవ్వకుండా దౌర్జన్యం చేస్తున్నారు" అని బాధితుడు రవితేజ వాపోతున్నాడు. ఒక కస్టమర్ పట్ల హోండా లాంటి బ్రాండ్ పేరు పెట్టుకున్న షోరూం ఇంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం శోచనీయం.
ఉన్నతాధికారులు స్పందించాలి!




ఉన్నతాధికారుల ముందున్న ప్రశ్నలు ఇవే:
నిజంగానే షాద్‌నగర్ ఆర్టీవో అధికారులు షోరూంలకు ప్రైవేట్ ఏజెంట్లను అటాచ్ చేసి కమీషన్లు వసూలు చేస్తున్నారా? ఒక్కో బండి రిజిస్ట్రేషన్‌కు రూ. 700 చొప్పున రోజుకు పెద్ద ఎత్తునే బ్లాక్ మనీ చేతులు మారుతోంది?పౌరుల వ్యక్తిగత డాక్యుమెంట్లను ప్రైవేట్ బ్రోకర్ల చేతిలో పెడుతున్న నర్మదా హోండా షోరూంపై యాక్షన్ ఎప్పుడు?తక్షణమే ఈ వ్యవహారంపై విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడుతూ వినియోగదారులను బెదిరిస్తున్న నర్మదా హోండా షోరూం యాజమాన్యంపై, వారికి సహకరిస్తున్న షాద్‌నగర్ ఆర్టీవో సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు RTO అధికారి వివరణ: "మాకు ఏజెంట్లు లేరు" ఈ వ్యవహారంపై షాద్‌నగర్ RTO అధికారి వాసు గారిని వివరణ కోరగా, ఆయన ఈ క్రింది విధంగా స్పందించారు:"మా కార్యాలయానికి ఎలాంటి ప్రైవేట్ ఏజెంట్లు లేరు.""రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా అధికారులను సంప్రదించండి.
""ఎవరికీ అదనంగా డబ్బులు ఇచ్చి మోసపోవద్దు. బాధితులకు కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తాం."

# విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి




## -అల్లాదుర్గం సీఐ రేణుక

**,పెద్దశంకరంపేట:**ప్రతి విద్యార్థి బాగా కష్టపడి చదివి లక్ష్యాలను అధిగమించాలని అల్లాదుర్గం సీఐ' రేణుక అన్నారు. ఆదివారం స్థానిక సాయి చైతన్య పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో హజరై మాట్లాడారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత స్థానాలకు ఎదిగి పాఠశాలకు, విద్యార్థుల తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థుల తల్లులు సీరియల్స్ చూడకుండా, తండ్రులు మద్యం




సేవించకుండా, విద్యార్థులు సెల్ఫోన్ చూడకుండా ఉండాలన్నారు. విద్యార్థులు గమ్యాలను చేరుకోవాలంటే కష్టపడి, ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుంటే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. విద్యార్థులు బాగా చదివి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలన్నారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ



సంస్కృతి సంప్రదాయాలు పాటించాలన్నారు. విద్యార్థులు బాల్యం నుండి లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతగానో అలరించాయి. ఈకార్యక్రమంలో ఎంఈవో శేఖర్, రిటైర్డ్ ఎంఈవో వెంకటేశం, కరస్పాండెంట్ గంగాధర్ గౌడ్, భూమేవ్వర్ గౌడ్, బొడ్ల శ్రీనివాస్,శ్రీధర్ గౌడ్, తదితరులున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



(గోదావరిఖని) మార్చి 8 ఎన్టిపిసి శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యమన్న తమ్ముడికి కూతురి వివాహానికి రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# షిరిడి బాబా ఆలయంలో 30వ వార్షిక యాగ మహోత్సవాలు

**-భక్త జనులందరికీ హృదయపూర్వక ఆహ్వానం**



(గోదావరిఖని) మార్చి 8 :షిర్డి సాయినాథుని అనంత కృపా కటాక్షాలతో, భక్తుల సహకారంతో నిర్మితమైన శ్రీ షిర్డి సాయినాథుని మందిరం రామగుండం (రైల్వే స్టేషన్ ప్రాంతం) లో విగ్రహ ప్రాణ ప్రతిష్టకు 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అత్యంత వైభవంగా 30వ వార్షిక యాగ మహోత్సవాలు నిర్వహించబడుతు న్నాయి. భక్తి, శ్రద్ధలతో గత ముప్పై సంవత్సరాలుగా నిర్విఘ్నంగా కొనసాగుతున్న ఈ మహాయాగాలు భక్తులందరికీ మహత్తర ఆధ్యాత్మిక అనుభూతిని ప్రసాదిస్తున్నాయి. మహోత్సవ కార్యక్రమ వివరాలు 11వ తేదీ -- బుధవారం దేవతా స్థాపన కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమాలు 12వ తేదీ -- గురువారం 108 పుణ్య దంపతులచే శ్రీ ఆంజనేయ స్వామి మహాయాగం వేద పండితుల ఆధ్వర్యంలో మహాయాగ మహోత్సవం విశేష పూజలు, హోమాలు లోక కళ్యాణార్థం నిర్వహించబడుతున్న ఈ మహా పుణ్య కార్యక్రమంలో భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి ఈ యాగ మహోత్సవాన్ని విజయవంతం చేసి శ్రీ సాయిబాబా కృపా కటాక్షాలకు పాత్రులవ్వవలసిందిగా అలాగే సాయినాథుని కృపకు పాత్రులు కావాలని సాయి మందిరం అభివృద్ధికి సహకరించాలని శ్రీ షిరిడి సాయిబాబా మందిర కమిటీ చైర్మన్ కన్నూరి సతీష్ కుమార్ తెలిపారు.

# లామ్రా సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో.. సారి కుర్తా పైజామా పంపిణీ

**- పంపిణి చేసిన మహమ్మద్ లామ్రా అహ్మద్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కంటెస్టెడ్ బీఎస్పీ పార్టీ**






కుత్బుల్లాపూర్, మార్చి 08, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 283 డివిజన్ గిరినగర్ లామ్రా సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో రమదాన్ ముబారక్ సందర్భంగా 500 మందికి సారి కుర్తా పైజామా పంపిణీ చేసిన మహమ్మద్ లామ్రా అహ్మద్ .ఈ సందర్భంగా లామ్రా అహ్మద్ మాట్లాడుతూ ముందుగా అందరికీ రంజాన్ పండగ శు భాకాంక్షలు. అల్లా ఆశీస్సులు మి ప్రేమ అభిమానాలు ఉంటే రాబోయే రోజుల్లో ఇలాంటి ఎన్నో సేవలు చేస్తా అన్నారు. ఈ సందర్భంగా ఫర్జానా బేగం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా లామ్రా సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల, నిత్యవసర సరుకులు, బట్టలు పంపిణీ చేశారు. అహ్మద్ భయ్యా కులమతా బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి నేను ఉన్న అంటూ ముందుకు వచ్చి ఎంతో మందికి సహాయం చేయడం గొప్ప మనసు. ఇంత మంచి మనసు ఉన్న మనిషికి ఆ దేవుడి ఆశీసులు ఎల్లపుడు వారికి వారి కుటుంబ సభ్యులకు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు కలని వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**మంత్రి అడ్లూరి కి వినతి వడ్డెర సంఘం**



ధర్మపురి మార్చి08 వడ్డెర కుల అభివృద్ధి కోసం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.1000 కోట్ల నిధులు కేటాయిం చాలని తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్ తిరుపతి డిమాండ్ చేశారు. ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లా డుతూ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని గతంలో పలువురు నాయకులు హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నప్పటికీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. రానున్న బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, ఎస్టీ జాబితాలో చేర్చేందుకు బిల్లు కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించక పోతే రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర్లను సమీకరించి అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-రామగుండం మేయర్ మహంకాళి స్వామి**




(గోదావరిఖని) మార్చి 8 :ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి పిలుపునిచ్చారు. ఆదివారం ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్స్ వద్ద ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని స్థానిక శాసనసభ్యులు కృతనిశ్చయంతో ఉన్నందున, విధుల్లో అలసత్వం ప్రదర్శించ కుండా పారిశుద్ధ్య డ్రైవ్‌ను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. చెత్తను బయట పడేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని, మెప్మా ఆర్‌పీలు ఇంటింటా ప్రచారం నిర్వహించాలని ఆయన సూచించారు. కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అయినప్పటికీ చెత్తను బయట పడేసే వారికి రూ.500 జరిమానా విధించాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్స్ వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని నగర మేయర్ మహంకాళి స్వామి స్వయంగా వడ్డించారు. తదనంతరం భీమునిపట్నం, ఆటో నగర్ ప్రాంతాల్లో పర్యటించి మురుగు కాలువల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను పరిశీలించారు. సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి కాలువల్లో చెత్త పడేసిన వారిని గుర్తించి జరిమానాతో పాటు నల్లా కనెక్షన్ తొలగించడం వంటి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మేడిపల్లి అన్నపూర్ణ కాలనీలో రోడ్డు వెడల్పు పనుల్లో మిగిలిన శిథిలాలను పరిశీలించిన మేయర్, వాటిని వెంటనే తొలగించి రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించే చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గౌతమి నగర్‌లోని డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్ మరియు కంపోస్ట్ యార్డ్‌ను పరిశీలించారు. డంపర్ ప్లేసర్, కంపోస్ట్ తయారీ యంత్రాలు మరమ్మతులు లేక నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని త్వరలోనే వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు. కంపోస్ట్ యార్డ్‌ను పునరుద్ధరించి తడి చెత్తను రీసైక్లింగ్ చేసి రైతులకు ఉపయోగపడే ఎరువుగా వాణిజ్యపరంగా ఉత్పత్తి చేసే చర్యలు చేపడతామని చెప్పారు. ఇంకా నిర్మాణ దశలో ఉన్న రెండో డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్‌ను త్వరగా పూర్తి చేసి నగరంలో సేకరించే చెత్తలో 80 శాతం వరకు రీసైక్లింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారుఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర, టిపిఎస్ నవీన్, ఏఈలు జమీల్, మీర్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, వార్డు అధికారులు, మెప్మా సీఓ శ్వేత, ఆర్‌పీలు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్‌తోపాటు పలువురుకార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**-అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన పరిషత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా ప్రచురితమైన భారత రాజ్యాంగం - మహిళల సాధికారిత పుస్తక ఆవిష్కరణ**





(గోదావరిఖని) మార్చి 8 :మహిళలకు రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కులపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని జనవిజ్ఞాన పరిషత్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఎరుకల లక్ష్మణ్ రావు, డాక్టర్ లక్ష్మీవాణి సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గోదావరిఖనిలోని జనవిజ్ఞాన పరిషత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు, ఎరుకల లక్ష్మణ్ రావు కూర్చు చేయగా, సంస్థ ప్రధానకార్యదర్శి జూపాక పోచం ప్రచురించిన, అందుగుల రాజేశం సమన్వయకర్తగా వ్యవహరించిన భారత రాజ్యాంగం - మహిళా సాధికారిత పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డాక్టర్ లక్ష్మీవాణి, గుమ్మడి ఉజ్వల హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు, ముఖ్యఅతిథులు మాట్లాడుతూ ప్రతి పురుషుడి విజయం వెనుక స్త్రీ ఉంటుందని, ఇంటిని నడిపించడంలో స్త్రీ పాత్ర అమోఘమని అన్నారు. అలాగే రాజ్యాంగంలో మహిళలకు కల్పించబడిన హక్కులతో పాటు ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాలపై, వాటి ప్రయోజనాలపై పూర్తి అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేటి ప్రపంచంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీపడి పనిచేస్తున్నారని అన్నారు. ఈతరం ఆడ పిల్లలకు మనం సంస్కృతి సంప్రదాయాలను నేర్పించాలని, నేటి తరం మహిళలు చెడువైపు వెళ్లకుండా ఏదో ఒక పనిలో నిమగ్నం అయ్యేలా చూడాలన్నారు. మాజీ కార్పొరేటర్ బక్కి రాజకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎర్ర భాగ్యలక్ష్మి, దార సుశీల, ఆరె దేవకరణ, రెవెల్లి గీత, దాసరి ప్రసన్న లక్ష్మి, గంట భవిత, మంద్రి దయాదేవి, పాత్రికేయులు దయానంద్ గాంధీ, మదాసు రామ్మూర్తి ,సభ్యులు మాలెం మధు, దాసరి రామస్వామి, మంద్రి ఐలయ్య, నంది నరేష్, కడమండ శ్రీహరి, ఎరుకల లింగమూర్తి, నూకల మొండి, లింగయ్య, కిష్టయ్య, వెంకటి, పెద్దులు, దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అంతర్గాం లో ఉచిత మెగా వైద్య శిబిరం

**-రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించిన ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ మరియు అంతర్గాం మండల సర్పంచులు**

**-1500 మందికి వైద్య సేవలు**



(గోదావరిఖని) మార్చి 8 :పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని టిటిఎస్ అంతర్గాం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని భారీ స్థాయిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సౌజన్యంతో, మేడి లైఫ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వైద్య బృందం సహకారంతో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ మరియు అంతర్గాం మండల సర్పంచులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. సుమారు 1500 మంది గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా సుమారు 15 మంది నిపుణులైన వైద్యులు పాల్గొని ఊపిరితిత్తుల పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు, కంటి పరీక్షలు, షుగర్ పరీక్షలు, ఈసీజీ, స్కానింగ్ తదితర పలు రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన మందులను రోగులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంగోతు రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నిపుణులైన వైద్యుల ద్వారా ఉచిత వైద్య సేవలు అందించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మరియు మేడి లైఫ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వైద్య బృందానికి మండల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైద్య పరీక్షల కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకావడంతో వారికి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు ఉచిత మధ్యాహ్న భోజన వసతి కూడా ఏర్పాటు చేశారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల నుంచి మంచి స్పందనను పొందింది. ఈ కార్యక్రమంలో మేడి లైఫ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ కుమారస్వామి, అంతర్గాం మండల సర్పంచులు, అంతర్గాం సబ్ ఇన్‌స్పెక్టర్ బోయ వెంకటస్వామి, మేడి లైఫ్ హాస్పిటల్ వైద్య బృందం, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని స్థానికులు ఆకాంక్షించారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారు..!

**-మహిళా పోలీసుల సేవలు భేష్**

**-శ్రీసీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ**

**-మహిళా పోలీసులకు ఘనంగా సత్కారం**



(గోదావరిఖని) మార్చి 8 :ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులను శ్రీ సీతారామ సేవా సమితి ప్రతినిధులు ఆదివారం ఘనంగా సత్కరించారు. శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో మహిళా హెడ్ కానిస్టేబుల్ శ్యామలతో పాటు మహిళా కానిస్టేబుళ్లు శ్రీలత, కె. శైలజ, ఎన్. సరోజన, సుమలతలను శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ... మహిళలు నేటి సమాజంలో అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసులు కుటుంబ బాధ్యతలను నిర్వర్తించడంతో పాటు ప్రజల భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. వారి సేవలను గుర్తిస్తూ మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో మహిళల పట్ల గౌరవ భావన పెరగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్. లచ్చన్న, ఏఎస్సైలు తిరుపతి, బుచ్చి నాయుడు, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రాముతోపాటు సేవా సమితి ప్రతినిధులు కంది సుజాత, మందల రమదేవి, బిల్లా శ్రీదేవి, ఇందారపు సునీత, కట్కూరి శాంతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

**నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, మార్చ్ 08 :కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 284 డివిజన్ గణేష్ నగర్ కాలనీ వాసులు బోలె సుబ్బారావు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నరు చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక స్థానిక మాజీ కార్పొరేటర్ కే ఏం గౌరీష్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే సుబ్బారావు కి స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,50,000/- సీఎంఆర్ఎఫ్ - ఎల్ఓసి మంజూరి పత్రాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలే నేటి యుగంలో అభివృద్ధి రథసారధులు..

## ఉపాధ్యాయ సేవాదళ్ కన్వీనర్ డి. శ్రీను





**ఎన్టీఆర్ జిల్లా మార్చి 8**
పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈ రోజున కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డెమోక్రటిక్ పిఆర్టియు ఆధ్వర్యంలో మహిళా సాంకేతికత , వైజ్ఞానిక రంగ అభివృద్ధి జరుగుతున్న నేటి యుగంలో మహిళలే రథసారథులని ఉపాధ్యాయ సేవాదళ్ జాతీయ కన్వీనర్ డి . శ్రీను అన్నారు. పెనుగంచిప్రోలు కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డెమోక్రటిక్ పిఆర్టియు ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానం నిర్వహించారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం మాత్రమే కాక సేవాదళ్ పేరుతో డి పి ఆర్ టి యు వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నదని డి . శ్రీను తెలిపారు. స్వర్గీయ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేరుతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవార్డులు అందజేస్తున్నామని వివరించారు. వరుసగా ఏడు సంవత్సరాలు ఉపాధ్యాయ సేవాదళ్ ఉత్తమ సేవా సంస్థగా ప్రభుత్వంతో అవార్డు తీసుకోవటం సంతోషదాయకమని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముక్కా సత్యనారాయణ అన్నారు. హెచ్ఎం కె జలజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెదగమళ్ళ నాగరాజు, సేవాదళ్ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ అచ్చున శ్రీను, యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ముక్కా సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి నక్కా బాబురావు , సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎం సాంబశివరావు, సురేష్ బాబు, కరుణ, సుమలత, గాయత్రి, భారతి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**ఎన్టీఆర్ జిల్లా మార్చి 8**8వ తేదీనన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. పి శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి,ఈ రోజు మనం జరుపుకుంటున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల శక్తి, సామర్థ్యం, సాధనలను స్మరించుకునే గొప్ప రోజు. ఒక కుటుంబం అభివృద్ధి చెందాలంటే మహిళ అభివృద్ధి చెందాలి. ఒక సమాజం ముందుకు వెళ్లాలంటే మహిళలకు సమాన అవకాశాలు కలగాలి.మహిళలు విద్య, విజ్ఞానం, రాజకీయాలు, క్రీడలు, సాంకేతిక రంగాలు ఇలా అన్ని రంగాల్లో తమ ప్రతిభను నిరూపిస్తున్నారు. మన కళాశాలలో కూడా అమ్మాయిలు విద్యలో, క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరుస్తూ మంచి భవిష్యత్తు వైపు అడుగులు వేస్తున్నారు.కాబట్టి మనందరం మహిళలను గౌరవిస్తూ, సమానత్వ భావనను పెంపొందిస్తూ, సమాజ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం అని వివరించారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్. జే.కే. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం.. మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తించి, గౌరవించే రోజు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం, మహిళా సాధికారతను చాటడం, మహిళల హక్కుల గురించి అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఆంగ్ల శాఖ అధికారి బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక కుటుంబం నిర్మాణంలో, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పది.నేటి కాలంలో మహిళలు విద్య, విజ్ఞానం, వైద్యం, సాంకేతికత, పరిపాలన వంటి అనేక రంగాల్లో ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుతున్నారు. ఒక మహిళ విద్యావంతురాలైతే ఒక కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది అని మన పెద్దలు చెప్పారు.అందుకే ప్రతి విద్యార్థి మహిళల పట్ల గౌరవ భావన కలిగి ఉండాలి. అమ్మాయిలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ లక్ష్యాలను సాధించాలి. సమానత్వం, గౌరవం, పరస్పర సహకారం ఉన్న సమాజాన్ని నిర్మించడం మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఐక్యూ ఏ.సీ. కోఆర్డినేటర్ డా.సయ్యద్ మీర్ హసీం మాట్లాడుతూ మహిళలు విద్య, పరిశోధన, నాయకత్వంలో ముందుకు రావడానికి కళాశాలలు మంచి వాతావరణం కల్పించాలి.మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి మూలాధారం అని వివరించారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు డా. ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్. అంబేద్కర్ మహిళల హక్కులకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. 1.సమానత్వ హక్కు (గూతీఅషశ్రీవ 14,2.వివక్షకు వ్యతిరేక హక్కు (Article 15) --
3.ఉద్యోగాలలో సమాన అవకాశాలు (Article 16)
4.సమాన వేతనం (Directive Principles -- Article 39)
5.మాతృత్వ రక్షణ (Article 42) ఇవన్నీ కొంతవరకు అమలు అవుతున్నాయి. కాబట్టి స్త్రీలు కొంతవరకు స్వేచ్ఛగా ఉండగలుగుతున్నారానే ది వారి మాటల్లో వివరించడం జరిగింది. ప్రిన్సిపాల్ డా. పి శ్రీనివాసరావు కళాశాలలో పనిచేస్తున్న మహిళ అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని గౌరవంగా సన్మానించడం జరిగింది. ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డి .శంకర పోలయ్య ఈ కార్యక్రమానికి వందన సమర్పణ చేసి ఆడపిల్లలందరికీ స్వీటు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# జగ్గయ్యపేట ఉక్కు కళావేదికపై నారి శక్తి గర్జన ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు








**ఎన్టీఆర్ జిల్లా మార్చి 8**
జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక 'ఉక్కు కళా' వేదిక ఆదివారం మహిళా చైతన్యానికి వేదికైంది. జగ్గయ్యపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం కేవలం వేడుకగా కాకుండా సమాజంలో మహిళల పాత్ర, వారి ఎదుగుదలను చాటిచెప్పే వేదికగా నిలిచింది.ఆర్థిక సాధికారతతోనే సామాజిక మార్పు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ మహిళల ఆర్థిక బలోపేతం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు.
"మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం మాత్రమే కాదు సమాజం కూడా అభివృద్ధి చెందుతుంది. నేడు మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా మరియు వివిధ వృత్తి రంగాల్లో ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకుని మహిళలు బ్యాంకింగ్ మరియు ఆర్థిక రంగాల్లో మరింత చొరవ చూపాలి. సామాజిక వివక్షను అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయడమే మహిళా దినోత్సవం యొక్క అసలు ఉద్దేశ్యం" అని ఆయన పేర్కొన్నారు.మహిళల ప్రగతి దేశానికి గర్వకారణం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అనంతరం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ మహిళల ప్రగతి దేశానికి గర్వకారణమని అన్నారు.
"పూర్వకాలం నుండి భారతీయ చరిత్రలో మహిళలకు ఉన్నత స్థానం ఉంది. రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరనారుల స్ఫూర్తి నేటికీ సజీవంగా ఉంది. నేటి సమాజంలో మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా శాస్త్ర సాంకేతిక రంగాల నుండి దేశ రక్షణ వరకు అన్నింటా అగ్రగామిగా నిలుస్తున్నారు. మహిళలు ప్రదర్శించే క్రమశిక్షణ, అంకితభావం రాష్ట్ర అభివృద్ధికి, దేశ ప్రతిష్టకు వెన్నెముక వంటివి. ఇప్పటికే వివిధ రంగాల్లో శిఖరాగ్రాన్ని చేరిన మహిళలు నేటి యువతకు ఆదర్శంగా నిలవాలి" అని ఆయన అన్నారు.ఆరోగ్యంపై అవగాహన యశోద హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ రేష్మ ప్రియాంక మాట్లాడుతూ మహిళల ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. కుటుంబ బాధ్యతల మధ్య మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా పోషకాహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచించారు.
విద్యతోనే ఉన్నత భవిష్యత్తు పట్టణానికి చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ సాయి సుష్మిత మాట్లాడుతూ నేటి కాలంలో మహిళలు సిఏ, ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి రంగాల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు.ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివితే సమాజంలో గౌరవ స్థానం పొందవచ్చని ఆమె యువతకు సూచించారు.మున్సిపల్ యంత్రాంగం భాగస్వామ్యం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పట్టణ అభివృద్ధిలో మహిళల పాత్రను కొనియాడగా, మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు కార్యక్రమ విజయవంతానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్చైర్మన్ మల్లెల సీతమ్మ, పెనుగంచిప్రోలు తహసీల్దార్ ఏ. శాంతి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సి. భవాని, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. ప్రమీల, ఐసీడీఎస్ సీడీపీవో సత్యవతి, ఏ సీడీపీవో సరళ హార్టికల్చర్ ఆఫీసర్ ఎస్. నీలిమ, జగ్గయ్యపేట పీహెచ్సీ డాక్టర్ ఎస్.కె. షైలా, గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ కే. హేమా మాధవి, జగ్గయ్యపేట పీహెచ్సీ డాక్టర్ టి. రేవతి షేక్ నసీమూన్, ఐకేపీ కవిత , కర్ల కోటేశ్వరి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం చివరలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళలను అతిథులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఉక్కు కళా వేదికపై జరిగిన ఈ వేడుకలు పట్టణ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో మహిళలు తెదేపా నాయకులు పాల్గొన్నారు

# ఏలూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ పోగొట్టుకున్న బంగారు ఆభరణాలు సురక్షితంగా స్వాధీనం చేసిన ఏలూరు డీఎస్పీ శ్రీ డి శ్రావణ్ కుమార్ గారు ఏలూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్


**ఎన్టీఆర్ జిల్లా మార్చి 8**
బాధిత ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను ఛేదించడంలో ఏలూరు పోలీసులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ పోగొట్టు కున్న బంగారు వస్తువులను పోలీసులు రికవరీ చేసి ఆమెకు అందజేశారు.ఏలూరు టూ టౌన్ పరిధిలో నివసిస్తున్న ఒక మహిళామణి, తన ఇంటి నుండి బజారుకు వెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ తన బంగారు ఆభరణాలను పోగొట్టుకున్నారు. విలువైన నగలు కనిపించకపోవడంతో ఆందోళనకు గురైన సదరు మహిళ, వెంటనే ఏలూరు డిఎస్పీ శ్రీ డి. శ్రావణ్ కుమార్ ని సంప్రదించి సమాచారం అందించారు.డీఎస్పీ ఆదేశాల మేరకు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ రంగంలోకి దిగారు. ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో ఎస్.ఐ శ్రీ మధు వెంకట రాజా మరియు వారి బృందం ఆ మహిళ ప్రయాణించిన మార్గంలోని సిసి కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు నెట్వర్క్ విశ్లేషణను



ఉపయోగించి, ఆ నగలు ఎక్కడ పడిపోయాయో మరియు ఎవరి వద్ద ఉన్నాయో అత్యంత వేగంగా గుర్తించారు.రికవరీ చేసిన బంగారు ఆభరణాలను డీఎస్పీ శ్రావణ్ కుమార్ సమక్షంలో బాధిత మహిళకు అందజేశారు. పోగొట్టుకున్న సొత్తు తిరిగి లభించడంతో ఆ మహిళ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ "ప్రజలు తమ విలువైన వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలి.నగరం అంతటా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు నేరాల నియంత్రణకే కాకుండా, ఇలాంటి సందర్భాల్లో బాధితులకు సహాయం చేయడానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి. అప్రమత్తంగా వ్యవహరించి సొత్తును రికవరీ చేసిన ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఎస్.ఐ మధు వెంకట రాజా మరియు సి జెబ్బందిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు 1

# ఏలూరు బూరయ్య గూడెం గంగానమ్మ ఆలయ పునః నిర్మాణం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న ఏలూరు ఎం ఎల్. ఏ. బడేటి.





**ఎన్టీఆర్ జిల్లా మార్చి 8**
ఏలూరు 19వ డివిజన్ బూరయ్య గూడెం నందు శ్రీశ్రీశ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయ పునః నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి). ఈ కార్యక్రమంలో ఈ యు డి ఏ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏ ఎం సీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డివిజన్ కార్పొరేటర్ ఎర్రంశెట్టి నాగబాబు, క్లస్టర్ ఇంచార్జ్ పైడి వెంకట్రావు, మాజీ ఎంపీటీసీ అంబటి రజనీ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు బొమ్మిడి సత్యనారాయణ మరియు ఆలయ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు.





**ఎన్టీఆర్ జిల్లా మార్చి 8**
.ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన బ్రహ్మ కుమారిఈశ్వరియవిశ్వ విద్యాలయం ఏలూరు యూనిట్ బీకే. లావణ్య బృందం, మరియు శ్రీమతి గుడిమెట్ల అచ్యుత సత్యదేవ్, ఏలూరు ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్, శ్రీమతి వి. శిరీష ఏలూరు రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్, శ్రీమతి ఎం.రాధారాణి, సి. ఆర్. ఆర్ కళాశాల లెక్చరర్, శ్రీమతి పి. అనురాధ,సోషల్ వర్కర్, శ్రీమతి నాగ శేషు కుమారి సెయింట్ థెరిస్సా పాఠశాల ఉపాధ్యాయురాలు, పాల్గొని ముందుగా భారత దేశ మొదటి మహిళా ప్రధాని అయిన స్వర్గీయ ఇందిరా గాంధీ మరియు మదర్ థెరిస్సాగార్ల చిత్రపటం లకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న అతిథులు తమదైన శైలిలో మహిళాసాధికారత పై ప్రసంగించారు.తదనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదువుకుని ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగాలుసాధించిన మహిళలకు సత్కరించడం జరిగింది.మరియు మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన మహిళలకు అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాలను ఉపగ్రంథ పాలకులు ఎ. నారాయణరావు పర్యవేక్షించడం జరిగింది. మరియు జిల్లాకేంద్ర గ్రంథాలయం సిబ్బంది మరియు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# మహిళా సాధికారతతోనే సమాజ అభివృద్ధి సాధ్యం: సామినేని విమలభాను గారు.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపిన సామినేని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను**



**ఎన్టీఆర్ జిల్లా మార్చి 8**
జగ్గయ్యపేట పట్టణంలోని పలు శుభకార్య కార్యక్రమాల్లో పాల్గొన్న సామినేని విమలభాను ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా బలమైన ఆధారస్తంభాలని ఆమె తెలిపారు. తల్లి, గురువు, నాయకురాలు, సేవకురాలు వంటి అనేక పాత్రల ద్వారా మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.నేటి సమాజంలో విద్య, వైద్యం, రాజకీయాలు, వ్యాపారం, సాంకేతికత వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుతూ దేశ అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్నారని పేర్కొన్నారు. మహిళలకు సమాన అవకాశాలు, గౌరవం మరియు భద్రత కలిగిన సమాజాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు.మహిళల సాధికారతే సమాజ పురోగతికి ప్రధాన శక్తిగా నిలుస్తుందని పేర్కొంటూ, మహిళల అభివృద్ధి కోసం అందరూ కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా సామినేని విమలభాను పిలుపునిచ్చారు.

# బుట్టాయగూడెంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.



**ఎన్టీఆర్ జిల్లా మార్చి 8**
ఏలూరు జిల్లా బుట్టాయగూడెం:స్థానిక జడ్పిహెచ్ పాఠశాలలో తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ బొరగం శ్రీనివాసులు అలాగే పోలవరం శాసన సభ్యులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళల రక్షణ, సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అనంతరం మహిళా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యాలయ ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీఎస్ ఆర్టీసీ లో మహిళలకు ఉత్తమ పురస్కారాలు



**ఎన్టీఆర్ జిల్లా మార్చి 8**
ఏలూరు, మార్చి 08:- అంతర్జాతీయ ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏలూరు జిల్లా ఏపీఎస్ఆర్టీసీ డిపిటివో కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలను జిల్లా ప్రజా రవాణా అధికారి షేక్ షబ్నం ఆదివారం అందజేశారు. ఉత్తమ సేవలను అందించిన మహిళలను గుర్తించి ప్రశంస పత్రాలను వారికి అందించారు. ఏ బాధ్యతను అప్పగించిన పురుషుల కంటే మహిళలు అంకిత భావంతో పనిచేస్తారని శబ్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## ఎందుకు జరుపుకుంటారో తెలుసా?




ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది మార్చి 8వ తేదీన ఇంటర్నేషనల్ ఉమెన్స్? డే జరుపుకుంటాం. ఈ రోజు మహిళలను గౌరవించుకుంటాం. విభిన్న రంగాల్లో ఉన్న ఉత్తమ ప్రతిభ చూపిన మహిళామణులందరినీ సత్కరించుకుంటాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళల హక్కులు, విజయాలను గౌరవించడంతో పాటు సమాన హక్కులు, స్త్రీలపై హింస ఇలా మొదలైన ముఖ్యమైన అంశాలపై వాదించాల్సిన అవసరాన్ని అందిరికి గుర్తు చేస్తుంది. అయితే మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎందుకు జరుపుకుంటాం? అసలు దాని వెనుక ఉన్న ప్రాధాన్యం ఏంటి? అనే వివరాలు ఈ పూర్తి కథనంలో తెలుసుకుందాం. మహిళా దినోత్సవం వెనుకున్న ప్రస్థానం ఇదే : అసలు ఇంటర్నేషనల్? ఉమెన్స్ డే ఒక కార్మిక ఉద్యమం చేయడం వల్ల పుట్టుకొచ్చింది. దీనిలో ఎంతోమంది మహిళలు తమ హక్కుల కోసం పోరాటాలు చేశారు. వాటి ఫలితమే ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఇక దీని వెనుకున్న ప్రస్థాన విషయానికొస్తే ఎలా మొదలైయిదంటే 1908లో అమెరికాలోని న్యూయార్క్? సిటీకి చెందిన పదిహేను వేల మంది మహిళలు తమకు పని గంటలను తగ్గించాలని, దాని కోసం ఓటు వేసే హక్కును కల్పించాలని కోరుతూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అంతేకాకుండా వారికి పురషులతో సమానంగా జీతాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్? చేస్తూ ఓ ఉద్యోమం చేశారు. ఆ సమయంలో ఈ విషయం సర్కారుకు తెలియడంతో సంవత్సరం తర్వాత జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవాలని 1909లో సాషలిస్ట్? పార్టీ ఆఫ్? అమెరికా ప్రకటించింది.ఆ మహిళ ఆలోచన వల్లే ఇప్పుడు ఇలా : ఈ మహిళా దినోత్సవం కేవలం ఒక దేశానికి సంబంధించినది కాదని క్లారా జెట్కిన్? అనే ఆలోచన చేసింది. ఈ మేరకు దీన్ని ప్రపంచ స్థాయిలో అన్ని దేశాల్లోని మహిళలకు చెందినదిగా పోరాటం చేశారు. ఈ నేపథ్యంలో 1910లో కోపెన్? హాగెన్? నగరంలో జరిగిన ఇంటర్నేషనల్? కాన్ఫరెన్స్? ఆఫ్? వర్కింగ్? ఉమెన్? కార్యక్రమంలో జర్మన్? సామ్యవాది అయిన క్లారా జెట్కిన్? అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా మార్చాలని ప్రతిపాదన చేపట్టింది. ఆ సమయంలో సదస్సులో మొత్తం 17 దేశాల నుంచి దాదాపు 100 మంది మహిళలు ఈ ప్రతిపాదనను అంగీకరించారు. ఇలా మొదటిసారిగా 1911లో ఇంటర్నేషనల్? ఉమెన్స్? డేగా నిర్వహిస్తున్నారు. జర్మనీ, డెన్మార్క్?, ఆస్ట్రియా, అమెరికా, స్విట్జర్లాండ్? లాంటి దేశాల్లో ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రారంభమైదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ఒక కారగారు. ఆ సమ్మె ప్రభావం వల్ల రష్యా చక్రవర్తి నికోలస్? సింహాసనాన్ని వదిలేయాల్సిన పరిస్థితి వచ్చింది.ఆ తర్వాత ఓ ప్రభుత్వం తాత్కాలికంగా ఏర్పడింది. అప్పట్లోనే ఈ ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును కల్పించింది. గ్రెగోరియన్? క్యాలెండర్? ప్రకారం మహిళలు సమ్మెకు దిగినరోజు మార్చి 8వ తేదీ కావడంతో ఈ రోజునే అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించుకోవడం మొదలుపెట్టారని తెలుస్తోంది. ఈ తర్వాత ఐక్యరాజ్యసమితి 1975వ సంవత్సరంలో ఈ రోజుని అధికారకంగా నిర్వహించడం నిర్వహించుకోవడం స్టార్ట్? చేశాయి. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా కొన్ని కోటెషన్స్? మీ కోసం.కష్టాలు కన్నీళ్లను దిగమింగుకుని కుటుంబం కోసం అహర్నిషలు కష్టపడే మహిళలందరికీ – హ్యాపీ ఉమెన్స్ డే!కుటుంబమే తన ఆలోచన కుటుంబమే తన ఆవేదనకుటుంబమే తన ఆరాధానగా భావించే మహిళలందరికీ హ్యాపీ ఉమెన్స్ డేఅమ్మగా ఇంటిని చక్క దిద్దగలవు భార్యగా ప్రేమనూ పంచగలవు చివరి శ్వాస వరకూ స్వచ్ఛమైన ప్రేమను అందిచగలవు! మహిళ దినోత్సవ శుభాకాంక్షలు

# ఇంట్లో ఈ ఐదు జంతువుల చిత్రాలు ఉంటే.. మీ జీవితంలో డబ్బుకు లోటే ఉండదు..!



వాస్తు శాస్త్రం ఇంటి నిర్మాణం, గది అమరికలు మాత్రమే కాకుండా ఇంట్లో ఏర్పడే వాస్తు దోషాలు, వాటి ప్రభావాలు, పరిష్కారాల గురించి కూడా మార్గదర్శకత్వం ఇస్తుంది. వాస్తు ప్రకారం ఇంట్లో దోషాలు ఏర్పడితే ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం, కుటుంబ కలహాలు, మానసిక ఆందోళనలు వంటి సమస్యలు తలెత్తవచ్చని చెబుతారు. అయితే సరైన మార్పులు, ప్రతీకాత్మక వస్తువులు లేదా విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా సానుకూల శక్తిని పెంచవచ్చని నమ్మకం. వాస్తు శాస్త్రం ప్రకారం కొన్ని జంతువులు, పక్షులు పవిత్రతకు, శుభానికి ప్రతీకలుగా భావించబడతాయి. వీటి ఉనికి లేదా వాటి విగ్రహాలు ఇంట్లో ఉంచడం వల్ల ప్రతికూల శక్తి తగ్గి, సానుకూల శక్తి పెరుగుతుందని విశ్వసిస్తారు. నేరుగా జంతువులను పెంచలేని పరిస్థితుల్లో, వాటి చిత్రాలు లేదా విగ్రహాలను ఉంచడం ద్వారా కూడా శుభఫలితాలు పొందవచ్చని వాస్తు సూచిస్తుంది. ఇప్పుడు అలాంటి కొన్ని జంతువుల ప్రాముఖ్యతను ం (చేపలు)ఇంట్లో అక్వేరియం లేదా చేపల చిత్రం ఉంచడం ఆర్థిక శ్రేయస్సుకు చిహ్నంగా భావిస్తారు. తరచుగా డబ్బు సమస్యలు, వ్యాపార నష్టాలు ఎదురైతే, ఇంటి ఉత్తర లేదా ఈశాన్య దిశలో అక్వేరియం ఉంచడం శుభప్రదమని చెబుతారు. ఇది ఆర్థిక ప్రవాహాన్ని మెరుగుపరుస్తుందని నమ్మకం.ఆవుహిందూ సంప్రదాయంలో ఆవు పవిత్రమైన జంతువు. ఆవు సేవ చేసే ఇంట్లో ఎప్పుడూ ధనలాభం, శాంతి ఉంటాయని చెబుతారు. ఆవును పెంచలేని వారు ఇంట్లో ఆవు, దూడ విగ్రహాన్ని ఉంచితే అది మరింత శుభప్రదమని భావిస్తారు.గుర్రంగుర్రం శక్తి, ఉత్సాహం, విజయానికి ప్రతీక. ఇంట్లో ఎవరికైనా తరచుగా అనారోగ్యం ఉంటే, గుర్రపు బొమ్మ లేదా పరుగు తీస్తున్న గుర్రాల చిత్రం ఉంచడం ఆరోగ్యానికి, ఉత్సాహానికి అనుకూలమని వాస్తు సూచిస్తుంది.ఒంటెఒంటె సహనం, స్థిరత్వానికి చిహ్నం. జీవితంలో సమస్యలకు పరిష్కారం కనిపించకపోతే లేదా సరైన నిర్ణయం తీసుకోలేకపోతే, ఇంట్లో ఒంటె చిత్రం ఉంచడం మానసిక స్థిరత్వం, స్పష్టతను ఇస్తుందని చెబుతారు.ఏనుగుఏనుగు బలం, ఐశ్వర్యం, రక్షణకు ప్రతీక. ఇంటి ప్రవేశద్వారం వద్ద ఏనుగు విగ్రహం ఉంచడం వల్ల ఆర్థిక లాభాలు కలగడమే కాకుండా చెడు శక్తులు దూరమవుతాయని నమ్మకం. ముఖ్యంగా జంట ఏనుగుల విగ్రహం శుభప్రదమని భావిస్తారు.ఇలా వాస్తు శాస్త్రం ప్రకారం ఈ జంతువుల ప్రతీకలు ఇంట్లో ఉంచడం ద్వారా సానుకూల వాతావరణం ఏర్పడుతుందని విశ్వసిస్తారు. అయితే ఇవి ఆధ్యాత్మిక విశ్వాసాలపై ఆధారపడి ఉంటాయి. మన ఇంట్లో శుభ వాతావరణం కోసం శుభ్రత, క్రమబద్ధత, ప్రేమ, సానుకూల ఆలోచనలు కూడా అంతే ముఖ్యమైనవని గుర్తుంచుకోవాలి. ఈ వార్తలోని సమాచారం జ్యోతిష్య శాస్త్రం, మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు అందించడం జరిగింది. దీనిని టీవీ9 తెలుగు ధృవీకరించదు

# నేటి మహిళా లోకానికి ఆదర్శం- ఆ మహోన్నత స్త్రీమూర్తులు గురించి మీకు తెలుసా?




ప్రపంచవ్యాప్తంగా మార్చి నెల 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకోవటం ఆనవాయితీ! మహిళ ఒక వ్యక్తి మాత్రమే కాదు ఒక శక్తి. సృష్టికి ఆరంభం జరిగింది దుర్గాదేవి శక్తి స్వరూపంతోనే అని పురాణాలు వివరిస్తున్నాయి. సమస్త లోకాలు, త్రిమూర్తులు కూడా ఈ శక్తి నుంచి ఉద్భవించాయని తెలుస్తోంది. అసలు మన దేశంలో మహిళలకు అతి ప్రాచీన కాలం నుంచి సముచిత స్థానం లభిస్తూనే ఉంది. ఎందరో పురాణ మహిళలు తమ తపఃశక్తితో, పాతివ్రత్యంతో, ధీరోదాత్తమైన యుద్ధ నైపుణ్యాలతో చరిత్రలో నిలిచిపోయారు. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా పురాణాలలో ప్రసిద్ధి చెందిన మహిళ మూర్తులను గురించి తెలుసుకుందాం.పురాణాలలో మహిళల పాత్రలుమన పురాణాలలో మహిళల పాత్రలను ఎంతో ఉన్నతంగా, వ్యక్తిత్వం ఉన్నవారిగా తీర్చిదిద్దారు. యుగాల క్రితమే మహిళల ఔన్నత్యాన్ని గుర్తించిన దేశంగా భారతదేశం ప్రథమ స్థానంలో నిలుస్తుంది. ఇందుకు ఉదాహరణగా నిలిచే కొన్ని పురాణ పాత్రలను పరిశీలిద్దాం.సీతాదేవివాల్మీకి మహర్షి లోకానికి అందించిన అద్భుత కావ్యం రామాయణం. రామాయణంలో శ్రీరాముడు ఎంత గొప్పవాడో అంతే ఔన్నత్యం కలిగిన పతివ్రతా శిరోమణి సీతమ్మ తల్లి. జనక మహారాజు ఇంట పెరిగిన అయోనిజ సీతమ్మ తల్లి. స్వయంవరంలో రాముని వరించి అతని చిటికెన వేలు పట్టుకుని ఆనందంగా అయోధ్యలో ప్రవేశించిన సీతమ్మ తల్లి రామునితో వనవాసానికి కూడా అంతే ఆనందంగా వెళ్లి తన పాతివ్రత్య ధర్మాన్ని చాటుకుంది. రావణాసురుడు అపహరించి లంకలో పెట్టినప్పుడు అంత కష్టంలో కూడా సీతమ్మ ధైర్యం కోల్పోలేదు. తనను బెదిరించడానికి వచ్చిన రావణాసురునికి తనకు మధ్య గడ్డి పరక అడ్డం పెట్టి 'రాముని ముందు నీ విలువ ఇంతే! అని తేల్చి చెప్పిన ధైర్యశాలి సీతమ్మ. లోకుల మాటలతో అపకీర్తి వస్తుందని తనను త్యజించిన శ్రీరాముని నిందించకుండా రాముని రాజధర్మానికి అడ్డురాకుండా భూమాత లో కలిసిపోయిన త్యాగశీలి సీతమ్మ. మహిళల్లో మణిపూస వంటి సీతమ్మను మించిన మహిళ ఇంకొకరు ఉండరని చెప్పడం అతిశయోక్తి కాదు.ద్రౌపదిమహాభారతం ఇతిహాసం పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది ద్రౌపది. ద్రుపద మహారాజు ఆచరించిన యజ్ఞకుండం నుంచి ఉద్భవించిన శక్తి స్వరూపం యాజ్ఞసేనిగా పేరొందిన ద్రౌపది. మత్స్యయంత్రాన్ని ఛేదించిన పాండవ మధ్యముడు అర్జునుని ద్రౌపది స్వయంవరంలో వరిస్తుంది. అయితే కుంతీదేవి మాటలకు కట్టుబడి పంచపాండవులకు ధర్మపత్నిగా మారడం వెనుక కారణం గత జన్మలో ఆమె పొందిన వరమే!నిండు సభలో అవమానం శకునితో మాయాజూదంలో ఓటమి పాలైన ధర్మరాజు ద్రౌపదిని కూడా జూదంలో పణంగా పెట్టి ఓడిపోతాడు. ఆ సమయంలో దుర్యోధన, దుశ్శాసనులు ద్రౌపదిని నిండు కౌరవ సభలో అవమానిస్తే, పరామక్రమవంతులైన ఐదుగురు భర్తలు ఉండి కూడా వారు నిస్సహాయంగా ఉండిపోతే, ద్రౌపది మాత్రం ధైర్యం కోల్పోకుండా శ్రీకృష్ణుని ప్రార్థించి తన అభిమానాన్ని కాపాడుకుంటుంది. పాండవులతో కలిసి అరణ్య, అజ్ఞాత వాసాలు చేస్తున్న సమయంలో కూడా ఎన్నో ఆపదలు ఎదురైనా మొక్కవోని దీక్షతో ధైర్యంగా ఎదుర్కొన్న ధీరురాలు ద్రౌపది. కురుక్షేత్ర యుద్ధంలో పాండవులచే కౌరవ వంశం నాశనమవు తుంది. ఆ సమయంలో అశ్వత్తమ మాయోపాయంతో ఉపపాండవులను సంపఅందించిన అద్భుత కావ్యం రామాయణం. రామాయణంలో శ్రీరాముడు ఎంత గొప్పవాడో అంతే ఔన్నత్యం కలిగిన పతివ్రతా శిరోమణి సీతమ్మ తల్లి. జనక మహారాజు ఇంట పెరిగిన అయోనిజ సీతమ్మ తల్లి. స్వయంవరంలో రాముని వరించి అతని చిటికెన వేలు పట్టుకుని ఆనందంగా అయోధ్యలో ప్రవేశించిన సీతమ్మ తల్లి రామునితో వనవాసానికి కూడా అంతే ఆనందంగా వెళ్లి తన పాతివ్రత్య ధర్మాన్ని చాటుకుంది. రావణాసురుడు అపహరించి లంకలో పెట్టినప్పుడు అంత కష్టంలో కూడా సీతమ్మ ధైర్యారిస్తే బిడ్డలను కోల్పోయిన ఒక సాధారణ మాతృమూర్తిగా వేదన చెందుతుంది. కానీ చివరకు వారు కారణ జన్మలని, అందుకే వారు వచ్చిన చోటికే తిరిగి వెళ్లారని తెలుసుకుని ఊరట చెందుతుంది. పాండవులతో కలిసి స్వర్గారోహణ చేసే సమయంలో ముందుగా తనువు చాలించింది ద్రౌపదినే! అడుగడుగునా ధైర్యం, ఆత్మాభిమానం కలగలిసిన ద్రౌపది పురాణాలలో ఒక శక్తివంతమైన మహిళ.ఇలా చెప్పుకుంటూ పోతే రుక్మిణి, సత్యభామ, సావిత్రి, సుమతి అనసూయ, అహల్య ఒకరా! ఇద్దరా! ఎందరో మహిళామణులు! అందరికీ వందనాలుమహిళ దినోత్సవ శుభాకాంక్షలుముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# ఎయిర్‌పోర్ట్‌ను తలపించేలా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ – త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి



కేంద్రం తీసుకొచ్చిన అమృత్ భారత్ పథకంలో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను విమానాశ్రయం తరహాలో అభివృద్ధి చేస్తున్నారు. సుమారు రూ.700 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. వేగంగా పనులు పూర్తోసి,త్వరతగతినఅందుబాటులోకి తీసుకొచ్చేలా దక్షిణ మధ్య రైల్వే దశల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని పక్కా ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఇతర స్టేషన్లతో పోలిస్తే ఇక్కడ రద్దీ ఎక్కువగా ఉంటుంది. నిత్యం లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. 2060 నాటికి ఈ సంఖ్య 2 లక్షల 70 వేలకు చేరుకోనుందని అంచనా. అందులో భాగంగానే రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు.ఐకానిక్? స్టేషన్? పనులు పూర్తి : రైల్వే స్టేషన్ పునరుద్ధరణలో భాగంగా తొలి దశలో ప్లాట్‌ఫాం-10 వైపు చేపట్టిన అభివృద్ధి పనులు 90 శాతం పూర్తయ్యాయి. ఈ నెలాఖరుకు అందుబాటులోకి తీసుకొచ్చేలా దక్షిణ మధ్య రైల్వే సన్నద్ధం అవుతోంది. అలాగే 4 అంతస్థుల్లో 22,516 చదరపు మీటర్ల వైశాల్యంతో చేపట్టిన ఐకానిక్ స్టేషన్ భవనం పనులు దాదాపు పూర్తయ్యాయి. దక్షిణం వైపు 14,792 చదరపు మీటర్ల విస్తీర్ణంతో మరో భవనాన్ని నిర్మించారు. 2వ దశలో మొదటి ప్లాట్‌ఫాం వైపు భవనాలు పూర్తయితే అత్యాధునిక హంగులతో స్టేషన్ స్వరూపమే గారిపోనుంది.ప్రయాణికుల సౌకర్యమే ప్రధానంగా : ప్రయాణికుల సౌకర్యార్థం స్టేషన్‌లో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ట్రావెలేటర్లు ఏర్పాటు చేశారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ల సంఖ్య పెంచారు. ప్రస్తుతం ఉత్తరం వైపు తాత్కాలిక బుకింగ్ కార్యాలయం, నూతన ఆర్పీఎఫ్ బిల్డింగ్, కాజీపేట రూట్ వైపు ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించారు. వీటితో పాటు ప్లాట్‌ఫ్లాం షెల్టర్, పార్కింగ్ షెడ్ నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి. దక్షిణం వైపు బేస్‌మెంట్ 1, 2 లలో సివిల్ వర్క్స్? 90 శాతం పూర్తయ్యాయి. లిఫ్టల ఫిట్టింగ్ కూడా పూర్తయింది. ఎస్కలేటర్ల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతుంది. మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫైర్ ప్రొటెక్షన్ వంటి పనులు చివరి దశలో ఉన్నాయి. రూఫ్ షీటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి.దక్షిణ మధ్య రైల్వేలోనే అతి పెద్దది : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ 1874లో అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి స్టేషన్ ఆధునికీకరణ పనులు పెద్దగా జరగలేదు. నగరం మధ్యలో ఉండటం కూడా అందుకు కారణం. దక్షిణ మధ్య రైల్వేలోనే సికింద్రాబాద్ స్టేషన్ అతి పెద్దది కావడం విశేషం. ప్రయాణికుల రద్దీ కూడా అదే స్థాయిలో ఉంటుంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని స్టేషన్‌ను ఆధునికీకరించాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. ప్రయాణికుల సౌకర్యాలకు పెద్ద పీట వేస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేస్తున్నారు. స్టేషన్‌కు విద్యుత్ అవసరాల కోసం 5 వేల కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ ప్లాంట్ అందుబాటులోకి తీసుకువచ్చారు. 100 పైగా ఈవీ ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేశారు"రాబోయే నలభై, యాభై సంవత్సరాలను దృష్టిలో పెట్టుకుని స్టేషన్?కు సంబంధించిన ప్రణాళికలను ఏర్పాటు చేయటం జరిగింది. ప్రస్తుతానికి ఈ స్టేషన్?లో ప్లాట్?ఫామ్? ఒకటి, పది ఈ రెండు వైపులా మూడు అంతస్థుల్లో స్టేషన్? బిల్డింగ్?లు రానున్నాయి. దాంతో పాటు ప్రస్తుతం ఉన్న 10 ప్లాట్?ఫామ్?లు అలాగే ఉంటాయి. ఎందుకంటే అక్కడ విస్తరణకు అవకాశం లేదు. అందుకే మేము నిలువుగా విస్తరించటానికి ప్రయత్నం చేస్తున్నాం. ఈ విధంగా ఒక ఎయిర్?పోర్ట్? తరహాలో అభివృద్ధి చేస్తున్నాం" – శ్రీధర్, సీపీఆర్?వో దక్షిణ మధ్య రైల్వేస్కైవాక్? నిర్మాణం : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ సమస్య ప్రధానంగా ఉంటుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు మల్టీలెవర్ పార్కింగ్ సిస్టమ్‌ను అందుబాటఉన్నాయి. దక్షిణం వైపు బేస్‌మెంట్ 1, 2 లలో సివిల్ ప్రధానంగా : ప్రయాణికుల సౌకర్యార్థం స్టేషన్‌లో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ట్రావెలేటర్లు ఏర్పాటు చేశారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ల సంఖ్య పెంచారు. వర్క్స్? 90 శాతం పూర్తయ్యాయి. లిఫ్టల ఫిట్టింగ్ కూడా పూర్తయింది. ఎస్కలేటర్ల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతుంది. మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫైర్ ప్రొటెక్షన్ వంటి పనులు చివరి దశలో ఉన్నాయి. రూఫ్ షీటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి.దక్షిణ మధ్య రైల్వేలోనే అతి పెద్దది : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ 1874లో అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి స్టేషన్ ఆధునికకరణ పనులు పెద్దగా జరగలేదు. నగరం మధ్యలో ఉండటం కూడా అందుకు కారణం. దక్షిణ మధ్య రైల్వేలోనే సికింద్రాబులోకి తీసుకొస్తున్నారు. అలాగే ప్రయాణికులు నేరుగా మొదటి అంతస్థుకు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. అక్కడి నుంచి రైలు పట్టాలకు 21 మీటఉన్నాయి. దక్షిణం వైపు బేస్‌మెంట్ 1, 2 లలో సివిల్ వర్క్స్? 90 శాతం పూర్తయ్యాయి. లిఫ్టల ఫిట్టింగ్ కూడా పూర్తయింది. ప్లంబింగ్, ఫైర్ ప్రొటెక్షన్ వంటి పనులు చివరి దశలో ఉన్నాయి. రూఫ్ షీటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి.దక్షిణ మధ్య రైల్వేలోనే అతి పెద్దది : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ 1874లో అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి స్టేషన్ ఆధునికీకరణ పనులు పెద్దగా జరగలేదు. నగరం మధ్యలో ఉండటం కూడా అందుకు కారణం. దక్షిణ మధ్య రైల్వేలోనే సికింద్రాబర్ల పైన 2 అంతస్తులతో ఏర్పాటు చేసిన కాన్కోర్స్‌కు చేరుకుంటారు. ఇందులో ఒక అంతస్థులో ప్రయాణికులు వేచి ఉండవచ్చు. స్టేషన్‌లో 108 మీటర్లతో ఒకటి, 120 మీటర్ల పొడవుతో మరో కాన్కోర్ నిర్మించారు. ప్రయాణికులు సికింద్రాబాద్ ఈస్ట్, వెస్ట్ మెట్రో స్టేషన్లు, బస్ స్టేషన్‌ను చేరుకునేలా 9 మీటర్ల వెడల్పుతో స్కైవాక్ నిర్మించారు.


# ఐసీసీ టీ20 ప్రపంచకప్



మొదటి సారి, ×జజ వరల్డ్ ట్వంటీ 20 టోర్నమెంట్‌ని ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించాలని నిర్ణయించారు. అదే సంవత్సరం క్రికెట్ ప్రపంచ కప్ జరిగితే మాత్రం మార్పు ఉంటుంది. ఆ సందర్భంలో వన్డే ప్రపంచకప్ ముందు సంవత్సరం నిర్వహిస్తుంటారు. 2007లో దక్షిణాఫ్రికాలో జరిగిన తొలి టోర్నమెంట్‌లో భారత్ ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను ఓడించింది. అనంతరం 21 జూన్ 2009న ఇంగ్లాండ్‌లో శ్రీలంకను 8 వికెట్ల తేడాతో ఓడించిన పాకిస్థాన్ రెండో టోర్నమెంట్‌ను గెలుచుకుంది. 2010 ×జజ వరల్డ్ ట్వంటీ 20 టోర్నమెంట్‌ను వెస్టిండీస్‌లో మే 2010లో నిర్వహించారు. ఇందులో ఇంగ్లండ్ 7 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించింది. 2012 ×జజ వరల్డ్ ట్వంటీ20 ఫైనల్‌లో శ్రీలంకను ఓడించి వెస్టిండీస్ గెలుచుకుంది. ×జజ వరల్డ్ ట్వంటీ 20 ఫైనల్‌లో తొలిసారిగా ఆతిథ్య దేశం పాల్గొంది. 2012 ×జజ వరల్డ్ ట్వంటీ20 క్వాలిఫైయర్‌లో భాగంగా ఐర్లాండ్, ఆఫ్ఘనిస్తాన్‌లతో సహా టైటిల్ కోసం 12 జట్లు పోటీ పడ్డాయి. టీ20 ప్రపంచకప్ టోర్నీ ఆసియా దేశంలో జరగడం ఇదే తొలిసారి. జులై 2020లో, కరోనా మహమ్మారి కారణంగా 2020, 2021 ఎడిషన్‌లను ఒక సంవత్సరం చొప్పున వాయిదా వేస్తున్నట్లు ×జజ ప్రకటించింది. అందువల్ల, 2020 టోర్నమెంట్ (వాస్తవానికి ఆస్ట్రేలియా ఆతిథ్యమివ్వనుంది) నవంబర్ 2021 కి మార్చారు. అలాగే, 2021 టోర్నమెంట్ (వాస్తవానికి భారతదేశం ఆతిథ్యమిస్తుంది) అక్టోబర్ 2022 కి మార్చారు. అయితే రివర్స్ ఆర్డర్‌లో, భారతదేశం 2021లో, ఆస్ట్రేలియా 2022లో ఆతిథ్యం ఇచ్చింది. జూన్ 2021లో, ×జజ 2024, 2026, 2028, 2030లో జరగాల్సిన ు20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌ను 20 జట్లను చేర్చడానికి విస్తరించనున్నట్లు ఐసీసీ ప్రకటించింది. ఈ ఫార్మాట్‌లో 20 జట్లను 4 గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూప్ నుండి మొదటి రెండు జట్లు సూపర్ 8కు చేరుకుంటాయి. ఆ తర్వాత రెండు గ్రూపులుగా విభజిస్తారు. ప్రతి గ్రూప్‌లోని మొదటి రెండు జట్లు సెమీ-ఫైనల్‌కు చేరుకుంటాయి.బంగ్లాదేశ్‌లో జరిగిన 2014 టోర్నమెంట్ 16 జట్లను కలిగి ఉన్న మొదటి టోర్నమెంట్,శ16ర ఇందులో మొత్తం పది మంది పూర్తి సభ్యులు, 2013 క్వాలిఫైయర్ ద్వారా అర్హత సాధించిన ఆరుగురు అసోసియేట్ సభ్యులు ఉన్నారు.శ17ర ఫైనల్‌లో భారత్‌ను ఓడించి శ్రీలంక 2014 టోర్నమెంట్‌ను గెలుచుకుంది.శ18ర భారత్‌లో జరిగిన 2016 టోర్నమెంట్‌ను వెస్టిండీస్ గెలుచుకుంది, ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి రెండు టీ20 ప్రపంచ కప్‌లను గెలుచుకున్న మొదటి జట్టుగా అవతరించింది.శ19రశ20రజూన్ 2021లో పురుషుల టీ20 ప్రపంచ కప్ 2024 నాటికి 20 జట్లకు విస్తరిస్తుందని ఐసీసీ ప్రకటించింది,శ21ర గ్రూప్ దశ కోసం ఐదు జట్ల చొప్పున నాలుగు గ్రూపులుగా విభజించబడింది.శ22ర 2024 టోర్నమెంట్‌కు వెస్టిండీస్, యునైటెడ్ స్టేట్స్ ఆతిథ్యం ఇచ్చాయి. అమెరికా ఐసీసీ ప్రధాన కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి.శ23ర ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి భారత్ 17 ఏళ్ల తర్వాత తమ రెండో టీ20 ప్రపంచ కప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది.శ24రశ25ర 2026 టోర్నమెంట్‌కు భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇస్తున్నాయి.2024 టీ20 ప్రపంచకప్‌కు వెస్టిండీస్, అమెరికా ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ×జజ టోర్నమెంట్‌కు ఖా ఆతిథ్యమివ్వడం ఇదే మొదటిసారి. 2026 టోర్నమెంట్‌ను భారతదేశం, శ్రీలంక సంయుక్తంగా నిర్వహిస్తాయి. 2028 ఎడిషన్ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో అలాగే 2030 టోర్నమెంట్ ఇంగ్లాండ్, స్కాట్లాండ్, ఐర్లాండ్‌లలో జరుగుతుంది.

# వరుణ్ నంబర్ 1 బౌలర్..

## అతనిపై మాకు పూర్తి నమ్మకం ఉంది



టీ20 ప్రపంచకప్ 2026 తుది పోరుకు ముందు అహ్మదాబాద్‌లో సందడి నెలకొంది. భారత్, న్యూజిలాండ్ కెప్టెన్లు నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తనదైన శైలిలో సమాధానాలిస్తూ జట్టు ఆత్మవిశ్వాసాన్ని చాటారు. వరుణ్ చక్రవర్తి ఫామ్ గురించి ఆందోళన చెందడం లేదని, అతను మ్యాచ్ విన్నర్ అని సూర్య స్పష్టం చేశారు. మరోవైపు కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ కూడా భారత్‌కు గట్టి పోటీ ఇస్తామని, అవసరమైతే భారతీయుల మనసులు ముక్కలు చేసి అయినా ట్రోఫీ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.కెప్టెన్‌గా ఫైనల్‌కు నడిపించడం చాలా గర్వంగా ఉందని సూర్య అన్నారు. ఒత్తిడి గురించి అడిగిన ప్రశ్నకు.. ఒత్తిడి లేకపోతే మజా ఉండదు అని సమాధానమిచ్చారు. ప్రాక్టీస్ సెషన్లలోనే కష్టమైన పరిస్థితులను ఎదుర్కోవడం వల్ల మైదానంలో ప్రశాంతంగా ఉండగలుగుతున్నామని చెప్పారు. పిచ్ గురించి మాట్లాడుతూ.. ఇది ఫ్రెష్ వికెట్ లా కనిపిస్తోందన్నారు. మొదట బ్యాటింగ్ చేసినా లేదా ఛేజింగ్ చేసినా తాము దేనికైనా రెడీగా ఉన్నామని భరోసా ఇచ్చారు. 250 పరుగుల టార్గెట్ తో తాము బరిలోకి దిగడం లేదని, పిచ్ డిమాండ్ బట్టి ఎంత స్కోరైనా సాధించి దాన్ని డిఫెండ్ చేస్తామని పేర్కొన్నారు.వరుణ్ చక్రవర్తి గత మ్యాచ్‌లో పరుగులు సమర్పించుకున్నప్పటికీ, సూర్య అతనికి అండగా నిలిచారు. "వరుణ్ ప్రపంచ నంబర్ వన్ బౌలర్. అందరికీ అన్ని రోజులు బాగుండవు. మాది ఒక టీమ్. ఒకరు విఫలమైతే మరొకరు ఆ లోటును భర్తీ చేస్తారు. వరుణ్ క్లాస్ బౌలర్, అతను ఫైనల్‌లో ఖచ్చితంగా రాణిస్తాడు" అని సూర్య చెప్పుకొచ్చారు. తుది జట్టులో మార్పుల గురించి అడిగితే.. "రేపు మైదానంలోనే చూడండి, అన్నీ ఇప్పుడే తెలుసుకోవాలనుకుంటున్నారా?" అంటూ తనదైన శైలిలో నవ్వుతూ సమాధానమిచ్చాడు.న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ కూడా తన వ్యూహాలను పంచుకున్నారు. "మేము ఫేవరెట్స్ కాకపోవచ్చు, కానీ మా పని మేము సరిగ్గా చేస్తే ట్రోఫీ మాదే. ప్యాట్ కమిన్స్ లాగా స్టేడియాన్ని సైలెంటుగా ఉంచడమే మా లక్ష్యం" అని అన్నారు. వరుణ్ చక్రవర్తి ఫామ్ గురించి శాంట్నర్ స్పందిస్తూ.. ఏ బౌలర్‌కైనా ఒక బ్యాడ్ డే ఉంటుందని, ఒత్తిడి గురించి అడిగిన ప్రశ్నకు.. ఒత్తిడి లేకపోతే మజా ఉండదు అని సమాధానమిచ్చారు. ప్రాక్టీస్ సెషన్లలోనే కష్టమైన పరిస్థితులను ఎదుర్కోవడం వల్ల మైదానంలో ప్రశాంతంగా ఉండగలుగుతున్నామని చెప్పారు. పిచ్ గురించి మాట్లాడుతూ..అయితే అతనిపై ఒత్తిడి పెంచి ప్రయోజనం పొందడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ప్రపంచకప్ ఫైనల్ ఒత్తిడి భారత్‌పైనే ఎక్కువగా ఉంటుందని, అనుకూలంగా మలుచుకుంటామని శాంట్నర్ ధీమా వ్యక్తం చేశారు.

# ఫైనల్స్‌లో భారత్ రికార్డులు




యావత క్రికెట్ ప్రపంచం దృష్టంతా ప్రస్తుతం టీ20 వరల్డ్‌కప్ ఫైనల్‌పైనే నెలకొంది. ఈ క్రేజీ మ్యాచ్‌పై ఇప్పటికే ఫుల్ హైప్ క్రియేట్ అయ్యింది. భారీ అంచనాలతో సూర్యసేన టైటిల్ వేటలో దిగనుంది. అటు ప్రత్యర్థి న్యూజిలాండ్ కూడా బలమైన జట్టు కావడంతో ఉత్కంఠ తప్పడం లేదు. అయితే ఫైనల్‌లో టీమ్‌ఇండియాపై ఒత్తిడి ఉంటుందని, దాన్ని అధిగమించాలని మాజీలు అభిప్రాయపడుతున్నారు.నిజానికి గతంలోనూ భారత్?కు ఫైనల్ మ్యాచ్‌ల వేళ ఒత్తిడికి గురైన సందర్భాలు ఉన్నాయి. కానీ ఈసారి టీమ్‌ఇండియా కొత్త చరిత్ర సృష్టించాలని ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే అసలు ఐసీసీ ఈవెంట్లలో టీమ్‌ఇండియా గతంలో ఎన్నిసార్లు ఫైనల్?కు చేరుకుంది. ఎప్పుడెప్పుడు ఫైనల్ ఆడింది. అప్పుడు ఫలితం ఏంటి? అనే విషయాల కోసం తెగ గూగుల్‌చేస్తున్నారు. మరి ఆ వివరాలపై ఓ లుక్కేద్దామాతొలిసారి అప్పుడక్రికెట్‌లో భారత్ ఫుల్‌టైమ్ మెంబర్ అయ్యాక ఇప్పటిదాకా (2026 టీ20 మినహాయిస్తే) 14సార్లు ఐసీసీ నిర్వహించిన ఆయా ఈవెంట్లలో ఫైనల్?కు చేరుకుంది. 1983 వన్డే వరల్డ్?కప్?లో తొలిసారి టీమ్‌ఇండియా టైటిల్ ఫైట్?కు అర్హత సాధించింది. కపిల్ దేవ్ సారథ్యంలో బరిలోకి దిగిన ఆ టోర్నీలో భారత్ విజయం సాధించింది. క్రికెట్?లో టీమ్‌ఇండియాకు ఇదే మొట్టమొదటి ఐసీసీ ట్రోఫీ కావడం విశేషం.మళ్లీ 17 ఏళ్లకుఅ తర్వాత భారత్ మళ్లీ ఐసీసీ టోర్నీలో ఫైనల్ చేరేందుకు 17ఏళ్లు పట్టింది. ఈసారి సౌరభ్ గంగూలీ నేతృత్వంలోని టీమ్‌ఇండియా నాకౌట్ (ఇప్పటి ఛాంపియన్స్ ట్రోఫీ)లో బరిలో దిగింది. ఈ టోర్నీలో ఫైనల్ చేరిన భారత్, తుదిపోరులో కివీస్‌ను ఢీ కొట్టింది. అయితే భారీ అంచనాలున్న టీమ్‌ఇండియా ఈ మ్యాచ్‌లో ఓటమిపాలైంది. కివీస్ ఛాంపియన్‌గా నిలిచింది. అయినా ఆ రెండేళ్లకే ఇదే టోర్నీలో భారత్ తుదిపోరుకు అర్హత సాధించింది. అప్పుడు ప్రత్యర్థి శ్రీలంక. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో ఇరుజట్లను సంయుక్త విజేతలుగా ప్రకటించారు.

# వార్ ఎఫెక్ట్ భారీగా కుదేలైన దేశీయ స్టాక్ మార్కెట్లు



ఇరాన్-ఇజ్రాయెల్, అమెరికా మధ్య ఉద్రిక్తతలతో భారత స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. మార్కెట్లు ఉదయం ప్రారంభం కాగానే.. జెడ్ స్పీడ్‌లో సూచీలు పతనమయ్యాయి. ఇరాన్, ఇజ్రాయెల్‌లోనే కాకుండా దుబాయ్, ఖతార్ లాంటి దేశాల్లో కూడా ఈ యుద్ధంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో స్టాక్ మారట?్కట్లలో అనిశ్చితి నెలకొనడంతో అస్థిరతతో కొనసాగుతున్నాయి. భారత సూచీలపై వార్ తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉదయం స్టాక్ మార్కెట్లు ప్రారంభం సమయానికే సెన్సెక్స్ వెయ్యి పాయింట్లకుపైగా కుప్పకూలింది. సెన్సెక్స్ 1004 పాయింట్లు కోల్పోయి 80,294 వద్ద ట్రేడవుతోంది.తగ్గిన రూపాయి విలువఇక నిఫ్టీ ప్రారంభంతోనే 283 పాయింట్లు నష్టపోయి 24,886 వద్ద కొనసాగుతోంది. ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ భారీగా పడిపోయింది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే 24 పైసలు తగ్గి 91.32 వద్ద కొనసాగుతోంది. ఇక ప్రీ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 2700, నిఫ్టీ 530 పాయింట్లు క్షీణించడంతో ఇన్వెస్టర్లు ఆందోళన పడ్డారు. ఆ తర్వాత కాస్త కోలుకోగా.. భారీ నష్టాల్లోనే కొనసాగుతున్నాయి. మారుతీ సుజుకీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. ముడి చమురు ధరలు భగ్గుమనడంతో వాటి షేర్లు పడిపోయాయి. ముడి చమురు ధర 80 డాలర్లపైనే ప్రస్తుతం ట్రేడవుతోంది. క్రిందటి సెషన్‌లో ఇన్వెస్టర్ల నుంచి అమ్మకాల జోరు మొదలైంది. దీంతో నేటి సెషన్‌పై ఇది తీవ్ర ప్రభావం చూపింది.

# రోజుకు కేవలం రూ.45 పొదుపుతో లక్షలు మీ సొంతం




పెట్టుబడిలో భద్రతతో పాటు స్థిరమైన రాబడి కోరుకునే వారికి జీవిత బీమా పథకాలు ఇప్పటికీ విశ్వసనీయ ఎంపికగా ఉన్నాయి. ముఖ్యంగా ు×జ అందించే 'జీవన్ ఆనంద్' (ప్లాన్ నం. 915) పథకం మళ్లీ చర్చలోకి వచ్చింది. బీమా రక్షణతో పాటు పొదుపు ప్రయోజనం కలిపిన ఈ పాలసీ సామాన్యులకు అనుకూలంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ పథకంలో ప్రీమియం భారంగా ఉండదు. ఉదాహరణకు 35 ఏళ్ల వ్యక్తి రూ.5 లక్షల సమ్ అష్యూర్డ్‌తో 35 సంవత్సరాల కాలానికి పాలసీ తీసుకుంటే సంవత్సరానికి సుమారు రూ.16,300 చెల్లించాలి. ఇది నెలకు దాదాపు రూ.1,400 లేదా రోజుకు రూ.45--46 మాత్రమే. దీర్ఘకాలంగా చూస్తే చిన్న మొత్తంతో పెద్ద ఫండ్ సృష్టించే అవకాశం ఉంటుంది.ప్రస్తుత బోనస్ అంచనాల ప్రకారం పాలసీ మెచ్యూరిటీ సమయంలో పెట్టుబడిదారుడికి సుమారు రూ.25 లక్షల వరకు లభించే అవకాశం ఉంది. ఇందులో రూ.5 లక్షల హామీ మొత్తం, దాదాపు రూ.8.60 లక్షల సింపుల్ రివిజనరీ బోనస్, సుమారు రూ.11.50 లక్షల తుది అదనపు బోనస్ ఉంటాయి. ఈ పథకంలో ప్రధాన ఆకర్షణ 'హోల్ లైఫ్ కవర్'. చాలా పాలసీలు మెచ్యూరిటీతో ముగిసిపోతాయి. కానీ జీవన్ ఆనంద్‌లో మెచ్యూరిటీ తర్వాత కూడా రూ.5 లక్షల రిస్క్ కవర్ జీవితాంతం కొనసాగుతుంది. పాలసీదారు తరువాత మఈ పాలసీ సామాన్యులకు అనుకూలంగా ఉందని నిపుణులు రణించినా నామినీకి ఈ మొత్తం చెల్లించబడుతుంది.పన్ను మినహాయింపులుఈ పాలసీ కింద చెల్లించే ప్రీమియం ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80జ కింద మినహాయింపుకు అర్హం. మెచ్యూరిటీ, మరణ ప్రయోజనం సెక్షన్ 10(10఑) ప్రకారం పన్ను రహితం. రెండు సంవత్సరాల తర్వాత పాలసీపై రుణం తీసుకునే అవకాశం కూడా ఉంది. తక్కువ ప్రీమియంతో బీమా రక్షణతో పాటు దీర్ఘకాలిక పొదుపు కోరుకునే వారికి జీవన్ ఆనంద్ పథకం సమతుల్య ఎంపికగా నిలుస్తోంది. అయితే పాలసీ కొనుగోలు చేసే ముందు వ్యక్తిగత ఆర్థిక లక్ష్యాలు, రాబడి అంచనాలు జాగ్రత్తగా పరిశీలించాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# మారిన రూల్స్ ఇకపై ఇలా గ్యాస్ బుకింగ్ చేయలేరు!



మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న యుద్ధ ఉద్రిక్తతలు ఇప్పుడు భారతదేశంలోని గృహ వినియోగ గ్యాస్ సరఫరాపై కూడా ప్రభావం చూపుతున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న సైనిక ఘర్షణలు, అలాగే అమెరికా జోక్యం కారణంగా ఆ ప్రాంతంలో ముడి చమురు, సహజ వాయువు సరఫరా గొలుసులో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. దీని ప్రభావం ప్రపంచ ఇంధన మార్కెట్లపై పడుతుండగా, భారత్‌లో కూడా ుూ+ సరఫరా వ్యవస్థపై ఒత్తిడి పెరిగింది. ఈ పరిస్థితిలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు గృహ వినియోగ ుూ+ సిలిండర్ బుకింగ్‌పై కొత్త నియమాన్ని అమలు చేశాయి. నివేదికల ప్రకారం ఇకపై వినియోగదారులు 21 రోజుల ముందే కొత్త ుూ+ సిలిండర్‌ను బుక్ చేసుకునే అవకాశం ఉండదు. అంటే ఒకసారి సిలిండర్ డెలివరీ అయిన తర్వాత కనీసం 21 రోజులు గడిచిన తర్వాత మాత్రమే మరో సిలిండర్‌ను బుక్ చేసుకోవచ్చు. ఇటీవల ప్రజల్లో పెరిగిన 'పానిక్ బుకింగ్' కారణంగా సరఫరా వ్యవస్థపై వచ్చిన ఒత్తిడిని తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.ఇక ఇదే సమయంలో దేశంలో గృహ వినియోగ ుూ+ ధరలు కూడా పెరిగాయి. రాజధాని న్యూఢిల్లీలో 14.2 కిలోల డొమెస్టిక్ ుూ+ సిలిండర్ ధరను రూ.60 పెంచారు. దీంతో సిలిండర్ ధర రూ.853 నుండి రూ.913కి చేరింది. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా గ్యాస్ సరఫరాపై ప్రజల్లో ఆందోళన పెరిగింది. ఫలితంగా చాలా మంది ముందుగానే సిలిండర్లు బుక్ చేయడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం శుక్రవారం నుంచి 21 రోజుల బుకింగ్ నియమాన్ని అమలు చేశాయి. ఈ నియమం ప్రకారం మునుపటి సిలిండర్ డెలివరీ అయిన తేదీ నుండి కనీసం 21 రోజుల తర్వాత మాత్రమే కొత్త బుకింగ్ చేయగలరు.పరిశ్రమ వర్గాల ప్రకారం ఇటీవల బుకింగ్‌ల సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. ఉదాహరణకు కోల్‌కతా పరిసర ప్రాంతాల్లో ఒక రోజులో దాదాపు 1.5 లక్షల ుూ+ బుకింగ్‌లు నమోదయ్యాయి. సాధారణ రోజుల్లో ఈ సంఖ్య సుమారు 1 లక్ష మాత్రమే ఉంటుంది. ఈ పెరుగుదల వల్ల పంపిణీ వ్యవస్థపై భారీ ఒత్తిడి ఏర్పడింది. అందువల్ల సరఫరా వ్యవస్థను సమతుల్యం చేయడం, అన్ని వినియోగదారులకు సమానంగా ుూ+ అందేలా చూసేందుకు ఈ కొత్త 21 రోజుల నియమాన్ని అమలు చేసినట్లు అధికారులు తెలిపారు. నిపుణుల ప్రకారం మధ్యప్రాచ్య పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఇంధన మార్కెట్లలో అస్థిరత కొనసాగవచ్చు.



## వెడ్డింగ్ యానివర్సరీ స్పెషల్ భార్యకు ఊహించని గిఫ్ట్ ఇచ్చిన అల్లు అర్జున్

అల్లు అర్జున్ సోదరుడు, హీరో అల్లు శిరీష్– నయనిక రెడ్డిల పెళ్లి వేడుక అట్టహాసంగా జరిగింది. శుక్రవారం (మార్చి 05)న హైదరాబాద్ వేదికగా జరిగిన ఈ గ్రాండ్ వెడ్డింగ్ కు ఇరు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్నేహితులు, పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యంగా మెగా ఫ్యామిలీ మొత్తం అల్లు శిరీష్ గ్రాండ్ వెడ్డింగ్ లో సందడి చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతున్నాయి. కాగా అల్లు అర్జున్ పెళ్లి రోజే అల్లు శిరీష్ కూడా పెళ్లిపీటలెక్కడం విశేషం. అల్లు అరవింద్ తనయుడు, హీరో అల్లు శిరీష్ వివాహం గ్రాండ్ గా జరిగింది. శుక్రవారం (మార్చి 06) జరిగిన ఈ గ్రాండ్ వెడ్డింగ్ లో నయనిక మెడలో మూడు ముళ్లు వేశాడు శిరీష్. కాగా అల్లు అర్జున్ పెళ్లి రోజే అల్లు శిరీష్ వివాహం కూడా జరగడం విశేషం. అల్లు అరవింద్ తనయుడు, హీరో అల్లు శిరీష్ వివాహం గ్రాండ్ గా జరిగింది. శుక్రవారం (మార్చి 06) జరిగిన ఈ గ్రాండ్ వెడ్డింగ్ లో నయనిక మెడలో మూడు ముళ్లు వేశాడు శిరీష్. కాగా అల్లు అర్జున్ పెళ్లి రోజే అల్లు శిరీష్ వివాహం కూడా జరగడం విశేషం. దీంతో అల్లు శిరీష్ దంపతులతో పాటు అల్లు అర్జున్ దంపతులకు కూడా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు, అభినందనలు వెల్లువెత్తాయి. 2011లో పెళ్లి చేసుకున్న అల్లు అర్జున్– స్నేహా రెడ్డి శుక్రవారం 15 వ వివాహ వార్షికోత్సవాన్ని గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్.. తన భార్య స్నేహారెడ్డికి మర్చిపోలేని బహుమతి ఇచ్చాడు. పెళ్లిరోజును పురస్కరించుకుని తన భార్యకు విషెస్ చెప్పడంతో పాటు బెంజ్ ఏఎమ్‌జీ మోడల్ కారుని బహుమతిగా ఇచ్చాడు బన్నీ. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతోంది. కాగా ప్రస్తుతం మార్కెట్‌లో బెంజ్ ఏఎమ్‌జీ మోడల్ కారు ధర సుమారు రూ. 4–5 కోట్ల మధ్యన ఉందని తెలుస్తోంది. కాగా అల్లు అర్జున్– స్నేహా రెడ్డి లది ప్రేమ వివాహం. 2011లో వీరి వివాహం జరగింది. ఇప్పుడు వీళ్లకు అయాన్, అర్హ అని పిల్లలు ఉన్నారు. ఇక సినిమాల విషయానిఅల్లు అరవింద్ తనయుడు, హీరో అల్లు శిరీష్ వివాహం గ్రాండ్ గా జరిగింది. శుక్రవారం (మార్చి 06) జరిగిన ఈ గ్రాండ్ వెడ్డింగ్ లో నయనిక మెడలో మూడు ముళ్లు వేశాడు శిరీష్. కాగా అల్లు అర్జున్ పెళ్లి రోజే అల్లు శిరీష్ వివాహం కూడా జరగడం విశేషం.కి వస్తే.. ప్రస్తుతం అట్లీ కుమార్ దర్శకత్వంలో ఓ పాన్ వరల్డ్ మూవీ చేస్తున్నాడు అల్లు అర్జున్. బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దీంతో పాటు లోకేశ్ కనగరాజ్‌తోనూ ఓ మూవీ కమిట్ అయ్యాడు బన్నీ. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. త్వరలోనే ఈ సినిమాల నుంచి మరిన్ని అప్డేట్స్ రానున్నాయి.



## అందాల ముద్దుగుమ్మ మమిత బైజు

అందాల ముద్దుగుమ్మ మమిత బైజు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మసొంతం. ఈ బ్యూటీ తన అందం, నటనతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఒక్క సినిమాతోనే విపరీతమైన పాపులారిటీ సొంతం చేసుకుంది. ఒక్క సినిమాతో సెన్సేషన్ అయిన ముద్దుగుమ్మ ఎవరైనా ఉన్నారా? అంటే అది మమిత బైజు అని చెప్పాలి. ప్రేమలు మూవీతో ఒక్కసారిగా కోలీవుడ్ ఇండస్ట్రీనే షేక్ చేసింది ఈ చిన్నది. అంతే కాకుండా, ఈ మూవీతోనే తెలుగులో కూడా మంచి పాపులారిటీ సంపాదించుకుంది. ఒక్క సినిమాతో సెన్సేషన్ అయిన ముద్దుగుమ్మ ఎవరైనా ఉన్నారా? అంటే అది మమిత బైజు అని చెప్పాలి. ప్రేమలు మూవీతో ఒక్కసారిగా కోలీవుడ్ ఇండస్ట్రీనే షేక్ చేసింది ఈ చిన్నది. అంతే కాకుండా, ఈ మూవీతోనే తెలుగులో కూడా మంచి పాపులారిటీ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ చిన్నదానికి వరసగా అవకాశాలు క్యూ కట్టాయి. బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా గడిపేస్తుంది. టాలీవుడ్, కోలీవుడ్‌లో వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ఈ అందాల చిన్నది. డ్యూడ్ సినిమాతో మంచి హిట్ అందుకున్న ఈ బ్యూటీ త్వరలో జననాయక్ సినిమాతో మరోసారి అభిమానుల ముందుకు రానుంది. ఈ మూవీ తర్వాత ఈ చిన్నదానికి వరసగా అవకాశాలు క్యూ కట్టాయి. బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా గడిపేస్తుంది. టాలీవుడ్, కోలీవుడ్‌లో వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ఈ అందాల చిన్నది. డ్యూడ్ సినిమాతో మంచి హిట్ అందుకున్న ఈ బ్యూటీ త్వరలో జననాయక్ సినిమాతో మరోసారి అభిమానుల ముందుకు రానుంది. ఇక ప్రస్తుతం రెమ్యూనరేషన్ పెంచిన ఈ అందాల ముద్దుగుమ్మ వరసగా ప్రాజెక్ట్‌లపై సైన్ చేస్తూ, వరస సినిమాలతో ఫుల్ బిజీగా గడిపేస్తుంది. ఇక సినిమాల పరంగా బిజీగా ఉన్నా, సోషల్ మీడియాలో కూడా ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. ఇక ప్రస్తుతం రెమ్యూనరేషన్ పెంచిన ఈ అందాల ముద్దుగుమ్మ వరసగా ప్రాజెక్ట్‌లపై సైన్ చేస్తూ, వరస సినిమాలతో ఫుల్ బిజీగా గడిపేస్తుంది. ఇక సినిమాల పరంగా బిజీగా ఉన్నా, సోషల్ మీడియాలో కూడా ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఈ చిన్నది బ్లూ కలర్ చీరలో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన క్యూట్ నెస్‌తో ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ చిన్నది బ్లూ కలర్ చీరలో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన క్యూట్ నెస్‌తో ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.




అందాల భామ మీనాక్షి చౌదరి ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతుంది. 2019లో ఓ హిందీ సినిమాలో చిన్న పాత్ర ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత 2021లో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా పరిచయం అయ్యింది. తొలి సినిమాతోనే అందరి దృష్టి ఆకర్షించింది ఈ వయ్యారి.. రవితేజ సినిమా ఖిలాడీ లో గ్లామరస్ గా కనిపించి అందరూ షాక్ అయ్యేలా చేసింది. ఆతర్వాత వరుస ఆఫర్స్ తో ఫుల్ బిజీగా మారిపోయింది. కెరీర్ స్టార్టింగ్ డేస్ లోనే రవితేజ, మహేష్ లాంటి స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశం అందుకున్న ఈ బ్యూటీకి లక్కీ భాస్కర్ సినిమాలో లక్ కలిసొచ్చింది. దుల్కర్ సల్మాన్ నటించిన ఆ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో మీనాక్షికి బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ క్యూ కట్టాయి. ఆఫర్స్ ఫుల్లుగానే ఉన్న ఈ భామ వచ్చిన హిట్స్ మాత్రం తక్కువే.. మొత్తంగా పది సినిమాల్లో నటిస్తే హిట్ అయ్యినవి నాలుగు సినిమాలే వాటిలో సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఒకటి ఈ మూవీ ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రీసెంట్ గా అనగనగ ఓ రాజు సినిమాతో మరో హిట్ తన ఖాతాలో వేసుకుంది ఈ కుర్రభామ. కాగా 29ఏళ్ల ఈ సుందరిని పెళ్లి గురించి ఆసక్తికర వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మీ తోటి హీరోయిన్స్ కు పెళ్లిళ్లు అయిపోతున్నాయి మరి మీ పెళ్ళెప్పుడు అంటూ అడిగిన ప్రశ్నలకు మీనాక్షి చాలా తెలివైన సమాధానం చెప్పింది. తనకు కాబోయే వాడు ఇండస్ట్రీవాడో.. లేక పెద్ద బిజినెస్ మాన్ అయ్యుండాల్సిన అవసరం లేదు అని.. వ్యవసాయం చేసే వాడు కావాలని చెప్పుకొచ్చింది. నన్ను పెళ్లి చేసికునేవాడు కనీసం 100 ఎకరాల ఆస్తి పరుడై ఉండాలి. వంట బాగా తెలిసినవాడై ఉండాలి. బట్టలు ఉతకడం, ఇస్త్రీ చేయడంలాంటి పనులు చేయాలి. ఇంట్లో అన్ని పనులు చూసుకోవాలి.. అలాంటి వాడు దొరికితే పెళ్ళికి రెడీ అంటూ మీనాక్షి చౌదరి చెప్పుకొచ్చింది. దాంతో ఈ క్వాలిటీస్ ఉన్న కుర్రాళ్ళు మీనాక్షి పెళ్లి రిక్వెస్ట్ లు పెట్టేస్తున్నారు.

## మార్చి 19న బాక్సాఫీస్ వద్ద ‘బిగ్ వార్’..




ఈ క్లాష్ కేవలం సినిమాల మధ్య మాత్రమే కాదు, ప్రేక్షకుల సహనానికి కూడా ఒక పెద్ద పరీక్ష అనే చెప్పాలి. ఆ ఇద్దరు హీరోలకు దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ ఉంది. ఒకరు మాస్ యాక్షన్ తో ఊపేస్తే, మరొకరు తన స్టైలిష్ లుక్ తో ఆకట్టుకుంటారు. ఈ ఇద్దరి సినిమాలు ఒకే రోజున విడుదలవుతుండటంతో ట్రేడ్ వర్గాల్లో టెన్షన్ మొదలైంది. అయితే ఇక్కడ అసలు సవాల్ కలెక్షన్ల గురించి కాదు.. ఆ సినిమాల నిడివి గురించి. ఒక సినిమా చూడాలంటే దాదాపు నాలుగు గంటల సమయం కేటాయించాల్సి ఉంటుంది. ఇంటి నుండి బయలుదేరిన దగ్గర నుండి సినిమా చూసి తిరిగి వచ్చేసరికి సగం రోజు గడిచిపోవడం ఖాయం. ఆ క్రేజీ పోరులో తలపడుతున్న చిత్రాలు మరేవో కాదు.. దురంధర్ 2 రివెంజ్, టాక్సిక్. దురంధర్ 2 రివెంజ్‌విశ్వసనీయ సమాచారం మేరకు ‘దురంధర్ 2 రివెంజ్’ నిడివి అక్షరాలా లిలి3 గంటల 40 నిమిషాలులిలి ఉందట. మొదటి భాగం కంటే ఇది ఇంకా ఎక్కువ సమయం ప్రేక్షకులను థియేటర్లలో కూర్చోబెట్టనుంది. ఇంటర్వెల్ సమయం కూడా కలుపుకుంటే సుమారు నాలుగు గంటల పాటు ఒకే చోట ఉండాలి. ఇది మామూలు విషయం కాదు. దర్శకుడు కంటెంట్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా కథను సుదీర్ఘంగా మలిచినట్లు తెలుస్తోంది. గతంలో ‘యానిమల్’, ‘పుష్ప 2’ వంటి సినిమాలు సుదీర్ఘ నిడివి ఉన్నా విజయం సాధించడంతో, దర్శకులు అదే ధైర్యంతో ముందుకు వెళ్తున్నారు. టాక్సిక్ –– మూడున్నర గంటలుమరోవైపు భారీ అంచనాలతో వస్తున్న ‘టాక్సిక్’ ఫైనల్ కట్ కూడా 3 గంటల 15 నిమిషాల వరకు వచ్చిందని వినికిడి. ఇది కూడా విశ్రాంతితో కలిపి మూడున్నర గంటల సమయాన్ని డిమాండ్ చేస్తుంది. రోజు ఆఫీసులకు, పనులకు సెలవు ప్రకటించాల్సిందే.



వైష్ణవి చైతన్య.. సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. షార్ట్ ఫిలిమ్స్, ఇన్ స్టా రీల్స్ ద్వారా బాగా పాపులర్ అయ్యింది ఈ అమ్మడు ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేసింది. యూట్యూబ్ లో ఈ అమ్మడికి మంచి క్రేజ్ ఉంది. ముఖ్యంగా షణ్ముక్ జస్వంత్ తో కలిసి ఆమె చేసిన సాఫ్ట్ వేర్ డెవలపర్ సిరీస్ ఏ స్థాయిలో విజయం సాధించిందో చెప్పక్కర్లేదు. ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. యూట్యూబ్ లో ఈ అమ్మడికి మంచి క్రేజ్ ఉంది. ముఖ్యంగా షణ్ముక్ జస్వంత్ తో కలిసి ఆమె చేసిన సాఫ్ట్ వేర్ డెవలపర్ సిరీస్ ఏ స్థాయిలో విజయం సాధించిందో చెప్పక్కర్లేదు. ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. షార్ట్ ఫిల్మ్స్, సినిమాలు, ఇన్ స్టా రీల్స్ ద్వారా భారీ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేసింది. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది, బేబీ సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా ఊహించని విజయాన్ని అందుకుంది. షార్ట్ ఫిల్మ్స్, సినిమాలు, ఇన్ స్టా రీల్స్ ద్వారా భారీ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేసింది. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది, బేబీ సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా ఊహించని విజయాన్ని అందుకుంది. బేబీ తర్వాత లవ్ మీ, జాక్ వంటి చిత్రాలతో ఆకట్టుకుంది. ప్రసత్తుతం చేతిలో మరిన్ని చిత్రాలతో బిజీగా ఉంది. పదిహేనేళ్ల వయసులోనే నటిగా అవకాశాల కోసం ప్రయత్నాలు స్టార్ట్ చేసింది వైష్ణవి. ఇక ఇప్పుడు ఎపిక్ అనే సినిమా చేస్తుంది ఈ అమ్మడు. ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ హీరోగా నటిస్తుంది. బేబీ తర్వాత లవ్ మీ, జాక్ వంటి చిత్రాలతో ఆకట్టుకుంది. ప్రస్తుతం చేతిలో మరిన్ని చిత్రాలతో బిజీగా ఉంది. పదిహేనేళ్ల వయసులోనే నటిగా అవకాశాల కోసం ప్రయత్నాలు స్టార్ట్ చేసింది వైష్ణవి. ఇక ఇప్పుడు ఎపిక్ అనే సినిమా చేస్తుంది ఈ అమ్మడు. ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ హీరోగా నటిస్తుంది.

వైష్ణవి చైతన్య


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com